ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 120, పేజీలు : 12 వెల : 6.50


హిమాచల్ సిజెగా జస్టిస్ రామచంద్రరావు

9లో

మణిపూర్ పరిస్థితిపై రాష్ట్రపతి జోక్యం కోరిన కాంగ్రెస్



## ఈదురు గాలులు.. భారీ వర్షాలు

### రాష్ట్రంలోని పలు ప్రాంతాలు జలమయం

### విరిగిన చెట్లు, ఒరిగిన విద్యుత్ స్తంభాలు

### స్తంభించిన జనజీవనం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మంగళవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసాయి.దీంతో పలు ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.అత్యంత వేగంగా ఈదురు గాలులు వీయడంతో చెట్లు విరిగి పడ్డాయి,. విద్యుత్తు స్తంభాలు ఒరిగాయి. దాంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. బాపట్ల జిల్లాలో ఈదురుగాలులకు విద్యుత్తు సర ఫరా నిలిచిపోయింది.ఈ ≫2

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

## కుల, ప్రాంత, పార్టీ రహితంగా అభివృద్ధి

## ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు

## 95 శాతంపైగా హామీల అమలు పూర్తి: సిఎం జగన్



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు నడుస్తోందని సిఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలోను. అంతకు ముందు ఎన్నికల ప్రణాళికలోను చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసామన్నారు. అందరికి మంచి జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికి కచ్చితంగా సంక్షేమాన్ని అందిస్తామన్నారు.ఎన్ని సందర్భంలో ఇచ్చిన హామీలన్నింటిని దాదాపు పూర్తి చేసానన్నారు. మెనిఫెస్టోలో చెప్పకుండానే అనేక పథకాలను అమలు చేసామన్నారు. కులం, పార్టీ,ప్రాంతం చూడమన్నారు. గాంధీ కలలుగన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రభుత్వ సర్వీసులను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించామన్నారు.

సంక్షేమ పథకాలతో సహా ప్రభుత్వంతో ఏ పని అయినా అర్హత ఉన్న ఎవరైనా రైట్ రాయల్‌గా వెళ్ళి తమ పనిచేయమని కోరవచ్చున్నారు. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిఎం జగన్ ట్విటరు వేదికగా చేసిన ట్వీట్‌లోను, సిఎంవో ద్వారా విడుదలైన ప్రకటనల్లో సిఎం జగన్ తన నాలుగేళ్ల పాలనకు ఎంతగానో సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అఖండ మెజార్టీతో విజయం సాధించి, సంక్షేమ పాలన పూర్తి చేయడం వెనుక నిరంతరం మీ అండ ఉండటం సంతోషంగా ఉందన్నారు.మీరు చూపిన ప్రేమ,మీరు అందించిన ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు అవుతోందన్నారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గడిచిన నాలుగేళ్లలో 95 శాతానికిపైగా హామీలు అమలు చేసామన్నారు. ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాబోయే రోజుల్లో మీకు మరింతగా సేవ చేస్తానన్నారు. మీ ప్రేమాభిమానాలు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించినందుకు మరొక్కసారి అందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ట్వీట్‌లో స్పష్టం చేసారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.ఈ నాలుగేళ్లలో పజల ఖాతాల్లోకి నేరుగా రూ.రెండులక్షలకోట్లు వరకు ,పరోక్షంగా సుమారు రూ.1లక్షకోట్లు వరకు జమ చేసామన్నారు.రాష్ట్రంలోని 98శాతం ఇళ్ళకు ఏదో ఒక విధంగా ప్రభుత్వ పథకాలు అందాయని సిఎం జగన్ వివరించారు. ప్రజలకు ఏ కష్ట మెచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్న ≫2

### మైసూరు వద్ద ఘోర ప్రమాదం...

## 9 మంది దుర్మరణం

### మృతులంతా సంగనకల్‌వాసులే..

**బళ్లారి, మే30, ప్రభాతవార్త ;** వారంతా ఒకే కుటుంబ సభ్యులు. చిన్న వ్యాపారం చేసుకొని జీవనం సాగించే మధ్య తరగతి మనుషులే.... పిల్లలకు స్కూళ్ల సెలవులు ఉన్నందున విహార యాత్రకు తాలూకాలోని సంగనకల్ నుంచి మైసూరుకు వెళ్లారు. తిరిగొస్తుండగా సోమవారం టి.నర్సీపుర వద్ద వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఎదురుగా వస్తున్న ఓ ప్రయివేట్ బస్సును ఢీకొనడంతో తొమ్మిది మంది దుర్మరణం చెందిన ఘటన జరిగింది. ఘటనా సమాచారం తెలియగానే సంగనకల్ గ్రామంలో మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు స్థానిక ప్రజలు ఒక్కసారిగా చలించిపోయారు. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఛిద్రం కాగా, ప్రయాణిస్తున్న మంజునాథ్(35), పూర్ణిమ(30), సందీప్(24), సుజాత(40), కొట్రేష్(45), గాయత్రీ(35), పిల్లలు శ్రేయ(03), పవన్(10), కార్తీక్(08) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదంతో ఘటనా స్థలంలోని రోడ్డు మార్గం రక్తసిక్తమయ్యింది. పోలీసులు హుటా హుటిన చేరుకొని పోలీసులు ≫2

## సిఎం జగన్‌తో జవహర్‌రెడ్డి భేటీ

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి మంగళవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా నాలుగేళ్ల కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు జగన్‌ను జవహర్‌రెడ్డి అభినందించారు. అధికార యంత్రాంగం పట్ల నిర్మాణాత్మకంగా, ప్రోత్సహ దిశలో అందిస్తున్న సహకారం వలనే పలు అభివృద్ధి పనులను అన్ని స్థాయిల ఉద్యోగులు చేయగలుగుతున్నారని సిఎస్ సిఎం జగన్‌ను అభినందించారు.నిర్దేశిత అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేస్తామన్నారు. సిఎంను సీఎస్ జగన్ కలుసుకున్న తరువాత సీఎంవోలోని సిఎం జగన్ కీలక కార్యదర్శులు పూనం మాలకొండయ్య, కె.ధనుంజయ్‌రెడ్డి,రేవు ముత్యాలరాజు, అదనపు కార్యదర్శి డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా కూడా ఉన్నారు.

సిఎం జగన్ నాలుగేళ్ల పదవి కాలాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రులు బొత్స, ఆదిమూలపు,జోగి రమేష్, మెరుగు నాగార్జున, ప్రభుత్వవిప్ సామినేని ఉదయ భాను, ఉపముఖ్యమంత్రులు కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, నారాయణ స్వామి.మంత్రి గుడివాడ అమర్నాథ్, తదితరుల అభినందించారు. సిఎం జగన్ 2024 ఎన్నిక తరువాత 175కి 175 స్థానాలతో అధికారంలోకి వస్తారని తెలిపారు.

# ఊర్లుగా జగనన్న కాలనీలు

## ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

### గూడు లేని పేదలందరికి పక్కాగా గృహాలు: మంత్రి జోగి రమేష్



మంగళవారం తిరుపతిలో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

**తిరుపతిరూరల్, మే30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గూడు లేని పేదలందరికి పక్కా ఇళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌లు అన్నారు. నవరత్నాలు సంక్షేమ పథకాలు ద్వారా పేదలందరికి ఇళ్లు అందించి, మెరుగైన జీవితం అందించుటకు కృషి చేస్తున్నారన్నారు. మంగళవారం స్థానిక మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గృహ నిర్మాణ ప్రగతిపై గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండి లక్ష్మీషా, చిత్తూరు, తిరుపతి జిల్లాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లా మంత్రి, ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న గొప్ప కార్యక్రమం 'నవతర్నాలు-పేదలందరికి ఇళ్లు' కార్యక్రమమని తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అని, ప్రజల ముంగిటకు ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోగలుగుతున్నామని తెలిపారు. గ్రామస్థాయి సచివాలయం ద్వారా పరిపాలన ఏర్పాటుతో మంచి సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పాలనాను దిగ్విజయంగా పూర్తి చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదర్శ వంతంగా నిలిచారని పేర్కొన్నారు. ≫2



మంగళవారం జమ్మలమడుగు బహిరంగసభలో నారా లోకేష్

## భయం నా బయోడేటాలో లేదు

### సహకరిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే దండయాత్రే..

### జమ్మలమడుగు బహిరంగ సభలో నారా లోకేష్

**జమ్మలమడుగు, మే 30, ప్రభాతవార్త:** టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్నివేధించారు, కొంతమందిని దారుణంగా చంపారు, ఇబ్బంది పెట్టిన వారు కడపలో ఉన్నా కంటోడియా పారిపోయినా వదిలిపెట్టను, పట్టుకొచ్చి లోపలేస్తా అని జమ్మలమడుగు బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. భయం నా బయోడేటాలో లేదని, సహకరిస్తే పాదయాత్ర లేకుంటే దండయాత్రే అని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు జగన్ అనేక హామీలు ఇచ్చాడు. గండికోట రిజర్వాయర్ బాధితులకు రూ.10లక్షలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తెదేపా ప్రభుత్వం రాగానే పునరావాస కాలనీల్లో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పక్కాగా అమలు చేస్తాం, సిసి రోడ్లు, గుడి, బడి, తాగునీరు, కుటిర పరిశ్రమలు, పాడి పరిశ్రమలు ఇలా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. జమ్మలమడుగులో పుట్టా, మా నాన్న ఇక్కడే డాక్టర్‌గా పని చేశారు. పులివెందులకు ధీటుగా జమ్మలమడుగు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన సిఎం గుండు సున్నా చేశారన్నారు.

పులివెందులలో బస్‌స్టాండ్ కట్టలేని వాడు జమ్మలమడుగుని ఏం అభివృద్ధి చేస్తాడని విమర్శించారు. మేము అధికారంలోకి వచ్చినవెంటనే శనగ రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. క్వింటాకు రూ.6500 ఇచ్చి ప్రతి గింజా ≫2



ఏలూరులోని బిజెపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాకా సత్యనారాయణ, గారపాటి చౌదరి

## అజేయ ఆర్థిక శక్తిగా భారత్

### గత తొమ్మిదేళ్లలో దేశ బడ్జెట్‌ను 50 లక్షల కోట్లకు పెంచిన బిజెపి

### ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలన పూర్తి సందర్భంగా క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా

**ప్రభాతవార్త-ఏలూరు:** భారత దేశంలో సమర్ధవంతమైన పరిపాలన అందించడమే ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ పాకా సత్యనారాయణ అన్నారు. అంతేకాకుండా బిజెపి హయాంలోనే భారత్ ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చూసి ప్రపంచ దేశాలు భారత్ అస్తిత్వాన్ని కోరుకుంటున్నాయని చెప్పారు. గత 9 ఏళ్ళ పాలనలో దేశ ఆర్థిక బడ్జెట్‌ను రూ.50 లక్షల కోట్లకు పెంచగలిగిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో నరేంద్రమోడీ పాలన చేపట్టి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరితో కలిసి సత్యనారాయణ మాట్లాడారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే 3వ ఆర్థిక వ్యవస్థగా స్థిరపరిచేందుకు మోడీ కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే అనేక ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు.

మోడీ అమలు చేసిన సంస్కరణల వల్ల ఏడు దశాబ్ధాల చరిత్ర కలిగిన బ్రిటన్ దేశాన్ని వెనక్కి నెట్టి భారత్‌ను 5వ స్థానంలోకి నిలిపారన్నారు. 2014వ సంవత్సరంలో అప్పటికాంగ్రెస్ ప్రభుత్వం రూ.14 లక్షల 25 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా ప్రస్తుతం 2023వ సంవత్సరంలో దేశ ఆర్థిక బడ్జెట్‌ను మోడీ ఆధ్వర్యంలో రూ.50 ≫2

# పతకాలు 'గంగ' పాలు!

- ఢిల్లీ పోలీసుల వైఖరికి నిరసనగా పతకాలు గంగానదిలో కలిపేస్తామన్న రెజ్లర్లు
- మళ్లీ అడ్డుకున్న పోలీసులు
- ఆమరణ దీక్షకు సిద్ధమన్న ఆందోళనకారులు



మంగళవారం హరిద్వార్ జిల్లాలోని హర్‌కి పౌరి వద్ద రెజ్లర్లు

**న్యూఢిల్లీ, మే 30:** రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరన్‌సింగ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు తమ పోరాటాన్ని మరింత ముమ్మరంచేశారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సం సందర్భంగా అక్కడికి వెళ్లేందుకు యత్నించిన రెజ్లర్లను అడ్డుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వారు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌వద్ద గుడారాలను తొలగించి ధర్నాకు అనుమతి ఇవ్వబోమని ఢిల్లీ పోలీసులు తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ కార్యాచరణపై రెజ్లర్లు కీలక ప్రకటన చేశారు. ఇన్నేళ్లు తాము కష్టపడి సాధించిన పతకాలను ఎటువంటి అర్థం లేకుడా పోయిందని రెజ్లర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసమే తాము గెలుచుకున్న పతకాలను హరిద్వార్‌లోని గంగానదిలో కలిపేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత ఇండియాగేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు. మహిళా క్రీడాకారులుగా తమకు ≫2



## పద్మశ్రీలు, ఖేల్‌రత్నలు వెనక్కి!

### మణిపూర్‌లో శాంతి కోసం అమిత్‌షాతో క్రీడాకారులు

**ఇంఫాల్, మే 30:** మణిపూర్‌కు చెందిన జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు తమ రాష్ట్ర ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించి శాంతిస్థాపన జరక్కపోతే తాము సాధించిన పతకాలను వాపసుచేస్తామని హెచ్చరించారు. మణిపూర్‌కు చెందిన 11 మంది విజేతలుగా వచ్చిన క్రీడాకారులు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాష్ట్రంలో జరుగుతున్న హింసాకాండపై ఆందోళన ≫2

## మాస్కోపై డ్రోన్ల దాడి, ఉక్రెయిన్ పనే అంటున్న రష్యా

9లో



మంగళవారం రాష్ట్రపతి భవన్‌వద్ద కాంబోడియా రాజు నోరోడోమ్ సిహమోనికి రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ప్రభృతులు స్వాగతం పలికిన దృశ్యం

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

భరోసా ఇవ్వగలిగామన్నారు.ఇంకా మంచి చేయడానికి మీ ముఖ్యమంత్రిగా,కుటుంబసభ్యుడిగా మరింత తాపత్రాయపడుతున్నామన్నారు.ప్రజా శ్రేయస్సు, రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పరిపాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలియచేసారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్దికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజవేయదని స్పష్టం చేసారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు.ఆ ఉద్దేశంతోనే రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామనా న్నరు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్లు అందించే కార్య క్రమాలు పూర్తి చేస్తామన్నారు.ప్రతి నెలా ఒకటో తేదినే అర్హులందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. అమరావతిలో ఆర్-5 జోన్‌లో 51వేల మందికి ఇళ్ల పట్టాల స్థలాలను అందించామన్నారు.పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.25 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. టిడ్కో ఇళ్లను నిర్మించి లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు.

తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు.ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ఇదంతా కుడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్ని కుడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు.



మంగళవారం పరిద్వార్‌లోని హర్‌కిపౌరి ఘాట్‌దవద్ద గంగానదిలో పుణ్యస్నానాలు చేయడానికి భారీసంఖ్యలో చేరిన భక్తులు

# ఈదురు గాలులు..భారీ వర్షాలు

రోజు పలువురు మూత్ర పిండాల వ్యాధిగ్రస్తులు బాపట్ల ఆస్పత్రికి డయాలసిస్‌కు వచ్చారు.ఈదురుగాలులకు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో డయాలసిస్ సేవలు నిలిచిపోయాయి.ఒంగోలు నగరంతో పాటు ఆ జిల్లాల్లో పలు ప్రాంతాలు ఇటుగాలులు,అటు జోరు వానతో ప్రజా జీవనం స్దంభించింది. ఎన్టీఆర్ విజయవాడ జిల్లా,కృష్ణాజిల్లా,ఏలూరు, పశ్చిమ గోదావరి,విశాఖ, శ్రీకాకుళం,పల్నాడు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలుల ప్రభావం కన్పించింది, చెట్లు,విద్యుత్తు స్దంభాలు రోడ్లపైకి ఒరగడంతో ఆయా ప్రాంతాల్లో కొద్ది సేపు రాకపోకలకు ఇబ్బంది కలిగింది.స్థానిక సంస్దలు స్పందించి అడ్డంకులు తొలిగించి. వాహనాల రాకపోకలను పునరుద్దరించారు.

**ఒంగోలులో ఉరుములు, మెరుపులతో కూడిన వాన**

**ఒంగోలు కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా ఒంగోలులో వాతావరణంలో ఏర్పడిన మార్పులు కారణంగా నేడు భీకర ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులు దాటికి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఒంగోలులో ఒకేసారిగా వాతావరణంలో మార్పు వచ్చింది. అనుకోని విధంగా భారీ ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాల్లో నీరు చేరి నీటి మడుగులను తలపించాయి. నిన్నటి వరకు 45 డిగ్రీల ఉష్ణోగ్రతలతో వేసవి తాపం ఉక్క పూతలు ఎండ వేడిమితో ఇబ్బంది పడిన ప్రజలకు మంగళవారం ఉదయం నుంచి వాతావరణంలో వచ్చిన మార్పులతో వేడి నుంచి ఉపశమనం లభించింది.

# ఊర్లుగా జగనన్న కాలనీలు

పాదయాత్రలో గూడు లేని పేదలు బాధ చూసి, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం 24లక్షల మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి సుమారు 22లక్షల ఇళ్లు కట్టిస్తున్నారని తెలిపారు. జగనన్న కాలనీలు ఊర్లుగా మారబోతున్నాయన్నారు. రానున్న జూలై నెలలో దేశంలో ఎక్కడా లేని విధంగా 5లక్షల ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టడం జరుగుతుందన్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్ల పనితీరు బాగా ఉందన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డేగా మనం తప్పనిసరిగా తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాలను సందర్శించి, వారిని మోటివేట్ చేసి ఇళ్ల నిర్మాణంలో పురోగతి ఉండేలా చూడాలన్నారు.

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన సామూహిక గృహ ప్రవేశాల లక్ష్యంగా రాష్ట్రంలో 5,10,570 ఇళ్లు నిర్మాణం కాగా తిరుపతి లక్ష్యం 23,663గా నిర్ధేశించారన్నారు. ఇప్పటికే 15,512 పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం జరిగిందని, జూలై నాటికి జిల్లా లక్ష్యం చేరుకుంటామన్నారు. లబ్దిదారులకు 35వేల ఋణ సదుపాయం అందించే కార్యక్రమాన్ని పొదుపు సంఘాలు, బ్యాంకుల ద్వారా మెప్మా, డిఆర్డీఎ ద్వారా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో రోజుకు 150 స్టేజీ కన్వర్షన్‌లు జరిగేలా చర్యలు చేపట్టామని, వీటిని 300 స్టేజి కన్వర్షన్‌లు ప్రతిరోజు జరిగేలా ప్రణాళిక బద్దంగా పని చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. తిరుపతి జిల్లాలో పిఎంవై గ్రామీన్ కేంద్ర పథకం కింద 5185 మంజూరు కాగా 2000 గ్రౌండింగ్ ఇంకా కావాలని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని, పురోగతిపై చర్యలు చేపట్టామని తెలిపారు. ఏప్రిల్ నాటికి చిత్తూరు జిల్లాలో 29,670 పూర్తి చేసినట్లు కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలందరికి 21.20 లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, హౌసింగ్ కోసం సుమారు 58000 కోట్లతో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కేంద్రం నుండి ఒక కోటి 20లక్షల ఇళ్లులు దేశంలో మంజూరు చేస్తే మనకు 18శాతం ఇళ్లల కేటాయింపు జరిగింద న్నారు. కేటగిరి 3కింద ఉన్న ఇళ్లకు ఐసిఐసిఐ బ్యాంకు అకౌంట్‌లు కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్ ఏర్పాటుతో లబ్దిదారులకు ఓపెన్ చేయించాల న్నారు. వంద ఇళ్లులు వున్న కాలనీలకు స్వాగత ఆర్చి, ఇంకుడు గుంతలు, విద్యుత్ కనెక్షన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు, మేయర్లు శిరీష, ఆముద, ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్‌రెడ్డి,ఆదిమూలం, సంజీవయ్య, ఎమ్మెల్సీలు, తిరుపతి నగరపాలక కమీషనర్ హరిత, ఇన్‌చార్జి జెసి శ్రీనివాసరావు, చిత్తూరు జెసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భయం నా బయోడేటాలో లేదు

కొంటామని చెప్పి మోసం చేశారన్నారు. 1500 టిడ్కో ఇళ్లను కడితే మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్‌దన్నారు. టిడిపి గెలిచిన వెంటనే టిడ్కో ఇళ్లు పూర్తి లబ్ధిదారులకు ఇస్తామన్నారు. గండికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసింది టిడిపి అని కొండాపురం మండలంలోని గండికోట పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించింది టిడిపి అని గుర్తు చేశారు. ఎర్రగుంట్లలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం టిడిపి హయాంలో రూ.109 కోట్లు మంజూరు చేస్తే ఆ పనులు నిలిపివేసింది వైసీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. చేనేతపై జీఎస్‌టీ భారం లేకుండా చేస్తాం, మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందజేస్తామన్నారు. గతంలో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి ఉమ్మడి కడప జిల్లాను అభివృద్ధి చేసింది టిడిపి, పులివెందులకు నీల్లు ఇచ్చిన దమ్మున్న నాయకుడు మన చంద్రన్న అని కొనియాడారు.

# 9 మంది దుర్మరణం

గాయపడిన వారిని చికిత్సకై ఆస్పత్రిలో చేర్పించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమాచారం తెలుసుకుని ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్న రూరల్ క్షేత్రం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి బి.నాగేంద్ర చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఒక్కసారిగా మంత్రి నాగేంద్ర వద్దకు వచ్చి బోరున విలపించారు. వారిని సముదాయించిన మంత్రి నాగేంద్ర, విహార యాత్రకు వెళ్లి తిరిగిరాని లోకానికి చేరుకున్నారని విచారం వ్యక్తం చేశారు.

**మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు పరిహారం**

మృతిచెందిన వ్యక్తుల కుటుంబాల సభ్యులకు రూ.2 లక్షలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించాయి. ఈనెల 27వ తేదీన బళ్లారి నుంచి మైసూరుకు మంజునాథ్ కుటుంబం రైలులో వెళ్లింది. అక్కడ అద్దెకు కారు తీసుకొని చుట్టుపక్కల పర్యాటక కేంద్రాలను, దేవస్థానాలను సందర్శించి మలేమాదేశ్వర దేవస్థానం దర్శనం చేసుకొని తిరిగి రైలులో బళ్లారికి రావాల్సి ఉంది. అయితే మార్గమధ్యలో ఓ ప్రయివేట్ బస్సు రూపంలో మృత్యుశకటం వారిని బలి తీసుకోవడం క్షణాల్లో జరిగిపోయింది. ఘటనలో గాయపడిన పిల్లలు పునీత్(06), పవన్(07), జనార్దన్(42) తీవ్రంగా గాయపడ్డారు. మైసూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

**31-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి

ఏకాదశి ఉ.10-40; చిత్త తె.04-43

వర్జ్యం ఉ.11-56 ల 01-36

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** వృత్తి వ్యవహారాలు సానుకూలం. విద్యార్థులకు విజయం.

**కర్కాటకం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**కన్య:** శారీరక శ్రమ అధికం. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**ధనస్సు:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** మానసిక అశాంతికి లోనవుతారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. వ్యాపారులకు యథాతథం.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పతకాలు 'గంగ' పాలు!

న్యాయం చేయాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. ప్రస్తుతం తమ పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో దేశం తరఫున పతకాలు ఎందుకు సాధించామా అని అనిపిస్తోందని వాపోయారు. ఇప్పుడు వాటికి ఎటువంటి అర్థం లేకుండా పోయిందని విలపించారు. పతకాలను తిరిగి ఇచ్చేయడం అనేది మరణంతో సమానమని బజరంగ్‌పూనియా ట్వీట్ చేశారు. కానీ ఆత్మాభిమానాన్ని చంపుకుని బతకడం కష్టమని పేర్కొన్నారు. తాము గెలుచుకున్న పతకాలను రాష్ట్రపతి, ప్రధానమంత్రికి తిరిగి ఇచ్చేద్దామన్నా మనసు ఒప్పుకోవడం లేదని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఇద్దరూ తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే హరిద్వార్ వద్ద పవిత్ర గంగానదిలో పతకాలను కలిపేస్తామని తెలిపారు. తాము సాధించిన పతకాలే తమ ప్రాణాలని తమ ఆత్మలని బజరంగ్ పూనియా ట్వీట్‌లో పేర్కొన్నాడు. పతకాలు కోల్పోయిన తరువాత తమ జీవితాలకు అర్థం ఉండదని అయినప్పటికీ ఆత్మగౌరవానికి భిన్నంగా రాజీ పడలేమని సాక్షిమాలిక్ బహిరంగ లేఖను విడుదల చేశారు. పతకాలు సాధించినపుడు అభినందించిన ప్రధాని ఇన్నిరోజులుగా ఆందోళన చేస్తుంటే ఒక్కసారి కూడా తమ గురించి ఆడగకపోవడం బాధాకరమన్నారు. తమను లైంగికంగా వేధించాడని బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు చేస్తే ఆయన మాత్రం తెల్లని దుస్తులతో కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారని లేఖలో సాక్షి మాలిక్ ఆవేద వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనం ప్రారంభం సందర్భంగా జరిగిన పరిణామాలను దేశమంతా చూసిందని రెజ్లర్లు అన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న తమపై పోలీసులు దారుణంగా వ్యవహరించారని పైగా తమపైనే కేసులు పెట్టారని ఆరోపించారు.

# పద్మశ్రీలు, ఖేల్‌రత్నలు వెనక్కి!

వ్యక్తంచేస్తూ వినతిపత్రం అందచేసారు. ధ్యాన్‌చంద్ అవార్డుగ్రహీత అనితా చాను, అర్జున అవార్డు గ్రహీతలు ఎస్.కుంజరాణిదేవి, పద్మశ్రీ ఎల్ సరితాదేవి, సంధ్యారాణిదేవి (పద్మశ్రీ గ్రహీతలు)మీరాభాయ్‌చాను పద్మశ్రీ, రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న గ్రహీతలు వంటి వారు ఈ 11 మందిలో ఉన్నారు. శాంతిస్థాపన, మణిపూర్ సమగ్రతకు హోంమంత్రి అమిత్‌షా తమకు హామీ ఇవ్వనిపక్షంలో తామంతా కూడా భారత ప్రభుత్వం ఇచ్చిన అవార్డులు,పురస్కారాలను వెనక్కి ఇచ్చేస్తామని అనితా చాను వెల్లడించింది. తమ డిమాండ్ నెరవేరనిపక్షంలో భవిష్యత్తులో భారత్ తరపున ఎలాంటిక్రీడల్లోకూడాప్రాతినిధ్యం వహించబోమని వారు అన్నారు. ప్రధానికి రాసిన లేఖను కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు అందచేసారు. వినతిపత్రాన్ని మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్‌కు కూడా ఇచ్చామని, అమిత్‌షాను కలిసేందుకు ఏర్పాట్లుచేస్తామని హామీ ఇచ్చారు. చురచంద్‌పూర్‌నుంచి కేంద్ర మంత్రి రాగానే ఈ మెమరాండంను ఆయనకు అందచేస్తామని మీరాబాయ్‌చాను తెలిపింది. రాష్ట్రంలోని అర్జున అవార్టీలుకూడా ఈ వినతపత్రంపై సంతకాలుచేసారు. అంతేకాకుండా కుకీ ఉగ్రవాదులు మణిపూర్‌సమగ్రత, సమైక్యతను దెబ్బతీస్తున్నారని వారు విమర్శించారు. నిరాయుధులైన పౌరులపై కుకీ మిలిటెంట్ల దాడులను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే రెండవనెంబరు జాతీయ రహదారిని పునరుద్దరించాలని, దీనివల్ల నిత్యాసవర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకినట్లు ఆరోపించారు. అస్సాం, నాగాలాండ్, మణిపూర్; మిజోరమ్ రాష్ట్రాలమీదుగా ఈ జాతీయ రహదారి వెళుతోంది.

# అజేయ ఆర్థిక శక్తిగా భారత్

లక్షల కోట్లకు ప్రవేశపెట్టడం బట్టి భారత్ ఆర్థికాభివృద్ధి ఏ స్థాయిలో నిలదొక్కుకుందనేది తేటతెల్లం అవుతుందన్నారు. కరోనా సమయంలో ఐరోపా వంటి దేశాల్లోనే ఉద్యోగాలు కోల్పోయి తిండికి అల్లాడుతుంటే భారతదేశంలో 3 సంవత్సరాల పాటు రేషన్‌ను బిజెపి ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. జనాభాలో 60 శాతంగా వున్న బిసిలకు రాజ్యాంగ హక్కులు లేకపోతే వారి పరిరక్షణకు బిసి కమీషన్ ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం బిసిల ఆత్మగౌరవాన్ని పెంపుదల చేసిందన్నారు. అలాగే ఎస్సీలకు లీడ్ బ్యాంక్ ద్వారా రూ.60 లక్షల నుండి రూ.5 కోట్లు వరకు రుణాలు అందిస్తూ ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతుందన్నారు. అదే విధంగా ఎస్టీలకు గిరిజన గ్రామాల్లో పోడు భూములపై హక్కులు కల్పించారని, ఇలా అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరే విధంగా బిజెపి దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రెవెన్యూ రికార్డులను కంప్యూటరైజేషన్ చేయలేదని, కేవలం మాన్యువెల్ బిల్లులను మాత్రమే కేంద్రానికి అందజేసేవారన్నారు. పోలవరం ప్రాజెక్టు తాము నిర్మించుకుంటామంటే కేంద్రం రాష్ట్రానికి అప్పగించిందని స్పష్టం చేశారు. అసంపూర్తి విధానాలతో కేంద్రానికి పోలవరంపై నివేదికలు సమర్పించారన్నారు. అంతేగాని ఆంధ్రప్రదేశ్ పట్ల బిజెపి ప్రభుత్వానికి ఎటువంటి వివక్షత లేదన్నారు. నాడు టిడిపి పార్టీ బిజెపిని అడ్డుపెట్టుకుని ఎదిగి బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. కొల్లేరు కాంటూరు విషయంలో స్పష్టతలేదని, కేవలం శాటిలైట్ సర్వేచేయడం వల్ల కాంటూరు హద్దులు మారుతున్నాయన్నారు. కొల్లేరు సర్వే మాన్యువెల్‌గా చేయాలని చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని విమర్శించారు. ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ గత 9 ఏళ్ళుగా మోడీ అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేసేందుకు జూన్ 30వ తేదీ వరకు బూత్‌లెవెల్ స్థాయి నుండి కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. మోడీ పాలనపై ప్రజలకు విశ్వసనీయత వుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల బిజెపివైపు వడివడిగా అడుగులు వేసేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:30/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 759341
2nd Prize Rs.7000/- 91093
3rd Prize Rs.3500/-
05625 11283 12735 26842 27660
38816 53804 55280 76572 89906
4th Prize Rs.200/-
0266 0696 1391 2244 2694 3712 4450
5180 5665 6776
5th Prize Rs.100/-
1571 2394 2449 2600 4196 4866 5549
6632 8668 9102
6th Prize Rs.50/-
0053 1037 2568 3911 5382 6885 9069
0140 1062 2578 4133 5502 6973 9096
0214 1327 2746 4538 5702 7163 9143
0308 1456 2836 4589 5892 7260 9312
0352 1465 2877 4652 5924 7426 9354
0483 1585 3145 4703 5949 7452 9389
0660 1776 3332 4710 5954 7465 9510
0712 1850 3356 4844 6118 7550 9603
0833 1972 3494 4873 6430 7674 9604
0894 2030 3527 4902 6514 8417 9671
0908 2133 3682 4935 6539 8430
0923 2305 3824 5103 6560 8499
0999 2310 3827 5134 6719 8530
1005 2423 3832 5186 6733 8582
1035 2495 3870 5292 6818 8799

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 116279
2nd Prize Rs.7000/- 27920
3rd Prize Rs.3500/-
01588 12285 15242 23916 32755
44337 60389 75983 87348 96753
4th Prize Rs.200/-
0599 0927 1361 2140 4508 6351 6571
6733 7779 8687
5th Prize Rs.100/-
0220 0398 0633 2611 3077 5251 6250
6973 6989 8312
6th Prize Rs.50/-
0178 1170 2979 4506 6157 7762 9140
0230 1339 3003 4591 6215 8048 9262
0323 1446 3197 4872 6285 8265 9338
0499 1582 3401 4874 6312 8468 9539
0501 1596 3677 4932 6469 8474 9549
0605 1847 3712 4984 6812 8554 9559
0768 2031 3898 5110 6885 8563 9628
0903 2033 3999 5184 6970 8635 9664
0997 2041 4005 5326 6985 8719 9702
1041 2220 4041 5524 7011 8741 9959
1059 2277 4109 5615 7209 8749
1135 2286 4197 5618 7246 8834
1158 2294 4304 5638 7450 8982
1163 2359 4371 5907 7467 9101
1166 2625 4440 5909 7733 9117

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:30/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 175567
2nd Prize Rs.7000/- 94308
3rd Prize Rs.3500/-
13698 15350 44999 49018 58624
64438 76282 78135 90071 94815
4th Prize Rs.200/-
1568 2173 4842 5171 5256 6083 6958
7182 7725 8237
5th Prize Rs.100/-
0231 0290 0756 2026 2029 6385 7338
7760 8426 8640
6th Prize Rs.50/-
0004 1378 3068 4995 6680 7978 9372
0061 1424 3214 5230 6734 8053 9394
0162 1446 3479 5265 7187 8261 9452
0224 1630 3673 5329 7194 8328 9481
0268 1655 3963 5375 7267 8383 9522
0273 1739 3964 5410 7273 8464 9816
0435 2043 3989 5424 7302 8496 9882
0541 2096 4126 5484 7365 8532 9957
0588 2187 4179 5749 7416 8726 9979
0624 2382 4498 5761 7442 8970 9995
0696 2514 4588 5974 7498 9049
0739 2850 4686 6032 7611 9073
0868 2916 4712 6386 7819 9219
0980 2948 4759 6528 7839 9268
1242 3049 4774 6562 7936 9315

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 853723
2nd Prize Rs.7000/- 96453
3rd Prize Rs.3500/-
11896 35894 48611 53742 53754
56736 58055 79078 84111 91511
4th Prize Rs.200/-
0878 2601 4757 5888 5990 6616 8523
8671 9260 9987
5th Prize Rs.100/-
0902 0986 3957 5659 6598 7817 7828
8154 9370 9810
6th Prize Rs.50/-
0230 1785 3037 4217 5627 7427 8633
0336 1981 3141 4229 5738 7495 8902
0413 2066 3279 4416 5926 7567 9015
0521 2164 3633 4502 6049 7594 9040
0630 2200 3642 4650 6061 7738 9173
0669 2205 3696 4903 6253 7822 9318
0726 2279 3705 4956 6346 7949 9478
0836 2470 3761 5049 6974 7953 9567
0842 2640 3838 5068 7093 8048 9657
0927 2646 3887 5208 7103 8267 9955
1100 2684 3903 5220 7233 8329
1387 2701 3993 5242 7365 8391
1614 2926 4005 5300 7366 8416
1740 2964 4018 5305 7385 8478
1772 2977 4148 5307 7421 8551

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:30/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 464184
2nd Prize Rs.7000/- 82541
3rd Prize Rs.3500/-
07774 16767 25816 27315 68482
78950 79401 88403 91132 98427
4th Prize Rs.200/-
0370 2450 4087 4317 4973 7102 7919
8651 8990 9427
5th Prize Rs.100/-
0496 3782 3785 4515 4682 5568 5898
5992 6512 9490
6th Prize Rs.50/-
0236 1691 3447 5209 6390 7304 8825
0357 1866 3599 5264 6395 7329 8829
0532 1886 3619 5298 6401 7394 8975
0759 1934 3808 5464 6425 7525 9057
0831 2127 3872 5505 6436 7642 9204
1022 2243 3995 5928 6501 7746 9226
1077 2471 4038 5952 6690 7908 9228
1282 3020 4114 6027 6871 7949 9388
1365 3071 4513 6149 6959 8141 9653
1447 3121 4754 6173 6984 8376 9705
1474 3128 4783 6180 7064 8388
1528 3169 4903 6286 7067 8557
1600 3223 4959 6355 7167 8560
1606 3323 4982 6363 7220 8564
1644 3426 4990 6388 7232 8646

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 157935
2nd Prize Rs.7000/- 70044
3rd Prize Rs.3500/-
00164 08809 16376 18014 24683
44224 73872 83644 83758 88707
4th Prize Rs.200/-
0193 0656 1103 2924 3624 4266 4455
4924 9331 9642
5th Prize Rs.100/-
1573 2747 3810 3973 4253 4303 5285
6176 7210 8925
6th Prize Rs.50/-
0173 2078 4057 5408 6726 8180 9271
0196 2119 4191 5534 6852 8225 9406
0342 2217 4245 5590 6959 8307 9480
0358 2295 4348 5729 7190 8462 9573
0403 2352 4404 5735 7217 8523 9629
0614 2488 4491 5747 7318 8547 9703
0659 2596 4628 5791 7467 8735 9736
0770 3081 4746 5826 7594 8787 9923
1019 3201 4777 6031 7603 8808 9932
1116 3251 5115 6145 7797 8874 9986
1386 3419 5131 6354 7956 8896
1481 3467 5216 6369 7957 9141
1689 3527 5290 6490 8003 9215
1928 3777 5298 6582 8097 9241
2065 3957 5362 6636 8140 9262

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:30/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 168343
2nd Prize Rs.7000/- 15993
3rd Prize Rs.3500/-
07974 23287 28451 32792 57855
67471 67858 68715 71822 89476
4th Prize Rs.200/-
0838 1922 2746 3557 6652 7689 8100
8490 8988 9037
5th Prize Rs.100/-
0191 1149 1272 2912 3547 5395 5539
7789 8424 8737
6th Prize Rs.50/-
0159 1176 3387 4968 6576 7984 9553
0396 1184 3556 4986 6743 8048 9569
0431 1434 4028 5000 6796 8266 9588
0471 1750 4169 5018 6910 8384 9647
0581 2162 4311 5038 7000 8416 9706
0680 2165 4473 5133 7042 8514 9805
0681 2189 4511 5600 7159 8556 9824
0764 2228 4584 5619 7168 8558 9844
0785 2259 4614 5713 7169 8678 9873
0798 2362 4661 5985 7227 8707 9992
0870 2708 4740 6021 7325 8817
0944 2721 4826 6213 7399 9013
1082 2748 4867 6459 7569 9029
1105 2752 4872 6526 7811 9076
1164 3134 4876 6548 7879 9162

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 482726
2nd Prize Rs.7000/- 86479
3rd Prize Rs.3500/-
14915 16164 19937 22126 38442
50064 56922 62986 66072 87413
4th Prize Rs.200/-
1930 3003 3806 4615 5633 6673 7471
7760 8841 9210
5th Prize Rs.100/-
1100 1186 2724 4616 5168 5477 6513
6824 8114 8845
6th Prize Rs.50/-
0061 1607 3128 5014 6460 8269 9260
0173 1658 3154 5189 6802 8417 9393
0213 1834 3456 5278 6871 8454 9402
0310 1862 3816 5671 6875 8487 9529
0312 1876 3844 5687 7022 8510 9619
0341 1901 3856 5690 7061 8585 9664
0546 1936 4091 5728 7345 8675 9729
0576 2208 4192 5730 7509 8859 9791
0674 2363 4224 5915 7734 9078 9819
0908 2418 4262 6068 7753 9083 9982
0945 2438 4371 6087 7772 9163
0980 2529 4533 6111 7938 9238
1033 2607 4583 6155 8001 9239
1069 2744 4803 6193 8107 9244
1269 2806 4806 6206 8118 9247

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:30/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 149247
2nd Prize Rs.7000/- 35834
3rd Prize Rs.3500/-
14423 18181 36238 54039 62785
66373 73227 78817 93951 97586
4th Prize Rs.200/-
0932 3599 3641 3956 6098 6334 6638
8315 9504 9689
5th Prize Rs.100/-
2736 2841 3420 3567 4143 4467 4770
4909 5822 7999
6th Prize Rs.50/-
0000 1804 3112 3998 6554 8098 9056
0486 1813 3115 4056 6736 8108 9100
0489 1855 3217 4162 6926 8254 9174
0608 1917 3247 4317 6942 8270 9499
0753 1945 3346 4465 7089 8349 9526
0963 2388 3456 4508 7170 8433 9535
1027 2461 3480 4728 7209 8469 9632
1201 2603 3537 4744 7369 8566 9644
1219 2800 3553 4891 7551 8596 9944
1264 2812 3558 5167 7576 8611 9966
1377 2856 3590 5257 7588 8678
1483 2900 3596 5496 7632 8713
1571 2957 3597 5537 7687 8777
1601 3057 3764 5685 7805 8787
1719 3068 3884 5807 7953 8942

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 554932
2nd Prize Rs.7000/- 42643
3rd Prize Rs.3500/-
18194 19344 52823 57235 59238
63236 72418 84873 89978 91007
4th Prize Rs.200/-
0148 0931 3464 4820 4863 4957 5763
6121 7335 8368
5th Prize Rs.100/-
0429 0514 0596 0934 3313 4210 8209
8359 8632 8956
6th Prize Rs.50/-
0075 1934 3448 4733 5853 7380 8717
0122 1937 3502 4742 5985 7563 8829
0155 2264 3714 4765 5997 7585 9061
0241 2565 3769 4799 6017 7599 9259
0464 2583 3892 4901 6109 7721 9303
0680 2692 3921 4904 6118 7753 9485
0797 2791 4053 4920 6141 7942 9603
1091 2882 4128 5003 6217 7952 9695
1138 2949 4130 5292 6285 7982 9715
1153 2976 4297 5373 6477 8083 9909
1252 3018 4351 5383 6548 8306
1371 3052 4445 5689 6646 8477
1443 3083 4461 5781 6686 8634
1710 3162 4615 5812 7135 8680
1869 3259 4721 5831 7367 8697

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:30/05/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 843635
2nd Prize Rs.7000/- 65412
3rd Prize Rs.3500/-
19736 21640 32434 43242 54146
65952 76925 87484 87840 98316
4th Prize Rs.200/-
0154 0717 1163 2603 3074 3329 4601
7754 7841 8856
5th Prize Rs.100/-
1479 1927 4211 4838 5249 6452 6537
7529 7765 7872
6th Prize Rs.50/-
0019 1624 3192 5003 6749 7652 8725
0103 1977 3271 5253 6841 7661 8729
0518 2074 3404 5668 6929 7722 9008
0522 2100 3490 5832 7114 7766 9048
0692 2229 3550 5854 7119 7792 9193
0703 2272 3697 5871 7133 7858 9272
0738 2407 3705 5950 7262 7993 9417
1161 2521 3960 6081 7269 8050 9828
1362 2525 3985 6302 7306 8078 9842
1369 2653 4527 6304 7338 8091 9980
1387 2669 4706 6305 7382 8256
1423 2676 4717 6315 7415 8464
1424 2796 4723 6505 7466 8560
1430 3016 4901 6588 7537 8669
1449 3148 4947 6648 7648 8720

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 153604
2nd Prize Rs.7000/- 31656
3rd Prize Rs.3500/-
18330 18930 29682 42358 64321
75236 75813 86342 86924 97338
4th Prize Rs.200/-
0010 0579 0730 2170 5025 5415 6848
6891 9137 9523
5th Prize Rs.100/-
0789 1646 4050 4760 5178 6064 7428
8603 8746 9872
6th Prize Rs.50/-
0151 2258 3799 5632 6597 7527 9370
0155 2410 3853 5660 6669 7614 9421
0158 2513 4046 5789 6773 7646 9447
0210 2601 4185 5794 6806 7680 9517
0261 2976 4228 5809 6842 7740 9542
0764 3183 4254 5857 6936 7840 9548
0925 3240 4366 6028 6991 7881 9616
0976 3451 4419 6103 7013 7889 9908
1366 3454 4543 6164 7021 8137 9970
1561 3501 4607 6210 7028 8651 9973
1733 3560 4749 6352 7130 8706
1809 3576 4949 6382 7212 8803
1818 3598 5286 6389 7307 8950
1855 3640 5302 6438 7350 9055
2012 3789 5461 6508 7463 9286

# ఎన్ని కష్టాలొచ్చినా నిరుపేదల పథకాలకు ప్రాధాన్యత



కేక్ కట్‌చేసి నాలుగు సంవత్సరాల సంబరాలు జరుపుకుంటున్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

## శ్రీకాళహస్తిలో నాలుగేళ్ల సంబరాలు

## కేక్ కట్ చేసిన ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి,మే 30 ప్రభాతవార్త:** 'నాలుగేళ్లు ఎన్నో కష్టాలు,ఎన్నో నష్టాలు,ఎదురు దెబ్బలు, ప్రతిపక్షాల విమర్శలు ఎదురైనా వెన్ను చూపని ధీరుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక వైఎస్సార్సీ కార్యాలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సంబరాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. పార్టీ కార్యాలయాన్ని చక్కగా ముస్తాబు చేసారు. మహిళలు,మైనారిటి నాయకులు, దళిత,గిరిజన నాయకులకు ఎంఎల్ఎ కేక్ తినిపించారు.

**నిరుపేదల సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత:**
విభజన రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా నిధులు అందిస్తున్నారని వివరించారు.రాష్ట్ర ఖజానాను ఘనత వహించిన దేశం నాయకుడు నారాచంద్రబాబు నాయుడు ఖాళీ చేసి పోతే నిరుపేదల అభ్యున్నతి ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. అయినా తిప్పలు పడి నిరుపేదలకు ఇచ్చిన వరాలను అమలుచేస్తున్న కనిపించే దేవుడు జగనన్న అన్నారు.
రైతులకు ఇచ్చిన వరాన్ని అమలు చేసారు. ఇక విద్యార్థులకు విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చి దిద్దుటకు కంకణం కట్టుకొని బాగు చేసారన్నారు. ఇక మైనారిటిలకు సకల సదుపాయాలు కల్పించారన్నారు. కరోనా కాలంలో నిరుపేదలను ఆదుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలోని నిరుపేదలను ఆదుకొనుటకు పథకాలు రూపొందించి వారి ఖాతాల్లో సరాసరి నిధులు అందిస్తున్న పారదర్శక ముఖ్యమంత్రి దేశంలో మరోకరు లేదన్నారు.ప్రభుత్వం అందించే పథకాల్లో దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాలకు సరాసరి నిధులు జమచేసిన జన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.ఇలా ఒకటేమిటి నాలుగు సంవత్సరాలుగా చెప్పుకోలేనన్ని పథకాలను నిరుపేదల కోసం రూపొందించి విన్నూత్నంగా అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:**
నాలుగేళ్ల పాటు విన్నూత్న పథకాలతో ప్రజారంజకంగా పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్ల మీద ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించారన్నారు. ఈ విషయం లబ్దిదారులను చైతన్య పరచాలని సూచించారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డికే అవకాశం కల్పించాలని నిరుపేదల జీవితాల రూపు రేఖలు మార్చేస్తారని వివరించాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యుడు మున్నారాయల్, మైనారిటి నాయకుడు గోరా,వసంత కుమార్ గౌడ్ భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# ఘాట్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు

## 'వార్త'కథనంపై కదిలిన పోలీస్, టిటిడి విజిలెన్స్

## అనంతపురం రేంజ్ డిఐజి ఆదేశాలతో ఇక కఠిన చర్యలు

## వేగనియంత్రణపై వాహనదారులకు అవగాహన

**తిరుమల,మే30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చి తిరుగు ప్రయాణంలో తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టే దిశగా తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం శ్రీకారం చుట్టింది. ఘాట్‌రోడ్లపై ప్రమాదాలు జరగకుండా చూడటమే లక్ష్యంగా రవాణావిభాగం సహకారం తీసుకోనున్నారు. దేశంలోనే అనేక ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో, ట్యాక్సీ వాహనాల్లో తిరుమలకు వచ్చే యాత్రికులు వాహనడ్రైవర్ల అనుభవం, అవగాహన లేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయనేది స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో డ్రైవర్ల అనుభవంతో బాటు తిరుమల ఘాట్‌రోడ్లపై వాహనాలునడిపే విధానంపై అవగాహన కల్పించేందుకు తిరుమల పోలీసులు ఇప్పుడు సంసిద్ధమయ్యారు. ఇందుకోసం సంయుక్తంగా అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం ఉదయం తిరుమలలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య, ఎంవిఐ కుసుమ, ఏవిఎస్ఒలు సాయి గిరిధర్, శివయ్య మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. తిరుమల ఘాట్‌లో ప్రమాదాల నియంత్రణకు తీసుకోనున్న చర్యలపై వివరించారు. సోమవారం మధ్యాహ్నం తిరుమల మొదటిఘాట్‌లో కర్ణాటక రాష్ట్రం ముళబాగల్ శ్రీనివాసపురంకు చెందిన 13మంది భక్తుల టెంపోవాహనం అదుపు తప్పడం, ఇద్దరికి బలమైన గాయాలవడంతో ప్రమాదాలపై సంచలనం రేకెత్తించింది. దేవుని దయతో పెద్దప్రమాదం జరగనప్పటికీ వరుసగా మొదటి ఘాట్‌లో ప్రమాదాలు జరుగుతుండటంతో భక్తుల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం "వార్త" దినపత్రికలో "నియంత్రణ లేని వేగం-మలుపుల్లో అవగాహనలేక ప్రమాదాలు, తిరుమల మొదటి ఘాట్‌లో అదుపుతప్పుతున్న వాహనాలు"ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి తీవ్రంగా స్పందించారు. వెంటనే ఘాట్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి వస్తున్న యాత్రికులు తమతమ సొంతవాహనాల్లో రావడం, కొందరు ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడి తిరుమలకు వస్తున్నారు. ఈ డ్రైవర్లందరికీ తిరుమల ఘాట్‌లో వాహనాలను ఎలా నడపాలి, ఎంత వేగంతో వెళ్లాలి అనే విషయాలపై అవగాహన లేదు. పైగా కొందరు వాహనాల డ్రైవర్లు తమ ఇష్టారాజ్యంగా వాహనాలను నడుపుతున్నారు. ఇప్పుడు వరుస ప్రమాదాలతో టిటిడి అధికారులేగాక పోలీసుఅధికారులు కూడా ఒకింత అసహనం చెందుతున్నారు. దీనిపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్త పత్రికలో కథనంపై మంగళవారం ఉదయం తిరుమలలో పోలీసు, విజిలెన్స్,రవాణా విభాగం అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించి అలిపిరి తనిఖీ కేంద్రంలో, తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద డ్రైవర్ లైసెన్స్, వాహనం కండిషన్ తదితరాలు తనిఖీ చేసిన తరువాత ఘాట్‌లో వాహనాలను అనుమతించేలా చూడనున్నారు.
వాహనాలను నడిపే సమయంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్, వేగంగా నడపడం, లోయలను వీక్షిస్తూ నడపడం వంటివి జరుగుతున్నాయి. మొదటి ఘాట్‌లో మోకాలిపర్వతం దాటిన తరువాత వరుసగా ఆకస్మిక తనిఖీలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎక్కడైనా, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలను నడిపినట్లు గుర్తిస్తే ఆ వాహనాలను ఎప్పటికీ తిరుమలకు నో ఎంట్రీ చేయాలని నిర్ణయించారు. ఇవన్నీ కఠినంగా అమలు చేస్తే తిరుమల ఘాట్‌లో ప్రమాదాలు జరగకుండా చూసే అవకాశం కలుగుతుంది.
మొత్తంమీద "వార్త"కథనంతో తిరుమల ఘాట్ రోడ్లపై ప్రమాదరహిత ప్రయాణం జరిగేలా చూడటం అభినందనీయం.



# గరుడవాహనంపై గోవిందరాజులు

**తిరుపతి,మే 30 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని గోవిందరాజస్వామి ఆలయంలో అత్యంత వేడుకగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళవారం రాత్రి గోవిందరాజులు గరుడుని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. 108 దివ్యదేశాలలో గరుడ సేవకు ఎంతో ప్రాధాన్యత ఉంది. తనను శరణుజొచ్చిన భక్తులకు తానున్నానంటూ గరుడునిపై రావడం ముక్తిదాయకం. రాత్రి వేడుకగా గోవింద నామస్మరణలతో గోవిందాజుని గరుడసేవ జరిగింది. మంగళవారం ఉదయం స్వామివారి వాహనసేవలో భాగంగా మోహినీ అవతారంలో స్వామివారు ఆకర్షిభరితుడూగా భక్తులను కటాక్షించారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తుల గోవిందనామస్మరణలతో కర్పూరనీరాజనం పట్టారు. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు,కోలాటాలతో, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది.

# సిఎం జగన్ పాలనపట్ల ప్రజలు సంతృప్తి

## ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో రాజీ పడలేదు

## నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సిఎంకు అభినందనలు

## వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి బొకేతో అభినందనలు తెలియజేసిన వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, శిద్ధా వీరవెంకట సుధీర్‌బాబు

**ఒంగోలు, మే30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేర్కొన్నారు.. ప్రజలకు సంక్షేమ పాలన అందించటంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడలేదని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు.. ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూశారని, సిఎం పాలన పట్ల ప్రజలు పూర్తిసంతృప్తితో ఉన్నారని శిద్ధా పేర్కొన్నారు. సిఎంగా నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. 2019 ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను దాదాపుగా నాలుగేళ్ల పాలనాకాలంలో అమలు చేసిన జగన్ మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు.. ప్రజలకు ఇచ్చిన మాటను కచ్చితంగా అమలు చేస్తున్న సాహసం ఈ దేశంలో సిఎం జగన్ ఒక్కరికి మాత్రమే ఉందని పేర్కొన్నారు.. 17మంది ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని, వారిలో కొందరు అట్టడుగు వర్గంలో ఉన్నవారుకూడ ఉన్నారని శిద్దా తెలిపారు. ఇంకా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆ పదవులు కూడ ఇచ్చారన్నారు. నాడు ప్రజలు జగన్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని ఆయన నిలబెట్టుకున్నారని చెప్పారు.. పాదయాత్రలో వచ్చిన సమస్యలన్నీ విని మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు.. పరిపాలనను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లటం, రైతు లకు అవసరమైన పథకాలను పొలంగట్టుదాకా తీసుకెళ్లిన ఘనం సిఎం జగన్‌దే అన్నారు.. మాటలు చెప్పి కాలం గడిపే చంద్రబాబు లాంటి మనిషి జగన్ కాదని, ఆయన చేతల మనిషని కొనియాడారు.. ఎన్నడూ, ఎవరూ ఆలోచన చేయని విధంగా సిఎం జగన్ సంక్షేమ పథకాలను అందిస్తూ, సంక్షేమ పథకాల లబ్ది ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా, నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అన్నారు. అన్నివర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ ప్రజారంజక పాలనను అందిస్తున్నారని అన్నారు..సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం, దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. జగన్ సిఎంగా 4 సంవత్సరాల కాలంలో ఎన్నో అవాంతరాలను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, ప్రజలకు సంక్షేమపాలన అందించటంలో రాజీ పడలేదన్నారు.. అన్నివర్గాలవారికి న్యాయంచేస్తూ ఇచ్చిన మ్యానిఫెస్టోని తూచాతప్పకుండా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌మెహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు.

# జూన్ 7న మహారాష్ట్రలో శ్రీవారి ఆలయానికి భూమిపూజ

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి సేవలు, కైంకర్యాలను మహారాష్ట్ర ముంబైలోని భక్తులకు మరింత చేరువచేయడానికి వీలుగా అక్కడ ఆలయాన్ని నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు 10 ఎకరాల స్థలాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి కేటాయించడం, 70కోట్ల రూపాయల అంచనాతో నిర్మించనున్న దేవదేవుని ఆలయానికి రేమాండ్స్ సంస్థ అదినేత సింఘానియా ముందుకు రావడం విదితమే.గతంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేయాలని నిర్ణయించినా వాయిదాపడింది. ఎట్టకేలకు జూన్ 7వతేదీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ ముహూర్తం ఖరారుచేశారు. తాజాగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నీవీస్‌ను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ నిర్మాణ భూమిపూజకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుమల స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మహారాష్ట్ర నవీముంబైలోని ఉల్వేనోడ్ సెక్టార్ 12లో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. టిటిడికి మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలం సుమారు 500కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించి మహారాష్ట్ర ప్రాంత భక్తులకు వేంకటేశ్వరస్వామివారి సేవలను మరింత చేరువచేయనున్నారు.

# సుబ్రమణ్య స్వామికి విశేషాభిషేకాలు

## విశేషాలంకారాలు, అభిషేకాలు, తన్మయత్వంలో భక్తులు



షణ్ముఖ స్వామికి ప్రత్యేక అలంకారాలు

సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిటలాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**
శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు.
ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.తేరువీధిలోని ఆలయంలో పూజలను పూజారులు ప్రసాద్, మురళిలు చక్కగా నిర్వహిస్తున్నారు.



# త్రిసూర్‌లోని వైద్యరత్న ఆయుర్వేద సంస్థల సేవల పరిశీలన

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా తిరుపతిలో నడుపబడుతున్న ఎస్వీ ఆయుర్వేద వైద్యకళాశాల, ఆస్పత్రి, ఫార్మశీలకు సంబంధించి మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుగా టిటిడి అధికారుల బృందం కేరళ రాష్ట్రం త్రిసూర్‌లోని వైద్యరత్న ఆయుర్వేద సంస్థలలో అందించే సేవలను పరిశీలించారు.కేరళలో ఆయుర్వేద ఆస్పత్రులు, ఫార్మశీల సందర్శన, సేవల తీరు, రోగులకు అందించే ఆయుర్వేద వైద్యం తదితర వాటిని పరిశీలించనున్నారు. ఈ మేరకు మంగళవారం టిటిడి తిరుపతి జెఇఒ సదాభార్గవి, సిఎఒ శేషశైలేంద్ర, ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్‌తో కలిసి సందర్శిస్తున్నారు. ఆస్పత్రి వైద్యసేవల వివరాలు తెలుసుకున్నారు.

# రెండోఘాట్‌లో కొండను ఢీకొన్న కారు

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో రెండవ మలుపువద్ద మంగళవారం రాత్రి యాత్రికుల కారు అదుపుతప్పి కొండను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారునడుపుతున్న భక్తుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. తెలంగాణాకు చెందిన నలుగురు భక్తులు మంగళవారం రాత్రి తిరుమలకు వస్తుండగా రెండోఘాట్‌లో అదుపుతప్పి కొండగోడను ఢీకొంది. ఈ సంఘటనలో కారు ముందుభాగం ధ్వంసమైంది. ప్రమాదం జరిగిన వెంటనే విజిలెన్స్, రోడ్డు క్లియరెన్స్ పార్టీ సిబ్బందిచేరుకుని కారును తిరుపతికి తరలించారు.

# మళ్లీ రాష్ట్రానికి సిఎంగా జగనన్ననే ఎన్నుకుంటారు



వైఎస్సార్సీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సంబరాల్లో మెరుగ నాగార్జున,సజ్జల, ఉమ్మారెడ్డి,లేళ్ల తదితరులు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకుంది. దీంతో వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా సంబరాలునిర్వహించాయి.అన్నదానాలు,రక్తదానాలు చేసాయి. ఈ క్రమంలోనే వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అత్యంత వైభవంగా పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయనతో పాటుగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీకేక్‌ను మంత్రి మెరుగ నాగార్జున, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు,ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నవరత్నాలు కమిటీ వైఎస్ చైర్మన్ నారాయణమూర్తి తదితరులుకోసారు. ఈసందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలు వారికి న్యాయం చేస్తూ, ఇచ్చిన మేనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టోని అమలు చేయలేక చివరికి దాన్ని కనపడకుండా చేసారని విమర్శించారు.జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రాన్ని ప్రజలను దోచుకున్నారన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నా అడ్డుకుంటున్నా రన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీ,ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేసిన మనిషి చంద్రబాబు అన్నారు.ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ నాలుగేళ్లలో ఏం అభివృద్ధి చేసారో,ఎంత సంక్షేమం అందించారో లబ్దిపొందిన ప్రతి కుటుంబానికి తెలుసునన్నారు, వైఎస్సార్ పార్టీ కార్యకర్తలంతా జగన్ కుటుంబ సభ్యులు అన్నారు. చరిత్ర మనకి ఒక అవకాశం ఇచ్చిందన్నారు. మనం జనానికి ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నందునే మనం జనం ధైర్యంగా జనంలోకి వెళ్లగలుగుతుందన్నారు.చంద్రబాబు పొత్తులతో పాచికలు వేస్తుందన్నారు. ఎపి ప్రజలేకాదు, వైఎస్సార్సీ కార్యకర్తలుకూడా అప్రమత్తంగా ఉండాలినసమయం ఇదన్నారు. ఉమ్మారెడ్డి మాట్లాడుతూ మాటలు చెప్పి కాలం గడిపే నేత జగన్ కాదన్నారు.అందుకే ఆయన నాలుగేళ్ళలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారన్నారు.ప్రజలు మళ్లీ, మళ్లీ సీఎంగా జగన్నే ఎన్నుకుంటారన్నారు.రైతులకు అవసరమైన పథకాలను పొలం గట్టు వరకు తీసుకుని వెళ్ళిన ఘనత జగన్‌దన్నారు.చంద్రబాబు బూటకపు వాగ్దానాలను ప్రజలు నమ్మరన్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోను మంత్రులు, ఎంఎల్ఏలు, స్థానిక సంస్థల నేతల ఆధ్వర్యంలో సీఎం జగన్ పాలన నాలుగేళ్లు ముగిసినందుకు భారీ స్థాయిలో ఉత్సవాలను,వేడుకలు నిర్వహిం చారు.పలు ప్రాంతాల్లో జగన్ చిత్రపటానికి పాలాభిషేకరం చేసారు.

# మోసపూరిత హామీలు ఇవ్వడం చంద్రబాబు నైజం?

## ఎమ్మెల్యే శంబంగి

## చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ



మంగళవారం బొబ్బిలిలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బొబ్బిలి, మే30 (ప్రభాత వార్త) :**మోసపూరిత హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయాలని టిడిపి ప్రయత్నిస్తుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతిలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం బొబ్బిలి నియోజకవర్గ వైఎస్ఆర్సీ శ్రేణులతో కలిస పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలను కూడా అమలు చేయకుండా మరోసారి ప్రజలను మోసం చేయాలనే దృక్పథంతో మహానాడులో మోసపూరిత మేనిఫెస్టోను విడుదల చేశారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే సమాధి పూడ్చడానికి ఉపయోగపడుతుందని మాట్లాడడం చంద్రబాబు అహంకారానికి నిదర్శనమన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే 2024ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్సిపాలిటీ/మండలాలు చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జేసిఎస్ కన్వీనర్లు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తిరుపతి-కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ బెలగాం వరకే..

**గుంతకల్లు రైల్వే, మే 30 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు అయిన తిరుపతి, కొల్లాపూర్‌ల మధ్య తిరిగే హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బెలగావి-కొల్హాపూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని ఉగర్ ఖుర్ద్-విజయనగర్‌ల మధ్య 18.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే ప్రీ-నాన్ ఇంటర్ లాకింగ్, ఇంటర్ లాకింగ్‌సాంకేతిక పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరుపతి నుంచి కొల్హాపూర్ వెళ్లే నెంబర్ 17415 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 05 వరకు, అలాగే కొల్హాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17416 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 06 వరకు ఇరువైపులా తొమ్మిదేసి రోజులచొప్పున బెలగాని-కొల్హాపూర్-బెలగావిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.దీంతో తిరుపతి-కొల్హాపూర్-తిరుపతిలమధ్య తిరిగే హరిప్రియ ఎక్స్‌ప్రెస్ జూన్ 6 వరకు తిరుపతి-బెలగాంల మధ్య మాత్రమే తిరుగుతుంది.

వార్త

ప్రార్థనకు ముఖ్యమైంది హృదయం కాని, కంఠం కాదు.

-షేక్స్పియర

-గాంధీజీ

# ప్రజారోగ్యాన్ని పీల్చేస్తున్న పొగాకు!


'రో జామొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముళ్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభించినప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికారవికాసాలు ఆయావ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రజాసంక్షేమం కోసం అభ్యున్నతి కోసం ప్రభుత్వంచేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి మరెంతో ఊరట చేకూర్చవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయినవారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధక బాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగప్రదేశాల్లో పొగ తాగడాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం సమగ్ర అధ్యయనం అనంతరమే చేశారా? అనే అనుమానాలు కలుగకతప్పదు. దాదాపు రెండున్నర దశాబ్దాలు దాటినా నేటికీ ఆ చట్టం అమలు కావడంలేదు. అమలయ్యే అవకాశాలు కనుచూపు మేర కన్పించడంలేదు. కానీ ఈధూమపానం ప్రజారోగ్యంపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతున్నదో, ఎన్నికోట్ల మంది రకరకాల వ్యాధుల బారినపడుతున్నారో, మరెందరు అసువులు బాస్తున్నారో. ధూమపానం, మద్యపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ, ఆదాయవనరుగా మలచుకుంటున్న పాలకులు ధూమపాన నియంత్రణ చర్యలకు శ్రీకారం చుట్టడంకొంతలో కొంత మేలని చెప్పొచ్చు. కానీ ప్రభుత్వం చేసిన చట్టాలు ఆచరణకు నోచుకోవడం లేదు. చుట్టా, బీడీ, సిగరెట్, హుక్కా, రూపురేఖవిలాసాల్లో వేరుగా కన్పించవచ్చునేమోకానీ అన్నింటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానంలోకి ఎగబాకిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. భారత్‌లో సగటున రోజూ ఐదువేల మందికిపైగా కొత్తగా ఈవ్యసనానికి బానిసలవుతున్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికి పైగా ధూమపానంలో మునిగి తేలుతుంటే భారతదేశంలో ఇరవైకోట్ల మంది పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. పొగ తాగేవారే కాదు వారు పీల్చివదిలిన పొగతో వారి చుట్టూ ఉన్న వారికి కూడా ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పొగాకు ఉత్పత్తులను నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2003లోనే చర్యలు ప్రారంభించాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా పొగాకు ఉత్పత్తుల ప్రకటనలకు ఫుల్‌స్టాప్ పెట్టించారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా విషవాయువులున్నాయని ఏనాడో గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి. ముఖ్యంగా కేన్సర్ విజృంభణకు పొగాకు కూడా ఒక కారణమనేది వెలుగుచూసింది. దేశవ్యాప్తంగా కేన్సర్ కేసుల్లో మూడోవంతు పొగాకువల్లనే వ్యాపిస్తున్నాయని వైద్య ఆరోగ్య నిపుణులే అంగీకరిస్తున్నారు. భారత్‌లో కేన్సర్ మరణాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. 2020లోదాదాపు పద్నాలుగు లక్షల కేన్సర్ రోగులు నమోదు అయితే 2021 నాటికి పద్నాలుగు లక్షల ముప్ఫైవేలకుపైగా చేరుకున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే 2026 నాటికి యేడాదికి ఇరవై లక్షల మంది కేన్సర్ వ్యాధినపడే అవకాశాలున్నాయని భారతీయ వైద్య పరిశోధనా మండలి అంచనా వేస్తున్నది. కేన్సర్ ఒక్కటే కాదు ఊపిరితిత్తులు, హృద్రోగాల్లాంటి ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్రబిందువు అని వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది. పొగాకును పారద్రోలేందుకు పాలకులు కొంతశ్రద్ధ చూపుతున్నా కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్నవారి గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. బీడీకట్టల మీద భయంకొల్పే పుర్రెబొమ్మ, శవంబొమ్మ ముద్రించాలని ఇరవైఏళ్ల క్రితమే ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకివచ్చారు. వాస్తవంగా బీడీ పరిశ్రమలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నది. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిపుత్రుల కుటుంబాలకు బీడీ ఆకుసేకరణ ప్రధాన ఆదాయవనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొకకుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగం తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమైఆనాడు ఎదురుతిరగడంతో దీనికి రాజకీయ ఒత్తిడులు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చేసిన చట్టంలో ఎన్నో లోసుగులున్నాయి. అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగంలేదు. అసలు ఒక వ్యవస్థే లేదని చెప్పొచ్చు. మరొకపక్క లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండాచూడాల్సిన బాధ్యత పాలకులపైఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ అమలు చేయలేని, ఆచరణసాధ్యం కానీ చట్టాలు చేస్తే పాలకులు నవ్వులపాలుకాక తప్పదు. పొగాకు విషకోరలనుంచి దేశ ప్రజలను విముక్తి చేసేందుకు జాతీయస్థాయిలో సమగ్ర వ్యూహాన్ని రూపొందించాలి. పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి.

> శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.



కన్ఫూషియస్

> మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

# విలువలతో కూడిన విద్య అవసరం!

**విద్య ప్రధాన లక్ష్యం విలువలను పెంపొందించడమే. దేశంలో అక్షరాస్యతను పెంచారు బాగానే ఉంది. కానీ విద్య విలువలు నేర్పించగలుగుతున్నారా? తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రేమకు బదులుగా మితిమీరిన మోహం పెంచుకొని మా పిల్లలకు కష్టం నేర్పించకండి. విలువలు నేర్పించకండి. వాళ్లు బాధపడితే మేము తట్టుకోలేం అని అంటున్నారు. మా పిల్లలకు మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలని ఉపాధ్యాయులను అడుగుతున్నారు. ఉపాధ్యాయుడు బెత్తం పట్టుకున్న దశాబ్దం ఉపాధ్యాయుడు బెత్తం వదిలివేసిన దశాబ్దం గమనించండి. విద్యార్థులలో విలువలు తగ్గిపోయాయి. నేడు విలువల కోసం గురువు చేతిలో దెబ్బలు తినని విద్యార్థులు రేపు విలువలను పాటించకుండా పోలీసులతో లాఠీ దెబ్బలు తినేపరిస్థితి ఎదురుకావొచ్చు.**

వి.వి.రమణ

అమెరికా జాతీయ స్వభావం వ్యాపారం, ధనార్జన. ఆంగ్లేయుల స్వభావం రాజకీయం, ఫ్రాన్స్ స్వభావం సౌందర్యోపాసన, జర్మనీ స్వభావం రాజ్యకాంక్ష. ఇదే కోవలో భారత స్వభావం ఆధ్యాత్మికత. అందుకనే మన విద్య విలువలతో కూడి ఉంటుంది. ఒక దేశం ఎంత పెద్దదైనా, ఎంత ధనం ఉన్నా, ఎంతమంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ఉన్నా వారిలో విలువలు లోపిస్తే సభ్యసమాజంగా పరిగణించబడదు. ప్రపంచంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయం అయిన తక్షశిల మన అఖండ భారతదేశంలోనే ఉండేది. ఇక్కడ ఎంతో మంది ఇతర దేశాల నుండి సైతం వచ్చి మన గురువుల దగ్గర విలువలతో కూడిన విద్యను అభ్యసించారు. మరి నేడు మన గురువులు మన భావితరాల వారికి విలువలతో కూడిన విద్యను బోధించడానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారా, వాటిని ఆచరణతో నేర్పించగలిగేవారేవరు? విలువలతో కూడిన విద్యను విద్యార్థులు, భావితరాల వారు నేర్చుకోలేకపోతే రాబోవు సమాజం అతిపెద్ద ఉపద్రవాన్ని ఎదుర్కొంటుందని ఎంతమంది మేధావులు గ్రహిస్తున్నారు. నేడు సమాజంలో కుటుంబ విలువలు, సామాజిక విలువలు, రాజకీయ విలువలు, మీడియా విలువలు, విద్య విలువలు ఇలా అన్ని రకాల విలువలు పతనం చెందుతూ ఉన్నాయి. వాటిని వ్యక్తి గమనించి మార్పు చెందుతున్నాడు. వ్యక్తి నుండి ప్రారంభమయ్యే మార్పు అతని ఆలోచనల నుండే ప్రారంభమవుతుంది. ఆలోచన ఆచరణగా మారుతుంది. ఆచరణ అలవాటుగా, స్వభావంగా, ఆ స్వభావమే వ్యక్తి వ్యక్తిత్వం అవుతుంది. విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని బోధించడానికి గురువులు మార్గదర్శకులుగా ఉంటారు. ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే గురువులు బోధన ద్వారా విద్యార్థి లేదా వ్యక్తిలో కొంతవరకు మాత్రమే విలువలు పెంపొందించగలరు. అదే ఆచరణ ద్వారా పూర్తిస్థాయిలో విద్యార్థి లేదా వ్యక్తుల్లో విలువలను పెంపొందించవచ్చు. సామాజిక విలువలను గమనించినట్లయితే ఒక సమాజం ఆమోదించిన అంగీకరించిన, ఆదర్శాలు, నియమాలు, ప్రవర్తనలనే సామాజిక విలువలు అంటారు. మంచి విలువలు గల వ్యక్తుల వలనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది. దేశం అభివృద్ధి 'విలువలతో' ముడిపడి ఉన్నది. మంచి విలువలు గల వ్యక్తులే దేశ ఆర్థిక అభివృద్ధికి ఆధారం. అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర ఇదే తెలియచేస్తుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సర్వనాశనమైన జర్మనీ, జపాన్లు రెండు దశాబ్దాలలోనే మళ్లీ శక్తివంతమైన దేశాలుగా అభివృద్ధి చెందాయి. ఇది ఎలా సాధ్యంఅంటే కేవలం సామాజిక విలువలను బాధ్యతగా పాటించడం ద్వారా మాత్రమే సాధ్యమైంది. ఈ సామాజిక విలువల బోధన పూర్తిస్థాయిలో క్లాస్‌రూమ్‌లో బోధించే ఉపాధ్యాయుడే అయినప్పటికీ సమాజంలో ఉన్నత పదవులలో ఉన్నవారు 'విలువలను ఆచరణ ద్వారా' సమాజంలో ఉన్న వ్యక్తులకు నేర్పించాలి. పట్టణ లేదా మండలస్థాయి సమాజంలో పదవులలో ఉన్నవారిని మిగిలిన వ్యక్తులు అనుకరిస్తుంటారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న ప్రదేశంలో ఆ సమాజంలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి కారును రోడ్డు మధ్యలో ఆపి తన హోదాను ప్రతిరోజూ ప్రదర్శిస్తుంటే ట్రాఫిక్‌ని నియంత్రిస్తున్నచిన్న ఉద్యోగి భయంతో ఆ పదవిలో ఉన్న వ్యక్తిని ఏమీ అనలేనిస్థితిలో ఉండిపోతే, అది గమనిస్తున్న వ్యక్తులకు సామాజిక విలువల బాధ్యతను ఏవిధంగా నేర్పించినట్లు అవుతుంది. ఆ హోదాలో ఉన్న వ్యక్తి సామాజిక విలువలు నేర్పే గురువు అవ్వలేదు కదా. ఆ హోదాలో ఉన్న వ్యక్తి ట్రాఫిక్ రూల్స్‌ని పాటించి తన కారును పార్కింగ్ ప్లేస్‌లో ఉంచినట్లయితే అతన్ని గమనిస్తున్న వ్యక్తులకు ఆ ప్రాంతం వారికి సామాజిక విలువలు నేర్పించే గురువు ఆ



హోదాలో ఉన్న వ్యక్తే అవుతాడు కదా. ఇది విలువలతో కూడిన బాధ్యత. నేడు సమాజంలో చాలామంది గురువులు కాలేకపోతున్నారు. వీరిని దారిలో పెట్టవలసిన బాధ్యత ఆ హోదా ఇచ్చిన వారిదే. దేశంలో అన్ని రంగాలలో విలువల పతనాన్ని గమనిస్తున్నాం. ఎడ్యుకేషన్ విధానాలలో కూడా విలువలు తగ్గిపోతున్నాయి. ర్యాంకుల కోసమే విద్యను ప్రోత్సహిస్తున్నారు. మార్కుల కోసమే చదివిస్తున్నారు. తల్లిదండ్రులకు విద్య విలువలు అర్థమవ్వడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి కంటే నేడు మనదేశంలో అక్షరాస్యత రేటు పెరిగింది. ప్రస్తుతం 70 శాతం కంటే ఎక్కువే. అయినప్పటికీ అవినీతి కూడా పెరిగింది. విద్యావంతులు అక్షరాస్యత రేటు పెరిగితే అవినీతి తగ్గాలి కదా. మరి ఎందుకు పెరిగింది. విలువలతో కూడిన విద్య లేనందునే. విద్య ప్రధాన లక్ష్యం విలువలను పెంపొందించడమే. దేశంలో అక్షరాస్యతను పెంచారు బాగానే ఉంది. కానీ విద్య విలువలు నేర్పించగలుగుతున్నారా? తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రేమకు బదులుగా మితిమీరిన మోహం పెంచుకొని మా పిల్లలకు కష్టం నేర్పించకండి. విలువలు నేర్పించకండి. వాళ్లు బాధపడితే మేము తట్టుకోలేం అని అంటున్నారు. మా పిల్లలకు మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలని ఉపాధ్యాయులను అడుగుతున్నారు. ఉపాధ్యాయుడు బెత్తం పట్టుకున్న దశాబ్దం ఉపాధ్యాయుడు బెత్తం వదిలివేసిన దశాబ్దం గమనించండి. విద్యార్థులలో విలువలు తగ్గిపోయాయి. నేడు విలువల కోసం గురువు చేతిలో దెబ్బలు తినని విద్యార్థులు రేపు విలువలను పాటించకుండా పోలీసులతో లాఠీ దెబ్బలు తినేపరిస్థితి ఎదురుకావొచ్చు. అందుకనే మా పిల్లలకు విలువలు నేర్పించండి అని గురువులను అడగండి. తరువాత చదువు దానంతట అదే వస్తుంది. రాజకీయ రంగంలో విలువలను మనం గమనించినట్లయితే ప్రజాసేవకు రాజకీయరంగం ఒక మార్గం. విలువలతో కూడిన రాజకీయం ఉండాలి అని గాంధీజీ ప్రబోధించారు. ఇప్పటి కంటే గతంలో నిస్వార్థపరులైన రాజకీయ నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండేది. స్వార్థం కోసం పార్టీలు మారే వారి సంఖ్య తక్కువగా ఉండేది. ప్రభుత్వ నేతలు విలువలు గలవారైతే మంచి జరుగుతుంది. రాజకీయంలో రావాలని వాటిలో విలువలు పెంచాలని డాక్టర్ అబ్దుల్ కలాం భావించేవారు. రాష్ట్రపతి పదవికి ఆయన ఎంత వన్నె తెచ్చారో మనమందరం చూశాం. రాజకీయాల విలువలను ఆచరణ ద్వారా భావితరాల వారికి నేర్పిన వారిలో ఆయన కూడా ఒక గురువే. 'నీవు ఒక వ్యక్తిని మార్చు చేయదలుచుకుంటే అతనికి ఉపన్యాసాలు ఇవ్వకు. అతనితో కలిసి పనిచేయి అన్నారు స్వామి వివేకానంద. ఇది కదా నిజమైన రాజకీయ విలువ. క్లాస్‌రూమ్‌లో గురువులు బోధించే రాజకీయ విలువలకు బయట కనపడే రాజకీయ విధానాలకు పొంతనే లేదు. సిద్ధాంతం పరంగా ఒక పార్టీ మరొక పార్టీపై విమర్శించుకోవడం సహజం. కానీ నేడు సిద్ధాంతంపరంగా విమర్శలు చేసుకోకుండా పూర్తిస్థాయిలో వ్యక్తిగత ద్వేషాలతో విమర్శలకు దిగుతున్నారు. వీటిని భావితరాల విద్యార్థులు గమనిస్తున్నారని అనుకోవడం లేదు. భావితరాల వారు వీళ్లను అనుకరిస్తారని రాజకీయ విలువలు పతనం అవుతున్నాయని పార్టీవాళ్లు గమనించాలి. మీడియాను అడ్డుపెట్టుకొని హెచ్చరికలు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు పగ తీర్చుకోవడం కోసమే అధికారం కోసం పోటీపడుతున్నట్లుగా మీడియా ముందు మాట్లాడుతున్నారు. పార్టీ నాయకుల దృష్టిలోకి పడేందుకు ఆ పార్టీ అభ్యర్థులు ఎదుటి పార్టీ అభ్యర్థులకు వ్యక్తిగత ద్వేషాలతో కూడిన విమర్శకు దిగుతున్నారు. అన్ని రంగాల్లో విలువలను ఆచరణాత్మకంగా చేసి భావితరాల వారికి గురువుగా మారాలి. విలువలతో కూడిన మీడియాను మనం చూసినట్లయితే సాంకేతికత పెరిగిన ఈ కాలంలో మీడియా అత్యంత శక్తివంతంగా సమాజాన్ని ప్రభావితం చేసే సాధనం. ఇక్కడ సమాజంలో విలువలను పాటిస్తూ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిస్వార్థంగా వ్యవహరించి ఆచరణాత్మక విలువలను ప్రజలకు అందించాలి. స్వీయనియంత్రణ పాటిస్తూ ప్రజాప్రయోజనం, దేశ ప్రయోజనం కోసం పాటుపడాలి. విలువల గురించి సుప్రీంకోర్టు 2002లో వ్యక్తులు ఉన్నతులు కావాలంటే విలువల బోధన అవసరమని చెప్పింది. మనదేశంలో పుట్టినంతమంది మహానుభావులు మరేదేశంలో కూడా పుట్టలేదు. అయినా విలువలను ఆచరణలో ప్రస్తుత కాలంలో చూపించలేకపోతున్నారు. ●

# కార్మిక చట్టాల మార్పిడితో లాభమేనా?

ఆళవందార్ వేణు మాధవ్

ప్రపంచంలోని అతిపెద్ద పారిశ్రామికవేత్తలు భారతదేశంలో మరింతగా వ్యాపారాభివృద్ధి కొరకు కార్మిక చట్టాలను మార్చాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సంవత్సరంలో పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల హక్కులకు సంబంధించిన 44 చట్టాలను కలిపి కేవలం నాలుగు చట్టాలను లేబర్ కోడ్‌లుగా మారుస్తామని ప్రకటించింది. నాలుగు ప్రతిపాదిత కోడ్‌లు ఒకటి పారిశ్రామిక సంబంధాలకు సంబంధించినవి. రెండు వేతనాలు, మూడు సామాజిక భద్రత, నాలుగు, భద్రత ఆరోగ్యం, పని పరిస్థితులు సరళీకృతం చేయడం అంటే కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికేందుకే అని ప్రజలు గ్రహించాలి. ఈ చట్టాల మార్పిడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు గళం పెంచి కేంద్ర కార్మిక కోడ్‌ల అమలును అడ్డుకున్నారు. బిజెపికి అనుబంధంగా ఉన్న ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ కూడా ప్రతిపాదిత కోడ్‌లను వ్యతిరేకించింది. అయితే చివరకు కొవిడ్ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికవివాదాలు, వృత్తిపరమైన భద్రత, సామాజిక భద్రతపై లేబర్ కోడ్‌లు అనే మూడు చట్టాలను 2020 సెప్టెంబర్ 22న లోక్‌సభలో 23 సెప్టెంబరు 2020న రాజ్యసభ ఆమోదించింది. ఈప్రతిపాదిత చట్టాలకు వ్యతిరేకంగా చాలా సంవత్సరాల క్రితం నుండి దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తున్న కోట్లాది మంది కార్మికుల గొంతులను ఎటువంటి చర్చ లేకుండా పట్టించుకోకుండా ఆమోదించారు. వేతనాలపై లేబర్ కోడ్ 2019లో అమల్లోకి వచ్చింది. అయినప్పటికీ కేంద్ర కార్మికసంఘాల నాయకత్వంలో అనేక ప్రదర్శనలు, ప్రభుత్వరంగ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల నిరసనల వలన కేంద్ర సర్కార్ ఈ విషయంలో నెమ్మదిగా అడుగు వేయవలసి వచ్చింది. కానీ పెట్టుబడిదారీ వర్గం ఇతర వ్యూహాలను ఉపయోగించి నాలుగు లేబర్ కోడ్‌ల తరహాలో చట్టాలు, నియ



మాలను రూపొందించడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చింది. కార్మిక చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అంశం. 13 డిసెంబరు 2022 నాటికి, 31రాష్ట్రాలు వేతనాలపై కోడ్ కింద, 28రాష్ట్రాలు పారిశ్రామిక సంబంధాలకోడ్ కింద 28 రాష్ట్రాలు సామాజిక భద్రతపై కోడ్ కింద, 26రాష్ట్రాలు వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ కింద ముసాయిదా నిబంధనలను ముందే ప్రచురించాయి. సహజంగానే బిజెపి మాత్రమే కాదు. మనదేశంలోని అనేక ఇతర ప్రధాన రాజకీయ పార్టీలు బడా పెట్టుబడిదారుల ఆదేశానుసారం ప్రవర్తించాయి. పెట్టుబడిదారీ సంఘాలు, ఒకదాని తర్వాత ఒకటి, అలాగే అనేక భారతీయ, విదేశీ కంపెనీల అధినేతలు కూడా ఈ సవరణలను అభినందించారు. ఉదాహరణకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు పని గంటలకు సంబంధించిన నిబంధనలను ప్రశంసించారు. దీనివలన ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను పీక్ పీరియడ్స్‌లో ఎక్కువ ఓవర్‌టైమ్‌లో ఉంచడానికి వీలు కల్పిస్తుంది. వాస్తవానికి వారు ఓవర్ టైం వేతనాలు, కార్మిక ఒప్పందాలు రద్దు చేయబడవచ్చు. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను సప్లయ్ చైన్ బేస్‌గా ఏర్పాటు చేయాలని భారత, విదేశీ పెట్టుబడిదారులు కోరుకుంటున్నారు. చైనాలో ఉత్పాదక స్థావరాలు కలిగి ఉన్న చాలా కంపెనీలు భారతదేశంలో తమ సొంతంగా లేదా టాటా, అంబానీ, అదానీ, బిర్లా మొదలైన భారతీయ బడాపెట్టుబడిదారుల సహకారంతో తయారీ సౌకర్యాలను స్థాపించడానికి ఆసక్తిగా ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో తమిళనాడు భారతీయ, విదేశీ ప్రధాన ఉత్పాదక సంస్థల కేంద్రంగా ఉద్భవించింది. ఇది ప్రపంచ గుత్తాధిపత్యసంస్థల నుండి బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించింది. వీటిలో చాలా కంపెనీలు అటువంటి సవరణ కోసం గట్టిగా లాబీయింగ్ చేసినట్లు సమాచారం. పనిగంటలు పెంచడం అనేది ఈ సవరణలో అతి ముఖ్యమైన, హానికరమైన నిబంధన. ఈ ముఖ్యమైన రాజకీయ సమస్యపై తమిళనాడు కార్మికులు చేసిన విజయవంతమైన ఐక్యపోరాటం చాలా ముఖ్యమైనది. రాజకీయ, కార్మిక సంఘాల విభేదాలను పక్కనపెట్టి శ్రామికవర్గ ఐక్యతను పటిష్టం చేసుకోవాలి. ●

# ప్రజారవాణా పెంచి రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి

టి.సాంబశివరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో వాహన తయారీ సంస్థలకు చౌకగా ఇచ్చే భూములు, నీరు, విద్యుత్ వంటి రాయితీలతో కార్లు, ట్రక్కుల వంటి తయారీ రంగంలో పురోగతి, మరోవైపు ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో అనూహ్య ఆర్థిక అభివృద్ధితోపాటు, చౌక వాహన రుణాలతో తోటి వారికి ఉందని పోటీగానో, లేదని గొప్పల కోసమో కార్లు కొనడం ఎక్కువైంది. వాహన రుణాలు, పెట్రోలు అలవెన్సులు వంటి రాయితీలతో ఉద్యోగుల్లో కూడా కొనుగోళ్లు పెరిగాయి. వీటివల్ల దేశంలో ఇంధన వాడకం భారీగా పెరుగుతుంటే వాయుకాలుష్యం కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. రోడ్డు ప్రమాదాల వలన యేటా లక్షల మంది ముఖ్యంగా యువత మరణించడం, అంతకంటే అధికంగా గాయపడటం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల్లో మనదేశం ప్రథమ స్థానానికి చేరబోతుంది. అంతేకాకుండా త్వరలో ట్రాఫిక్ సమస్యలను ప్రభుత్వ యంత్రాంగం నియంత్రించలేని స్థాయికి చేరుకుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజల ప్రతినిధులు, కోటీశ్వరులు కూడా పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా విధులకు సైతం సైకిల్స్ విరివిగా వాడుతూ ఉంటే ఇక్కడ మన ప్రజాప్రతినిధులు కబుర్లు చెప్పటమే కానీ కార్యాచరణ ఉండదు. ఒక మంత్రి బయటకు వెళ్లాలంటే వెనుక ఐదారు కార్లు వెళ్లాల్సి ఉంటుంది. ప్రజలేమో వేలంవెర్రిగా, అవసరం లేకపోయినా అప్పులు చేసి మరీ కార్లు కొని పార్కింగ్ లేని తమ ఇళ్ల ముందు, ఇరుకు సందుల్లో సైతం రోజుల తరబడి రోడ్లపైనే నిలిపి ఉంచడం వలన ఎప్పటికప్పుడు రోడ్లను విస్తరిస్తున్నా, ప్రధాన రోడ్లు కూడా ఇరుకుగా మారి ప్రజలు అవస్థలు పడుతూ ఉన్నారు. విమానాలు, కాన్వాయ్‌ల్లో తిరిగే మంత్రులకేమో ఆ ట్రాఫిక్ సమస్యలు తెలియదు. ఒకప్పుడు వీధికొక ద్విచక్ర వాహనం, పిమ్మట ఇంటికొకటి, ఆ పిమ్మట మనిషి కొకటి దశ పోయి ఇప్పుడు అమెరికా వలె ఇంటికొక కారు అనే స్థితి వచ్చేస్తుంది. ఇంట్లో ఎక్కువ మంది ఉంటే కార్ల సంఖ్య కూడా పెరుగుతుంది. అయితే అమెరికా జనాభా తక్కువ. విశాలమైన గృహాలు. ఇక్కడ అత్యధిక జనాభా మాత్రమే కాక సందుగొందులు, పార్కింగ్ లేని గృహాలే అత్యధికం. ఈ తీవ్ర సమస్యను ప్రభుత్వాలు గుర్తించి ఇకనైనా వ్యక్తిగత వాహన వినియోగం తగ్గడానికి ప్రభుత్వాలు వాహన రుణాలు నిలిపివేయాలి. అందు



వల్ల బ్యాంకుల వద్ద నగదు మిగిలిపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ రుణాలకు వెళ్లకుండా వడ్డీ ఎక్కువైనా, మన బ్యాంకుల నుండి తీసుకుంటే మన ప్రజలకే ఉపయోగపడుతుంది. నగరం, పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై రోజుల తరబడి కార్ల వంటి పెద్ద వాహనాలను నిలిపి ఉంచితే పార్కింగ్ ఫీజ్ విధించాలి. (సామాన్యులు వాడే సైకిళ్లపైన కూడా గతంలో మున్సిపాలిటీలు రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ ఫీజు వసూలు చేశాయి) ఇక మన ప్రభుత్వాలు బస్ ఛార్జీలను తరచూ పెంచుతూ ఉంటే కుటుంబాలతో కార్ల ప్రయాణం ఎక్కువైంది. కనుక లాభనష్టాల సంగతి పక్కన బెట్టి పర్యావరణ రక్షణకు, కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో వలె మనకి నామమాత్రపు బస్ ఛార్జీలతో ప్రజారవాణా పెంచితే వ్యక్తిగత కార్ల వాడకం, ట్రాఫిక్ రద్దీ కూడా తగ్గుతాయి. సంచి లాభం చిల్లి పూడ్చిందన్న సామెతలా మన విదేశీ మారక నిల్వల్లో అత్యధిక భాగం చమురు దిగుమతులకే ఖర్చుపోతుంది. కనుక ఇకనైనా ఇంధన పొదుపు కోసం ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలి. కాగితాలకే పరిమితమైపోతున్న గ్రామీణాభివృద్ధిపై దృష్టిసారించి అక్కడ లభ్యమయ్యే బయోగ్యాస్, గోబర్ గ్యాస్, చెరుకు నుండి తీసే ఇథనాల్ ఇంధనం వంటి స్వదేశీ ఉత్పత్తులను పెంచడం, గృహాలకు సౌర విద్యుత్ పరికరాలను చౌకగా అందించడం వంటి చర్యలతో విదేశీ చమురు దిగుమతులను తగ్గించాలి. కనీసం అన్ని మండల కేంద్రాల్లో విద్య, వైద్యం, వంటి కనీస అవసరాలను ఏర్పాటు చేస్తే పట్టణాలు, నగరాలకి నిత్య వాహన ప్రయాణాలు, కాలుష్యం తగ్గుతాయి. గ్రామాల్లో నివసించేవారికి కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తే వారు పట్టణాలకు వలస రాకుండా ఉంటారు. పులిని చూసి నక్కవాతలు పెట్టుకున్న విధంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీ సంపన్న అమెరికా దేశం కంటే గొప్పగా రోడ్లు నిర్మిస్తామని ఈ మధ్య ప్రకటిస్తూ భారీ హైవేలు, డిజిటల్ హైవేలు, ఫ్లైఓవర్లకి ఉదారంగా లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గాని అతిచౌక రవాణా వ్యవస్థలైన బ్రిటిష్ కాలం నాటి జల, రైలు, మార్గాలపై శీతకన్ను వేశారు. కనుక ఖర్చుతో కూడుకున్న ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు రవాణా కంటే చౌక, రవాణా సాధనాలైన జల, రైలు మార్గాల వృద్ధికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక ప్రభుత్వ రంగంలో కూడా వాహన, ఇంధన వినియోగం భారీగా పెరిగిపోతుంది. కనుక ముందు మన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసేవకులన్న సంగతి గుర్తుంచుకొని విఐపి కార్ల, కాన్వాయ్‌ల సంస్కృతి తగ్గించుకొని అభివృద్ధి చెందిన దేశాల్లో వలె సాధ్యమైనంత వరకు నిరాడంబరంగా, ఆదర్శంగా ఉంటూ ప్రజలకు మార్గదర్శకంగా నిలిస్తే ప్రజల్లో కూడా మార్పు వస్తుంది. ●

# ప్రజావాక్కు



## గురివిందలు!

చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా అనిమంత్రి బొత్స సత్యనారాయణ మరోసారి ఓ వెకిలి వ్యాఖ్య చేశారు. నిజానికి బొత్స చంద్రబాబుని విమర్శించిన ప్రతి సందర్భంలోనూ వోక్స్‌వాగన్ వాహన కర్మాగారం గుర్తుకువస్తుంది. ఆయన ఎంతో పట్టుదలతో, శ్రమించి వోక్స్‌వాగన్ కర్మాగార యజమానులను ఒప్పించి ఉత్తరాంధ్రకు ఆ పరిశ్రమను తీసుకువస్తే బొత్స నిర్వాకంతో వాళ్లువచ్చినదారినే పలాయనం చిత్తగించారు. అలాంటి ఘన చరిత్ర బొత్స గారిది. చంద్రబాబు పేరే అభివృద్ధికి చిరునామా! బొత్స బృందం వినాశనానికి బ్రాండ్ అంబాసిడర్లు. మీరాజకీయ చరిత్రలోమీరు, మీ కుటుంబం తప్పితే ఎవరికైనా మేలు జరిగిందా? మీరు నిర్వహిస్తున్న విద్యాశాఖలో ఖాళీలు ఎన్ని ఉన్నాయో చెప్పలేని అసమర్థులు మీరు! మీకు చంద్రబాబును విమర్శించే అర్హత లేదు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## కృత్రిమ మేధస్సును ఆహ్వానిద్దాం

కృత్రిమ మేధ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దీనివలన విద్య, వైద్యం, ఆరోగ్యం, ఆటోమేషన్, పరిశోధన, రోబోటిక్ సర్జరీ, అంతరిక్షరంగంలో మానవ తప్పిదాలు తగ్గించడం వంటి లాభాలున్నాయి. ఇందులో ఇది రూపొందించడానికి అధిక ఖర్చు, సృజనాత్మక లోపం, ఒక్కోసారి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం, నిరుద్యోగం పెరగడం, మనిషిని సోమరిగా తయారు చేయడం, నీతి నియమాలు లోపించడం వంటి నష్టాలు కూడా ఉన్నాయి. కొత్తలో నష్టాలు చూసి బెదిరిపోవడం ఏ రంగంలోనైనా సహజమే. అందువలన నష్టాలు తగ్గిస్తూ, లాభాలు పొందేవిధంగాదేనినైనా మార్చుకోవడం మన చేతిలోనే ఉంటుంది. కావున కృత్రిమ మేధను ఆహ్వానిద్దాం.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి

రాష్ట్రంలో పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎన్నికల కోడ్ తొలగిపోగానే విడుదల చేస్తామని పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ గత ఫిబ్రవరి మాసంలో చెప్పారు. ఎన్నికల కోడ్ తొలగి మూడు మాసాలు అయినా ప్రోత్సాహకాలు విడుదల చేయలేదు. అప్పట్లో పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కోడ్ తొలగిన వెంటనే చెల్లిస్తామని మంత్రి నర్మగర్భంగా చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే విశ్వసనీయత కీలకం. పాలకులు ఆ వాస్తవాన్ని విస్మరించరాదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఎరువులపై సబ్సిడీ పెంచాలి

పోషక విలువలుగల ఎరువులపై ఇస్తున్నసబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతులపాలిట ఆశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతివైపరీత్యాలవల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు, వర్షాభావ పరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయ పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నా, వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళంజిల్లా

## మరింత లోతైన దర్యాప్తు జరపాలి?

మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో రోజురోజుకీ కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ హత్యలో అమాయకులు ఎవరు, దోషులు ఎవరో తెలియని విచిత్ర పరిస్థితి నెలకొంది. న్యాయస్థానం సూచించిన విధంగా హత్య జరిగిన రోజు అక్కడ ఉన్నవారి, వివేకానందరెడ్డి కుటుంబ సభ్యుల ఫోన్లు స్వాధీనం చేసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కుట్రలో భాగస్వాములు ఎవరు, వారికి సహకరించిందెవరు, దోషులను రక్షిస్తున్నదెవరో తేల్చాలి? అమాయకులకు శిక్షపడ కూడదు. అలాగేదోషులు తప్పించుకోకూడదు. దర్యాప్తు తీరు, న్యాయస్థానాల ఉత్తర్వులు వ్యవస్థలపై నమ్మకం సన్నగిల్లేలా ఉన్నాయి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## వీర మరణం

ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీలు ప్రధాన మంత్రి పదవుల్లో ఉండి సైనికుల్లా పనిచేశారు. దేశానికి రక్షణ కవచంలా నిలిచారు. సైనికులు యుద్ధంలో మరణించినట్టుగానే వీరు కూడా దేశ సమైక్యత, సమగ్రతల కోసం జరిగిన యుద్ధంలో మరణించారు. దేశ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరిని నేటి పాలకులు అవమానించడం ఇప్పటికీ ధూషిస్తుండడం క్షమార్హంకాదు. మరణించిన వారి గురించి తప్పుగా మాట్లాడడం మంచిదికాదు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేటి నుంచి పీసెట్ దేహదారుఢ్య పరీక్షలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే30, ప్రభాతవార్త: బిపియిడి, యూజిడిపి యిడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పీసెట్ దేహదారుఢ్య పరీక్షలు నేటి నుంచి జరుగుతాయని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీసెట్-2023) కన్వీనర్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. పీసెట్ నిర్వహణకు సంబందించి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పీసెట్ నిర్వహణకు దాదాపు 60మంది వివిధ యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల నుంచి వ్యాయామ విద్య డైరెక్టర్‌లు, కోచ్‌లు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం 6గం॥ నుంచి ఈ పరీక్షల ప్రక్రియ ప్రారంభమౌతుందని





వివరించారు. 6గం॥లకు అభ్యర్థుల వివరాలు సేకరణ, అనంతరం 100మీటర్ల పరుగు, లాంగ్‌జంప్/హైజంప్, షాట్‌పుట్, 800మీటర్ల పరుగు పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం అభ్యర్థి క్రీడానైపుణ్యాలను పరీక్షిస్తారు. వాటిల్లో బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్రికెట్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నిస్, వాలీబాల్ క్రీడల్లో అభ్యర్థులను పరీక్షిస్తారు. ఈ పరీక్షలు ముగిసిన తరువాత అభ్యర్థుల మెరిట్ సర్టిఫికెట్‌లను పరిశీలిస్తామని పాల్‌కుమార్ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.

పరీక్షల షెడ్యూల్

మెన్ కేటగిరిలో బుధవారం హాల్‌టికెట్ నెంబరు 200001 నుంచి 200468(468మంది), గురువారం జూన్1న హాల్‌టికెట్ నెంబరు 200469 నుంచి 200937 (469మంది), శుక్రవారం ఉమెన్ కేటగిరిలో హాల్‌టికెట్ నెంబరు 50001 నుంచి 50439 (439మంది) పరీక్షలు నిర్వహిస్తామని పాల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 1376మంది హాజరుకానున్నారని ఆయన వివరించారు. పరీక్షలు పూర్తయిన వారం రోజుల్లో ఫలితాలు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# భానుడి కోపాగ్నిని అడ్డుకున్న.. వరుణదేవుడు..

..కాస్త ఉపశమనం పొందుతున్న గ్రామీణులు

**యడ్లపాడు, మే 30, ప్రభాతవార్త :** నిన్నా మొన్నటివరకు సూర్యుడి ఉగ్రరూపంతో ఉక్కిరిబిక్కిరైన గ్రామీణులు ఒక్కసారిగా మంగళవారం ఉదయం నుండి కొంత ఊరట కలిగించాయంటే వారి అనందం వర్ణనాతీతం. గత వారం రోజులలో గడచిన మూడు రోజులు భానుడి తీవ్రత అంతాఇంతాకాదు. భానుడు భగ్గు మన్నాడు, ఉష్ణోగ్రతలు రికార్డుస్థాయిలో నమోదు కావటంతో వడగాలులు ఉసురు తీస్తున్నాయి.



ఉదయం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు వడగాలుల తీవ్రత అంతాఇంతాకాదు. దీని ప్రభావంతో గ్రామాలలోని ప్రజలు వీధులలోకి రావటానికి కూడా సాహసించలేదు. భానుడి ప్రతాపాన్ని వృద్ధులు చిన్నారులు సైతం మృత్యువాతకు గురైనారు. ఇంతటి పరిస్తితులు ఎప్పుడు చూడలేదంటూన్నారు పలుగ్రామాలలోని వృద్ధులు. ఇంతటి అధిక ఉష్ణోగ్రతలకు ఇటు ప్రజలు మరియు మూగజీవాలు వేడికి తాళలేక విలవిలలాడాయి.

# వ్యక్తి అనుమానాస్పద మృతి

**మాచర్ల క్రైం, మే 30 ప్రభాతవార్త:**

వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన మాచర్ల మండలం జమ్మలమడక శివారు వద్ద మంగళవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన చల్లా కాశిరెడ్డి (42), గాదె వెంకటరామిరెడ్డిలు మాచర్ల పట్టణానికి వచ్చి రాత్రి వేళ తిరిగి ఇంటికి బయలుదేరారు. జమ్మలమడక శివారు వద్ద ఉన్న కానాల వద్దకు చేరగానే ట్రాక్టర్ ఢీకొంది. ఈ సంఘటనలో కాశిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా కాశిరెడ్డి తల పూర్తిగా చిద్రమైంది. దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాశిరెడ్డి ట్రాక్టర్ ఢీకొనడంతో మృతిచెందాడా.. హత్యగావించారా అనే అనుమానులు రేకెత్తుతున్నాయి. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయాలతో వెంకటరామిరెడ్డి



కాశిరెడ్డి మృతదేహం

# 'మహానాడు'లో హైలెట్‌గా డెకరేషన్

## - 'డేగల'కు చంద్రబాబు కితాబు

గుంటూరు, మే 30, ప్రభాతవార్తప్రతినిధి: తెలుగుదేశం మహానాడు సందర్భంగా రాజమండ్రిలో చేసిన అలంకరణ,ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అభినందించారు. అద్భుతంగా అలంకరణ చేసిన అలంకరణ కమిటీ సభ్యుడు,గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించి,దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ప్రభాకర్ చేసిన అలంకరణ, ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు కార్యకర్తలు మహానాడుపై గొప్ప ప్రభావాన్ని వేశారని ఆయన అన్నారు.పార్టీ శ్రేణులు,కార్యకర్తలను ప్రభావితం చేసిందన్నారు.జన సమీకరణ,బహిరంగ సభ ఒక ఎత్తు అయితే ప్రభాకర్ ఏర్పాటు చేసిన స్వాగతం ఏర్పాట్లు,ఫ్లెక్సీలు ఒక ఎత్తు అని కొనియాడారు.కష్టకాలంలో కూడా పార్టీకోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ అప్పగించిన బాధ్యతలను భాధ్యతగా నిర్వహిస్తూ,పార్టీని నిలబెట్టడానికి రూ.10లక్షలు విరాళం ఇవ్వడం హర్షణీయమన్నారు.గత మహానాడుకు కూడా రూ.5లక్షలు పార్టీకి, రూ.10,20,000కార్యకర్తల సంక్షేమ నిధికి డేగల విరాళం అందజేసిన విషయం తనకు గుర్తుందన్నారు.డేగల ప్రభాకర్ పార్టీకోసం చేస్తున్న కష్టాన్ని మర్చిపోమని,ప్రభాకర్‌కి మంచి గుర్తింపు వస్తుందన్నారు. డేగల ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ ఎప్పుడు,ఎలాంటి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నా వంతుగా ప్రతిఒక్కరితో కలసి,కలుపుకొని నిరంతరం పార్టీకోసం పనిచేస్తాను అని అన్నారు.పార్టీకి పూర్వ వైభవం తీసుకొచే ్చంతవరకు చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసేంతవరకు నిరంతరం పనిచేస్తానన్నారు.తెలుగువారి పెద్దపండుగైన మహానాడుకు వచ్చే వారికి స్వాగతం పలుకుతూ గుంటూరు నుంచి రాజమండ్రి వరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే అదృష్టం కలగడం సంతోషంగా ఉందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగిన తెలుగుదేశం పార్టీ గెలుపుని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. చంద్రబాబు అవసరం ఈ రాష్ట్రానికి ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రాభివృద్ధి పిల్లల భవిష్యత్తు తెదేపా తోనే అభివృద్ధి చెందుతుందన్నారు.



గుంటూరు వార్త

# సెల్‌ఫోన్ బాధితులకు ఫోన్లు అందజేత

## 30 మందికి సెల్‌ఫోన్లు అందించిన జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్

**గుంటూరు క్రైమ్, మే 30, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ వివిధ ప్రదేశాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న 30మంది సెల్ ఫోన్ బాధితులకు వారి యొక్క ఫోన్ ట్రేస్ చేసి వారికి అందజేశారు.సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న బాధతులు 8688831574 నెంబర్‌కు వివరాలను అందించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్,స్పెషల్ బ్రాంచ్ సిఐ నరసింహారావు,శ్రీనివాసరావు,ఆర్ఐ రాజారావు,ఎస్సై వెంకటకృష్ణ,ఇతర ముఖ్యఅధికారులు పాల్గొన్నారు.



# సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన అధికారుల బృందం

**గుంటూరు, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు చుట్టుగుంట సెంటర్‌లోని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనరేట్ వద్ద డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద ట్రాక్టర్లు, హార్వెస్టర్ల పంపిణీని జెండా ఊపిప్రారంభించే కార్యక్రమానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 2న విచ్చేయుచున్న సందర్భంగా అక్కడి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణశర్మ, ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు పరిశీలించారు. సిఎం కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారుతోచర్చించి, సూచనలు చేశారు.. సిఎం కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిధంఆ పోలీసు కవాతు మైదానంలో హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార ్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సుప్రజ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్దిరోజా, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకరరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, జిడిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సిఎం జగన్‌మోహన్‌ఎడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ , లేళ్ల అప్పిరెడ్డి, తదితరులు

# రీసర్వే ప్రక్రియపై జెసి సమీక్ష

**గుంటూరు, మే 30, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ జగనన్న శావ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం రీసర్వే ప్రాజెక్టుకు సంబంధించి జిల్లాలో అమలు జరుగుతున్న తీరుపై పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, తెనాలి, దుగ్గిరాల, మేడికొండూరు మండలాల తహాశీల్దార్లు, ఏడీ సర్వేవారు., డిఐఓఎన్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు , గ్రామ రెవెన్యూ అధికారులతో జెసి జి.రాజకుమారి మంగళవారం కలెక్టరేట్‌లోని డిఆర్సీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. గుంటూరు జిల్లాలో ఫేజ్2 లో భాగంగా 25 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ చేపట్టటం జరిగింది. మేడికొండూరు 9 గ్రామాలు, వట్టిచెరుకూరు 9 గ్రామాలు, దుగ్గిరాల 2 గ్రామాలు, ప్రత్తిపాడు 2 గ్రామాలు, తెనాలి 2 గ్రామాలు, పెదనందిపాడు 1 గ్రామంలో మొత్తంగా 52,282 ఎకరాల్లో రీసర్వే మొదలుపెట్టి, ఇప్పటి వరకు 10 గ్రామాల్లో సర్వే, బౌండరీస్ చట్టం ప్రకారం సెక్షన్ 13 నోటిఫికేషన్ , తుది రెవెన్యూ రికార్డులు తయారుచేయటం కూడ పూర్తయిందని తెలిపారు.. మిగిలిన 15 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూథింగ్ పూర్తయి వివిధ దశల్లో రీ సర్వే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈసమీక్షలో రీసర్వే ప్రక్రియను జూన్ నెలాఖరుకు పూర్తిచేసి హద్దు రాళ్లను పాతి, రైతులకు స్వచ్ఛమైన రెవెన్యూ రికార్డులు, భూహక్కు పత్రాల రూపంలోఅందించాలని అన్నారు. రైతులందరూ రీసర్వేకు సహకరించాలని కోరటం జరిగిందని, రీ సర్వే ప్రక్రియపై ప్రతి విషయాన్ని పట్టాదారులకు తెలియజేసి రీ సర్వే పూర్తిచేయాలని తహాశీల్దార్లను సర్వేయర్లను ఆదేశించారు.



# మహిళా సాధికారతకు పొదుపు మహిళలకు విస్తృతంగా రుణాలు ఇవ్వాలి

**బాపట్ల.మే30,ప్రభాతవార్త :**

మహిళా సాధికారతకు పొదుపు మహిళలకు విస్తృతంగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. స్థానికకలెక్టర్ కార్యాలయంలో స్పందనసమావేశపు మందిరంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమన్వయ కమిటి సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు మహిళల జీవితాలను మార్చడానికి అధికారులు వినూత్న



ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. బాపట్ల జిల్లాలో 33.760 స్వయం సహాయక సంఘాలు మనుగడలో ఉన్నాయన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 9 ప్రభుత్వ శాఖలు అనుబందంగా 1.19.108 మంది మహిళలకు రూ.1.495.97 కోట్ల రుణాలు ఇవ్వాలని వార్షిక ప్రణాళిక రూపొందించామన్నారు. స్థాని క పరిస్థితులు ,వనరుల అధారంగా స్థిరమైన జీవనోపాధి కలి ్పంచే దిశగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. పంపిణి చేసిన రుణాలతో జీవనోపాది పొందటమే కాకుండా నిరుపేద కుంటుంబాల ఆర్థిక పరిస్థితులు మారిపొవాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీలు,దివ్యాంగులు ఉండేలా చూడాలన్నారు. వారి జీవితాలు మారాలంటే రుణ పరిమితులు లేకుండా యూనిట్లు మంజూరు చేయాలన్నారు. దీనికోసం బా ్యంకర్లు తమ సహాయ సహాకారాలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పొదుపు మహిళల పిల్లల్లో నిరుద్యోగులు ఉంటే గుర్తించాలన్నారు. వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. స్థానిక పరిస్థితులపై అంచానాలు వేసుకుంటూ వ్యాపార రంగంలో స్థిరపడే విధంగా వారిని సిద్ధం చేయాలన్నారు. ఈ క్రమంలోనే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. పొదుపు మహిళల కుటుంబాలు సుస్థిరాభివృద్ధి వైపు అడుగులు వేసేలా అదికారలు చేయూతనందించాలన్నారు. మొదటి దశలో 100 మంది యువతను ఎంపిక చేసి వారి జీవితాలను మార్చటమే లక్ష్యంగా అదికారులు చిత్తసుద్ధితో పనిచేయాలన్నారు.బాపట్ల జిల్లాలోని సూర్యలంక నిజాంపట్నం,చీరాల ఓడరేవు ప్రాంతాల్లో వ్యాపారం ప్రారంబించే అంశాలపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఆర్జున్‌రావు,ఎల్‌డిఎం శివరామకృష్ణ,పరి శ్రలమ శాఖ జిఎం మదన్‌మోహాన్,మత్స్య శాఖ జెడి పి.సురేష్ గృహానిరా ్మణాశాఖ పిడి ప్రసాద్,అ ధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'జనం మెచ్చిన నేత సిఎం జగన్'

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే30, ప్రభాతవార్త:** జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 4ఏళ్ళయిన సందర్భంగా వర్సిటీలో వైఎస్ఆర్‌సిపి యూనివర్సిటీ గౌరవ అధ్యక్షుడు, స్టూడెంట్ వింగ్ మాజీ అధ్యక్షుడు డా॥ భానురెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వై.యస్.ఆర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబంరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.జాన్సన్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఆ నాలుగేళ్ళ పాలన స్వర్ణయుగం అన్నారు. భాను రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టిన అనిత కాలంలోనే జనం మెచ్చిన నేతగా జగన్మోహన్ రెడ్డి ఎదిగారన్నారు. ఈ వేడుకల్లో వికస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, సిఇ నర్సారెడ్డి, ఏసిఇ ప్రకాశరావు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చరిత్రలో నిలిచేనేత సిఎం జగన్‌కు పేదల గుండెల్లో శాశ్వతస్థానం

: మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త:** చరిత్రలో నిలిచేనేత జగనన్న అని జగనన్నకు పేదల గుండెల్లో శాశ్వతస్థానం సాధించారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగనన్న చెప్పిన మేనిఫెస్టోలో 98శాతానికి పైగా నెరవేర్చడం జరిగిందన్నారు. విద్య,వైద్యం, వ్యవసాయ రంగాలలో గొప్ప సంస్కరణలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. 32లక్షల మందికి నివేశన స్దలాలు అందివ్వడం జగనన్నకే సాధ్యమైందని అన్నారు. తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన తొలివిడత మేనిఫెస్టోను ఎవ్వరూ నమ్మే పరిస్దితులలో లేరని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జగనన్న పలు పథకాలు, పలు స ంస్కరణలు చేసి ప్రజల జీవన స్దితులలో అనేక మార్పులు తెచ్చారన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, గోరుముద్ద, విదా ్యకానుక లాంటి పథకాలను తీసుకువచ్చి పేద విద్యార్ధికి విద్యను జగనన్న మరింత చేరువ చేశారని మం త్రి ఈ సందర్భంగా తెలిపారు. నాడూనేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్దాయిలో జగనన్న ఆధునీకరించారని వివరించారు. రా ష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. వీటిలో 5 మెడికల్ కళాశాలలు ఈ ఏడాదినుంచే ప్రారంభం అవుతునా ్నయని వివరించారు. నాలుగు కళాశాలలకు అన్ని అనుమతులు వచ్చాయన్నారు. ఫ్యామిలి డాక్టర్ వైద్య విధానానికి ప్రజలు నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. రైతుభరోసా కేం ద్రాలను నిర్మించడం ద్వారా ప్రభుత్వాన్ని రైతుల చెంతకు చేర్చిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సున్నావడ్డి రుణాలు, ఉచిత పంటబీమా, ఇన్‌పుట్ సబ్సిడి సత్వర చెల్లింపులవంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో అన్నదాతలు ఏంతో ఆనందంగా ఉన్నారని మంత్రి తెలిపారు. వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, కాపునేస్తం, ఈబిసి నేస్తం, పేదలకు ఇళ్లు, ఇలా ఏన్నోపథకాలు కేవలం మహిళల కోసమే జగనన్న అమలు చేస్తున్నారని అన్నారు. వీటి ఫలితంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి అపూర్వ స్పందన లభిస్తుందని తెలిపారు. గ్రామ సచివాలయాలను తీసుకువచ్చి ప్రభుత్వ సేవలను ఇంటింటికి తీసుకువచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు.చంద్రబాబు పాలనలో ప్రజలు ఏన్నో కష్టాలు ఎదుర్కొన్నారని మంత్రి తెలిపారు. జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలను దోచుకుతిన్నారని మండిపడ్డారు. జగనన్నపాలనకు, చంద్రబాబునాయుడు మద్య తేడా ప్రజలకు తెలుసునని అన్నారు. జగనన్న పాలనపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో బలమైన నమ్మకం ఎర్పడిందని మంత్రి స్పష్టం చేశారు. 2019 ఎన్నికలకంటే ఘోరంగా చంద్రబాబునాయుడు ఓటమిని 2024లో ఎదుర్కొంటారని మంత్రి విడదల రజిని తెలిపారు.




# నేటి నుండి లాలాపేట వెంకన్న బ్రహ్మోత్సవాలు

గుంటూరు కల్చరల్, మే 30, ప్రభాతవార్త : స్థానిక లాలాపేట శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు 31వ తేది బుధవారం నుండి జూన్ 6వ తేది వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జయప్రకాష్‌రెడ్డి,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.శ్రీనివాసరావు తెలియజేశారు.31వ తేది బుధవారం అమ్మవార్లను పెండ్లి కుమార్తు పెండ్లి కుమార్తెల వేడుక,అంకురార్పణ,ధ ్వజారోహణం నిర్వహిస్తామని చెప్పారు.మొదటి రోజు కార్యక్రమంతో పాటు 6రోజుల పాటు జరిగే వివిధ కార్యక్రమాలకు భక్తులు అశేషంగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి శ్రీదేవి,భూదేవి సమేత కలియుగ వైకుంఠమూర్తి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి,ఈవో శ్రీనివాసరావును కోరారు.

# 'కొత్త పార్లమెంట్ భవనంలోనైనా ప్రజాకాంక్షలకు పట్టం కట్టే సంస్కృతికి శ్రీకారం చుట్టాలి'

గుంటూరు కల్చరల్, మే 30, ప్రభాతవార్త : కొత్త పార్లమెంట్ భవనంలోనైనా ప్రజలకు మేలు చేకూర్చే చర్చలు జరగాలని,ప్రజాకాంక్షలకు పట్టం కట్టే నూతన రాజకీయ సంస్కృతికి శ్రీకారం చుట్టాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో వక్తలు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ సకల హంగులతో రూపుదిద్దుకున్న నూతన పార్లమెంట్ సముదాయం ప్రారంభించడం సంతోషకర విషయమని, ఈ సందర్భంలోనైనా స్వపక్ష,విపక్ష భేదాలకు అతీతంగా విశాల భారత విస ృత ప్రయోజనాల కోసం నాయకులు కృషిచేసేలా ఆత్మపరిశీలన చేసుకోవాల న్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు బిసిహెచ్ అనంత రామయ్య మాట్లాడుతూ సంఖ్యాబలం తో నిమిత్తం లేకుండా ప్రతిపక్షాలకు తగిన సమయం ఇవ్వాల్సి ఉందని సభ్యుల పరిశీలనకు ఆస్కారమే లేకుండానే బిల్లులు క్షణాల్లో సభామోదం పొందే సంస్కృతి నుండి బయట పడాలన్నారు.కొత్తపార్లమెంట్ భవనంలోనైనా చర్చలు సక్రమంగా జరగాలని దేశప్రజలందరూ కోరుకుంటు న్నారన్నారు.సమావేశంలో బసవగుప్తా, సదాశివం,తదితరులు ప్రసంగించారు.



## జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలి

**బాపట్ల.మే30,ప్రభాతవార్త :** జిల్లాలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులకు సూచించారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం పై జిల్లా అధికారులతో మంగళవారం సమీక్షాసమావేశాన్నినిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అముల్‌పాల కే ంద్రాల ద్వారా అధికంగా పాలసేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పాల సేకరణకు 38 కేంద్రాలను ప్రారంబించటం జరిగిందని వివిధ సాంకేతిక కారణాల వలన 21 కేంద్రాలుపని చేయడ లేదని పనిచేయని కేంద్రాల పై ప్రభుత్వానికి నివేధికను ఇస్తామన్నారు. జిల్లాలో అముల్ ద్వారా పాల సేకరణకు కొత్తగా 97 కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వాటిని ప్రారంబించడానికి అవసరమైన మౌళిక వసతులు కలి ్పంచాలని అధికారులకు సూచించారు. జిల్లాలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం కింద సేకరణ చేస్తున్న గ్రామాల్లో రైతులకు జులై నెలలో డిఆర్‌డిఏ ద్వారా పాడి గెదెలు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో పశుసంవదర్ధక శాఖ జెడి హనుమంతరావు,జిల్లా సహకార అధికారి రామారావు,డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, అముల్ సంస్థ ప్రతినిధి రామకృష్ణ,తదితరులు పాల్గోన్నారు.



## పోలీస్‌శాఖ కీర్తిని పెంచే విధంగా సిబ్బంది విధులు నిర్వహించాలి

### -సముద్రంలో కొట్టుకుపోతున్న పర్యాటకలు ప్రాణాలు కాపాడటం అభినందనీయం

**బాపట్లరూరల్.మే30,ప్రభాతవార్త :** విధి నిర్వహణలో సకాలంలో స్పందించి ప్రాణాలకు తెగించి సముద్రంలో కొట్టుకు పోతున్న పర్యాటకుల ప్రాణాలను రక్షించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం పర్యాటకుల ప్రాణాలు కాపాడిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సేలవులు కావడంతో సూర్యలంక సముద్ర తీర ప్రాంతాలోల సేద తీరేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలోవస్తున్నారన్నారు. దానికి అనుగుణంగా ప్రతినిత్యం సిబ్బ ంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. సముద్రంలో లోతుకు వెలుతున్న యాత్రికులను నిరంతరం హెచ్చరిస్తూ ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో ఇదే స్పూర్తితో విధులు నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లా సూర్యలంక ,ఓడరేవు,సముద్రతీరాలకు విచ్చేసే పర్యాటకుల రక్షణ కోసం పటిష్ట భద్రత తీసుకుంటున్నామన్నారు. తీరం వెంబటి గస్తీని పెంచటం జరిగిందన్నారు.యాత్రికుల ప్రాణరక్షణకై తీరం వెంబట గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేశామన్నారు. తీరానికి వచ్చే యాత్రికులు పోలీసు వారి సూచనలు తప్పని సరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి సముద్రంలో మునగరాదన్నారు. సూర్యలంక మెరైనసిఐ సుబ్బారావు మాట్లాడుతూ యాత్రికులు సూర్యలంక సముద్రతీరానికి వచ్చి సేద తీరడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారన్నారు. ఇటీవల కాలంలోఅధిక సంఖ్యలో యాత్రికులు తీరానికి వస్తున్నారన్నారు. దానికి అనుగుణంగా జిల్లా ఎస్పీ అదేశాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీచోరవతో ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ళ సహకారంతో రూరల్,మెరైన పోలీసులు సమన్వయంగా విదులు నిర్వహిస్తూ సముద్రంలో కొట్టుకు పోతున్న యాత్రికుల ప్రాణాలు కాపాడటం జరిగిందన్నారు. ఎస్పీ అధేశాల మేరకు రెట్టింపు ఉత్సా హంతో విధులు నిర్వహిస్తామన్నారు. అనంతరం తీరానికి వచ్చి అలల తాకిడికి కొట్టుకుపోతున్న గుంటూరు నగరానికి చెందిన కాలి ప్రసాద్ చంద్రపాల్,తెలంగాణాకు చెందిన పోతుల శ్రీరామ్,కొల్లిపర మండలం దావులూరి గ్రామానికి చెందిన మహేష్‌లను సకాలంలో స్పందించి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వారి ప్రాణాలను కాపాడిన పోతురాజు,పి.వెంకటరావు,ఎన్ నాగరాజు,ఎన్ శ్రీనివాసరావు,గజ ఈతగాళ్ల గోపి కృష్ణ,అజయ్ ,రామకృష్ణలను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## రైల్వే స్థలాల్లో ఆక్రమణలు తొలగింపు

**పొన్నూరు,మే 30,ప్రభాతవార్త:** నిడుబ్రోలు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల్లో భాగంగా మంగళవారం రైల్వే స్థలాల్లోని ఆక్రమణలను తొలగించేందుకు రైల్వే అధికారులు శ్రీకారం చుట్టారు. రైల్వే స్టేషన్‌ను ఆధునీకరించడంతోపాటు మూడవ లైన్ నిర్మాణం కూడా జరుగుతుండడంతో ఆ ప్రాంతంలో ఆక్రమణదారులకు రైల్వేవారు గత నెలలో నోటీసులు అందజేశారు. ఖాళీ చేయాలని ఆదేశించారు. దీంతో రైల్వే వారు ఇచ్చిన గడువు ముగియడంతో ప్రొక్లెయిన్ సహాయంతో ఆక్రమణలను తొలగింపుకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మణికంఠ మాట్లాడుతూ దక్షణ మధ్య రైల్వే ఆధునీకరణ పనుల్లో భాగంగా తెనాలి, బాపట్ల మధ్య ఉన్న రైల్వే ఆక్రమణలను తొలగిస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సిఐ మాతంగి బాబి నేతృత్వంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు నిర్వహించారు.



## స్పందనలో అర్జీ ఇచ్చినా పరిష్కారం కాలేదు

**పొన్నూరు,మే 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామంలోని తుంగభద్ర కాలువ వంతెన పక్కన, ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్ ్స ఫార్మర్ ప్రమాద భరితంగా ఉంది. ఈ విషయమై పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంలో రెండు పర్యాయాలు అర్జీ ఇచ్చామని, అయినా పరిష్కారం కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే రెండడుగుల ఎత్తులో ఉండడంతో పశువులు, చిన్న పిల్లలు తెలియక ఆ ట్రాన్స్‌పార్మర్ తగిలి గాయాలు పాలైన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని చెప్తున్నారు. వర్షాకాలంలో పెద్ద పెద్ద మంటలు చెలరేగి ఇబ్బంది కరంగా మారిందన్నారు. సదరు ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారేమోనని ఆశతో ఉన్నారు. పరిష్కారం కావాలని కోరుకొందాం.



## సుపరిపాలనతోనే జగన్‌కు ప్రజల మన్ననలు

### - వ్యవసాయా మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల

**పొన్నూరు,మే 30,ప్రభాతవార్త:** ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను తుచ తప్పకుండా అమలు చేసి, సుపరిపాలన అందించి ప్రజల మన్ననలను అందుకున్న ఏకైకా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డి నిలిచారని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి నాలుగేళ్ళు నిండిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి విజయోత్స వాలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆకుల మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చి వాగ్దానాలను 98శాతం నెరవేర్చడంతోపాటు, నవరత్నాలు అర్హులందరికీ అందాయో లేదో తెలుసుకొనేందుకు గడపగడపకు వెళ్తున్న ఎకైకా ప్రభుత్వం కూడా తమదేనన్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల వద్దకు వెళ్ళి మళ్ళీ ఓట్లు అడిగే దమ్ము తమకే ఉందన్నారు. 2014నుంచి 2019వరకు టిడిపి చేసిన అభివృద్ధిపై ప్రజల వద్దకు వెళ్ళి ఓట్లు అడిగే దమ్ము ఆ నాయకులకు ఉందా..? అని ప్రశ్నించారు. 80శాతం పేద ప్రజలున్న ఈ రాష్ట్రంలో వారి అభ్యున్నతికి కోసం అహరహం పాటుపడిన నాయకుడు జగన్ మాత్రమేనన్నారు. టిడిపి సంపన్నుల కోసం పనిచేస్తే, జగన్ మోహనరెడ్డి పేదల పక్షాన పోరాడుతున్నాడన్నారు. పేదలకు సొంతింటి కల నిజం చేస్తుంటే దాన్ని కూడా టిడిపి నాయకులు రాద్ధాతం చేస్తున్నారన్నారు. టిడిపి 14ఏళ్ళ పరిపాలనలో ఏనాడైనా పేదవాడికి సెంటు భూమి ఇచ్చిందా..? అని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకెళ్ళిన ఘనత ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకే దక్కుతుందన్నారు. గత టిడిపి పాలనలో నియోజకవర్గ పూర్తిగా వివక్షతకు గురైందన్నారు. ఎమ్మెల్యే కిలారి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కిలారి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకే ఆయనపై కూడా లేని పోని దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రజలు వీటన్నింటిని గమనిస్తూనే ఉన్నారన్నారు. సరైన సమయంలో మళ్ళీ టిడిపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తొలుత భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు, అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము), నాయకులు వట్టిప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, కొల్లేరు శ్రీనివాసరావు, రుద్రపాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ఎస్సీ,ఎస్టీ కేసులలో బాధితులకుసత్వర న్యాయం అందించాలి

**బాపట్ల.మే30,ప్రభాతవార్త :** ఎసీ ్స,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక స్పందన సమావేశపు మందిరంలో మంగళవారం ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిఘా,పర్యవేక్షణ అంశం పై జిల్లాస్థాయి కమిటి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు సకాలంలో పరిహారం అందించాలన్నారు. చట్ట పరంగా పరిహారం చెల్లింపులలో జాప్యం ఉండరాదన్నారు. జిల్లా ఎర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోదక చట్టం కింద 100 కేసులు నమోదు అయ్యాయన్నారు. ఈ కేసుల విచారణ సత్వరమే చెపట్టాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన చట్టాలు బాధితులకు అండగా ఉంటుందనే భరోసా కల్పించాలన్నారు. 2011 నుంచి బాపట్ల జిల్లా పరిదిలోని మండలాలో 73 కేసులు పెడ్డింగ్‌లో ఉండటం పై ఆయన ఆరా తీసారు. డివిజన్‌ల వారిగా ఆర్డీఓలు,డిఎస్పీలతో సమీక్షించారు. ఆ కేసుల పూర్వపరాలను సమగ్ర విచారణ జరపాలన్నారు. చార్జీషీటు ధాఖలు చేయడంలో నిభందనలు పాటించాలన్నారు. కేసులలో పురోగతి సాదించడానికి డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించాలన్నారు. బాధితులకు పరిహారం అందించడంలోనూ కుల దృవీకరణ పత్రాలు జారీ చేయడంలో నిబందనలు అనుసరించాలన్నారు. అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసులలో రాజీ పడే వాటిపై అధికారులు నిశిత పరిశోధన చేయాలన్నారు. బాదితులనుప్రలోభ పెట్టె అవకాశం ఉన్నందున రాజి కేసులను పునం పరిశీలించాలన్నారు. ప్రతి నెలలో ఒకరోజు అన్ని మండలాల్లో పౌరహక్కుల ధినోత్స వాన్ని విధిగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎస్సీ,.ఎస్టీ బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. నేటికి అధార్‌కార్డులు లేని ఎస్సీ,ఎస్టీల కోసం మోబైల్ ఆధార్‌సెంటర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. బాపట్ల మండలంలో సాంఘీక సంక్షేమశాఖ వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,ఆర్‌డివోలు రవీం ద్ర,పార్ధసారది,సరోజిని,జిల్లా సాంఘీక సంక్షేమ సాదికారత అదికారి రాజాదెబోరా,డిఎస్పీలు,వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## టిడిపి మేనిపెస్టోను చూసి వైకాపా నాయకులు దడ పడుతుంది

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు,మే 30,ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మొదటి విడత మేనిపెస్టోతో వైకాపా నాయకుల గుండెల్లో దడ పుడుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని జూపూడి గ్రామంలో మంగళవారం జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో నరేంద్ర ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలన అందించడంలో పూర్తిగా విఫలమయ్యార న్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోచుకోవడమే ధ్యేయంగా వైకాపా నాయకులు పనిచేస్తున్నారన్నారు. వైకాపా వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలు, నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, పోలీసులతో ఉద్యమాలను, నిరసనలను అణచివేయడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం పురిగొలుపుతుందన్నారు. పనిచేయని ప్రభుత్వాలపై నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అయితే రాజ్యాంగాన్ని కూడా లెక్కచేయకుండా వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పేదవాడు ఇంటి నిర్మాణానికి సెంటు భూమి ఏమి సరిపోతుంది. కనీసం మూడు సెంట్లు అయినా ఇవ్వాలని నారా చంద్రబాబునాయుడు డిమాండ్ చేస్తే ఆయనపై కూడా లేనిపోని ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. ఏది ఏమైనా 2024లో టిడిపికి అధికారాన్ని అప్పగించేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. తాము అధికారంలో వున్నప్పుడు వేసిన రోడ్లు, కాలువలు తప్ప ఈ ప్రభుత్వం వచ్చాక చేసిందేమీలేదన్నారు. గ్రామానికి చెందిన రేగులగడ్డ ఇస్సా కు,నిల్‌కుమార్, తదితరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్,లక్ష్మీనారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ సెక్రటరీని కలిసిన ఓసీ యూత్ అధ్యక్షుడు

**పొన్నూరు,మే 30,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సెక్రటరీగా బాధ్యతలు తీసుకొన్న పిపికె రామాచార్యులను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓసి యూత్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బాలకృష్ణమాచార్యులు రిటైర్డ్ కావడంతో వచ్చిన ఖాళీలో ప్రభుత్వం రామాచార్యులను నియమించింది. రామాచార్యులు రాజ్యసభ సెక్రటరీ జనరల్‌గా పనిచేశారు. ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు వద్ద కూడా విధులు నిర్వహించారు. రామాచార్యులు ఎక్కడ, ఎవరి వద్ద విధులు నిర్వహించినా నిబద్ధతతో పనిచేయడం, వివిధ పనులపై వచ్చిన వారికి సావధానంగా సమాధానం చెప్పడం వంటి సుగుణాలు కలిగి ఉండడం వల్ల ఉన్నతాధికారుల మెప్పు పొందారు. అసెంబ్లీ సెక్రటరీగా కూడా విధులు సమర్ధవంతంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవడంతోపాటు ఉన్నతాధికారుల, ప్రజాప్రతినిధుల మెప్పు పొందాలని ఆకాంక్షించారు. పిపికె రామాచార్యులు నిబద్ధత, విశ్వసనీయతకు, మంచి తనానికి మారుపేరని గోవిందరెడ్డి కొనియాడారు.



## శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల పరిశీలన

### జిల్లా గ్రంధాలయ శాఖ ఛైర్మన్ దేవానంద్

**మంగళగిరి, మే 30, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని శాఖా గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులను జిల్లా గ్రంధాలయ శాఖ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలు వేస్తూ వారి నుండి జవాబులను అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతుల ఆవశ్యకతను వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఎప్పటికప్పుడు మెరుగైన సౌకర్యాలు అందించడంలో ముందుందని చెప్పారు.ప్రతి విద్యార్థి వేసవి విజ్ఞాన తరగతుల్లో పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.కార్యక్రమంలో శర్మ నాగకుమారి తదితరులు పాల్గొన్నారు.



## ధార్మిక ప్రాంగణ యాగశాలలో గణపతి,రుద్ర,చండీ హోమాలు

**గుంటూరు కల్చరల్, మే 30, ప్రభాతవార్త :** భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ 85వ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ధార్మిక ప్రాంగణం యాగశాలలో మంగళవారం సాయంత్రం గొప్ప రామకృష్ణ అవధానులు నేతృత్వంలో 8మంది రుత్విక్కులచే గణపతి రుద్ర చండీ హోమాలు సత్యనారాయణ లలితాంబ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధల తో నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గంగావతరణ దినోత్స వం, దశాపహరణ పుణ్యతిధుల్లో హోమాలు కుటుంబ పరంగా నిర్వహించే అదృష్టం కలిగిందని సంతోషం వ్యక్తంచేశారు.

## వైకాపా నాయకుల నుంచి దివ్యాంగుల స్థలాలను కాపాడాలి

**బాపట్లరూరల్,.మే30,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి అపార్టీకి చెందిన నాయకులు దివ్యాంగుల స్థలాలను కబ్జాచేయడమే పనిగా పెట్టుకున్నారని జనసైనికుడు గోగిని ఆధిశేషు మండిపడ్డారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి దివ్యాంగుల మహిళపై ,పురుషులపై దాడులు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. గత వారం రోజుల క్రితం నెల్లూరుజిల్లా కోవ్వూరు ముదిపత్తిలో వైసిపి కార్యకర్తలు దివ్యాంగుల స్థలాన్ని అక్రమంగా లాగేసుకున్నారన్నారు. అదే విధంగా కాకినాడలో వైసిపి నాయకులు దివ్యాంగులపై రాళ్ళతో దాడి చేసి వారి స్థలాన్ని కబ్జా చేసారన్నారు. దివ్యాంగుల స్థలాలన్నింటిని వెంటనే తిరగి ఇవ్వాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అందోళనలు చెపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కె.వెంకటరెడ్డి .జి.నాగమల్లేశ్వరరావు,రెడ్డి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**రేపల్లెరూరల్, మే 30, ప్రభాతవార్త :** సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్స వం రేపల్లె పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు జెండాను ఆవిష్కరించి మిఠాయిలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ 1970 మే 30న కలకత్తాలో సిఐటియు ఆవిర్భావం జరిగిందన్నారు. అప్పటి నుండి కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిజాయితీగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు సిఐటియుకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆశీర్వాదం, కె.వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జగ్జీవన్‌రాం సేవలు ఆదర్శనీయం

**రేపల్లెరూరల్, మే 30, ప్రభాతవార్త :** పట్టణంలో బస్టాండ్ సెంటర్ వద్దనున్న ఆర్‌అంబ్‌డి అతిథిగృహం ఎదురుగా భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం కాంస్య విగ్రహాన్ని రాజ్యసభ సభ ్యులు మోపిదేవి వెంకటరమణరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు జగ్జీవన్‌రాం విగ్రహ కమిటి నాయకులు మాజీ మండల అధ్యక్షులు చందోలు దేవదాసు తెలియచేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాం కాంస్య విగ్రహం 8 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని, తెనాలి నుండి రేపల్లెకు తీసుకొచ్చామన్నారు. జమైకా దేశంలో డాక్టర్‌గా పనిచేస్తున్న చందోలు దేవదాసు కుమారుడు డాక్టర్ నాగమల్లేశ్వరరావు రూ.5లక్షల విరాళాన్ని మోపిదేవి వెంకటరమణారావు ద్వారా అందచేయటం జరిగిందన్నారు. కాంస్య విగ్రహం ఏర్పాటుకు సహకరించిన రేపల్లె మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగా సుబ్బారావు, వైసిపి ఛైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంతకుమార్, మున్సిపల్ కమీషనర్ పార్థసారథి, పట్టణ వైసిప అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణులు కృతజ్ఞతలు తెలియచేశారు. మోపిదేవి వెంకటరమణారావు నాయకత్వంలో జూన్ నెలలో జగ్జీవన్‌రాం కాంస్య విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని కమిటి సభ్యులు జూలకంటి బుజ్జిబాబు, దున్నా రాబర్ట్, సినీ దర్శకులు దిలిప్ రాజా తదితరులు పాల్గొన్నారు.



## సిఎం ఇచ్చిన హామిలలో 98.5 శాతం అమలు

**రేపల్లెరూరల్, మే 30, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98.5 శాతం అమలు చేసిన ఎకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డని రాజ ్యసభ సభ ్యులు మోపిదేవి వెంకటరమణా రావు అన్నారు. మంగళవారం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్స రాలు పూర్తి చేసుకొని ఐదు సంవత్స రంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి బైక్ ర్యాలీ ద్వారా బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోపిదేవి, దేవినేని మాట్లాడుతూ అధికారం చేపట్టినాటి నుండి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పకుండా అమలు చేస్తూ మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రిగా ఘనత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగా సుబ్బారావు, పట్టణ వైసిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, నాయకులు అల్లంశెట్టిశ్రీనివాసరావు, హాకిశెట్టి నాగరాజు, అబ్దుల్ కుదూ ్దష్, చిత్రాల ఓబేదు, చిమటా బాలాజి, బేతపూడి కోటేశ్వరరావు, రెడ్డిశంకర్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షునిగా రాపర్ల నరేంద్రకుమార్

**అమృతలూరు, మే 30, ప్రభాతవార్త:** జిల్లా ఎంపిపిల ఫోరం ఎన్నికలు మంగళవారం జిల్లాలోని ఎంపిపిలు బాపట్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికలలో జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షునిగా అమృతలూరు మండల ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ఎంపిపిల సంఘం రాష్ట్ర కన్వీనర్ మేకల హనుమంతరావు పర్యవేక్షణలో జరిగిన జిల్లా ఎంపిపి ఫోరం కమిటీ ఎన్నికలలో కార్యవర్గాన్ని సైతం ప్రకటించారు. జిల్లా ఎంపిపిల ఫోరం నూతన అధ్యక్షునిగా బాపట్ల జిల్లా ఎంపిపిల తొలిఅధ్యక్షునిగా ఎన్నికైన రాపర్ల నరేంద్రకుమార్‌ను, పూర్వం రాష్ట్ర కన్వీనర్ మేకల హనుమంతరావులను రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఘనంగా సత్కరించారు. ఈ మేరకు నాగార్జున మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని మండలాలు, గ్రామాల అభివృద్ధి కోసం ఎంపిపిలు కృషి చేయాలని ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఎంపిపిల బాపట్ల జిల్లా కన్వీనర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ మంత్రి ఆశిస్సులతో జిల్లా అధ్యక్షపదవి రావటం అదృష్టంగా భావిస్తున్నానని ఎంపిపిల సమస్యల కోసం శక్తివంచనలేకుండా కృషి చేస్తానని వైసిపి బలోపేతం కోసం శ్రమిస్తానని తనను ఎన్నుకున్న ఎంపిపిలకు ధన్యవాదాలు తెలిపారు.



## ఎందరో శిష్యుల మెప్పు పొందిన ప్రొఫెసర్ నాగేశ్వరమ్మ

**పొన్నూరు,మే 30,ప్రభాతవార్త:** వృత్తిని దైవంగా భావించి ఎంతో మంది శిష్యులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత ప్రొఫెసర్ డాక్టర్ నాగేశ్వరమ్మకు దక్కుతుందని పలువురు వక్తలు కొనియాడారు. సిద్ధార్ధ మెడికల్ కళాశాలలో హెచ్‌ఓడిగా ఉద్యోగ విరమణ చేసిన నాగేశ్వరమ్మ వైద్య వృత్తిలో సిద్ధహస్తురాలని కొనియాడారు. వైద్యో నారాయణో హరి: అన్న ఆర్యోక్తి నిలువెత్తు నిదర్శనం నాగేశ్వరమ్మ అన్నారు. పేదలకు సేవ చేస్తూ ప్రభుత్వం ద్వారా ప్రశంసలు అందుకొన్న నాగేశ్వరమ్మ పలువురికి ఆదర్శ కావాలని సూచించారు. 30సంవత్స రాలు వైద్య వృత్తిలో కొనసాగడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సిద్దాబత్తుని నాగేశ్వరమ్మ, తీగల రవీంద్రబాబు దంపతులు సిద్దాబత్తుని శ్రీనివాసచక్రవర్తి, సిద్దాబత్తుని రాజ్‌కుమార్, కుటుంబసభ్యులు, పలువురు దుశ్శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.



# చంద్రబాబువి నిబద్ధతలేని హామీలు

**సత్తెనపల్లి, మే 30 ప్రభాతవార్త :** చంద్రబాబువి నిబద్ధతలేని హామీలని శాసనమండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం అన్నారు. బలహీన వర్గాలకు రాజకీయ గౌరవాన్ని ఇచ్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన సభలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు నిమ్మకాయల రాజ నారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ చంద్రబాబువి నీచమైన ఆలోచనలు అని తెలిపారు. ఉచిత పథకాలంటూ వైకాపాను ఎగతాళి చేసి ఇప్పుడు ఉచిత పథకాలను రెట్టింపు చేస్తానని సిగ్గు లేకుండా ఏ విధంగా హామీ ఇస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిసి విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ తనను ఓడించేందుకే ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. మళ్ళీ ఫ్యాన్ గాలి బలంగా వీస్తుందని తెలిపారు. 40 ఏళ్ళ అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు 45 ఏళ్లు ఉన్న యువకుడు జగన్‌మోహన్‌రెడ్డిని అనుసరించే పరిస్థితి వచ్చిందని మంత్రి అంబటి రాంబాబు వివరించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బిసిలు రాజకీయ నాయకత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, గుంటూరు డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ, పక్కాల సూరిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, ఎంపిపి టి.రాజేశ్వరి, జెడ్పీటీసీ హరీష్, యార్డు ఛైర్మన్ పి.బాబూరావు, మండల కన్వీనర్లు భవనం రాఘవరెడ్డి, శ్రీనివాసరావు, ఎంజెఆర్ ఆర్.లింగారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ళ పాలనలో సంక్షేమం, అభివృద్ధి

**: ఎంపిపి బెల్లంకొండ మీరయ్య**

**పెదకూరపాడు, మే 30 ప్రభాతవార్త :** నాలుగేళ్ళ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు, రాష్ట్రానికి అందాయని ఎంపిపి బెల్లంకొండ మీరయ్య అన్నారు. నాలుగేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పెదకూరపాడులో సంబరాలను మంగళవారం నిర్వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ



సందర్భంగా ఎంపిపి మీరయ్య మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాగులూరి అనీల్, బొత స హనుమంతరావు, బి.కోటేశ్వరరావు, రాజేంద్రబాబు, కంకణాల శివాజీ, సుధాకర్, బాజీ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నంబూరు శంకరరావు షెడ్యూల్

**క్రోసూరు, మే 30 ప్రభాతవార్త :** పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు బెల్లంకొండ మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో కోదండరామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొంటారు. 10 గంటలకు క్రోసూరు మండలంలోని దొడ్లేరు గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటల నుండి వివిధ గ్రామాలలో జరిగే వివాహ వేడుకలకు హాజరౌతారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# గాయత్రీదేవికి ప్రత్యేక పూజలు

**సత్తెనపల్లి, మే 30 ప్రభాతవార్త :** పట్టణంలో వేంచేసియున్న వేదమాత గాయత్రీదేవికి ప్రత్యేక పూజలను మంగళవారం నిర్వహించారు. అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని మేళతాళాలతో పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, అర్చన జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జరిగింది. మహిళలు అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# నవచరిత్రకు నాలుగేళ్ళు - మండలపార్టీ అధ్యక్షులు షరీఫ్

**పెదకూరపాడు, మే 30 ప్రభాతవార్త :** సిఎం జగన్ ప్రమాణస్వీకారానికి నాలుగేళ్ళు పూర్తైన సందర్భంగా మంగళవారం పెదకూరపాడులో సంబరాలను నిర్వహించారు. మండల అధ్యక్షులు షేక్.షరీఫ్ ఈ సందర్భంగా మాట్లాడారు. మరో 40 ఏళ్ళు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పాలన చేస్తారని తెలిపారు. ముఖ్యఅతిథిగా



పాల్గొన్న వీరయ్య కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రజలకు అండగా నిలిచారని, అభివృద్ధిని సాధిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగరడం కాయమన్నారు. మస్తాన్‌షరీఫ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మాగులూరి అనీల్‌కుమార్, బి.హనుమంతరావు, బత్తుల కోటేశ్వరరావు, రాజేంద్రబాబు, కె.శివాజీ, సుధాకర్, బాజీ, సురేంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానానికి బియ్యం విరాళం

**క్రోసూరు, మే 30 ప్రభాతవార్త :** అన్నదానానికి 15 క్వింటాళ్ళ బియ్యాన్ని వట్టికుంట శేషగిరిరావు మంగళవారం అందించారు. వివరాలను దొడ్లేరు గ్రామంలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ 9వ వార్షికోత్స



వాన్ని పురస్కరించుకొని భక్తుల కొరకు ఏర్పాటు చేయుచున్న అన్నదానానికి వట్టికుంట ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 15 క్వింటాళ్ళ బియాన్ని అందజేశారని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని వట్టికుంట శేషగిరిరావు తెలియజేశారు.

# అమరావతిలో బైక్ ర్యాలీ

**అమరావతి, మే 30 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని అమరావతిలో మంగళవారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన నాలుగేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అమరావతి నుండి జిడుగు గ్రామం వరకు బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదాల నాగూర్‌కు డాక్టరేట్

**నకరికల్లు, మే 30 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లుకు చెందిన మాదాల నాగూర్‌కు డాక్టరేట్ లభించింది. తాను చేసిన సేవలకు గుర్తింపునిస్తూ టాటా హెల్ మణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ కాకుమాను జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టరేట్‌ను అందించారని ఆయన తెలిపారు. వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించిన తనకు మనం ఫౌండేషన్, గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ ఐఎన్సీ సంయుక్తంగా డాక్టరేట్‌ను ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్




బిషప్ అంబ్ ప్రొఫెసర్ డాక్టర్ అడే హెరాల్డ్, వ్యవస్థాపకులు డాక్టర్ కె.చక్రవర్తి, సినీ నిర్మాత ఎం.ఆర్.చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేటియువత గ్రూప్ ద్వారా మిత్రుల సహాయంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టరేట్ పొందిన నాగూర్ తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నరసరావుపేట, మే 30 ప్రభాతవార్త :** నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు - భూరక్ష పథకం ద్వారా జరుగుతున్న కార్యక్రమాన్ని ఆయన సమీక్షించారు. రీ సర్వే కార్యక్రమం వంద శాతం పూర్తి చేసేందుకు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారు. రీ సర్వే జరిగిన గ్రామాలకు సంబంధించి ఆన్‌లైన్ ప్రక్రియ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నరసరావుపేట మండల పరిధిలో 14 గ్రామాలు ఉండగా 11



గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. భూ హక్కు పత్రాలను జూన్ చివరి నాటికి అందజేయాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. రీ సర్వే నిర్వహించాల్సి ఉన్న మిగిలిన మూడు గ్రామాలలోనూ వేగంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు, ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, సర్వేయర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో వైకాపాకు మతిభ్రమించింది

**నరసరావుపేట, మే 30 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో వైకాపాకు మతిభ్రమించిందని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. వైకాపా నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. తమ మంత్రిత్వశాఖలను సక్రమంగా నిర్వహించలేని మంత్రులు చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. యువనాయకులు లోకేష్‌పై అర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. తమశాఖలను పూర్తిగా మంత్రులు గాలికి వదిలేశారని, తమ మేనిఫెస్టోతో వైకాపాకు భయం పట్టుకుందన్నారు. అంబటి రాంబాబు మంత్రిగా ఏంచేశాడో కూడా ఆయనకే తెలియదన్నారు. పోలవరానికి ఎన్ని గేట్లు ఉంటాయో కూడా తెలియదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.64 వేల కోట్లు



చంద్రబాబు ఖర్చు చేశారని గుర్తు చేశారు. పేదలను ధనవంతులను చేస్తామని టిడిపి చెప్తే ఎందుకు భయమన్నారు. బిసిల నిధులను దారి మళ్ళించారని తెలిపారు. మంత్రి కాకాని చివరకు కోర్టులో ఉన్న ఫైళ్ళు చోరీ చేశారని ఆరోపించారు. మద్యంతో రాష్ట్రంలో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. సంపద సృష్టించిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. తమ మేనిఫెస్టో వెబ్‌సైట్‌లో కాదని ప్రజల గుండెల్లో ఉందని జి.వి.ఆంజనేయులు తెలిపారు.

# బాధితులకు అండగా నిలుస్తాం : డాక్టర్ అరవింద్‌బాబు

**రొంపిచర్ల, మే 30 ప్రభాతవార్త :** మండలంలోని అలవాల గ్రామంలో గాలివాన కారణంగా దెబ్బతిన్న ఇళ్ళను మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు అండగా నిలుస్తామని తెలిపారు.



గాలివాన కారణంగా రేకుల ఇళ్ళు కూలిపోయిందని, పండించిన వరి ధాన్యం పాడైపోయిందన్నారు. ఎస్సీ కాలనీలో జరిగిన ఈ నష్టంతో బాధితులు యర్రబాబు, వెంకాయమ్మ అన్ని కోల్పోయారని తెలిపారు. వారిని అన్ని విధాలా ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని డాక్టర్ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# ఎన్ఇసి కళాశాల విద్యార్థుల రక్తదానం...

**నరసరావుపేట, మే 30 ప్రభాతవార్త :** స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఎన్ఇసి విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. మెగా రక్తదాన శిబిరంలో 90 మంది ఎన్ఇసి విద్యార్థులు రక్తదానం చేయడం




సంతోషమన్నారు. మానవ రక్తానికి ప్రత్యామ్నాయం లేదన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగానికి గొడ్డలి పెట్టు

**రొంపిచర్ల, మే 30 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వ్యవసాయ రంగానికి గొడ్డలిపెట్టు అని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ అన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాల వలన వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రొంపిచర్లలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు ప్రసాద్‌తో పాటు కాసా రాంబాబు, శ్రీనివాసరావు, వైదన వెంకట్, మధుసూదనరావు, గెల్లి సుబ్బారెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే నెల 13,14,15 తేదీలలో ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో జరిగే రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనం జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. స్వామినాథన్ కమీషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

**నరసరావుపేట, మే 30 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న త్రికోటేశ్వరస్వామిని మంగళవారం బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఈఓ వేమూరి గోపి, ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. కోటప్పకొండ దిగువున మెట్ల మార్గ ంలో ఉన్న సిద్ధి గణపతిస్వామివారిని ఆయన



దర్శించుకున్నారు. అనంతరం త్రికోటేశ్వరస్వామిని దర్శించుకొని పంచామృత అభిషేకంలో పాల్గొన్నారు. విశేష పూజలను నిర్వహించారు. స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను, స్వామివారి చిత్రపటాన్ని ఈఓ వేమూరి గోపి ఎమ్మెల్యే కోన రఘుపతికి అందజేశారు. ఎమ్మెల్యే రఘుపతి మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఆయన ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతోలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రముఖులు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, న్యాయవాది శ్రీగిరిరాజు నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, సతీష్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూజెండ్ల రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనుల్లో డొల్లతనం

**వినుకొండ,మే30,ప్రభాతవార్త:** పట్టణంలో ఇటీవల నిర్మించిన నూజెండ్ల రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనుల్లో భారీగానే అ క్రమాలు చోటు చేసుకున్నాయని పనులు నాసిరకంగా ఉన్నాయంటూ ఆరోపణలు పెద్ద ఎత్తునే వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం కురిసిన కొద్దిపాటి వర్షానికే బ్రిడ్జి పై నీరు లీకై అండర్ గ్రౌండ్‌కు చేరి తటాకాన్ని తలపించింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు పెదవి విరుస్తున్నారు. భారీ నిధులు ఖర్చు చేసి పనులు చేపట్టినప్పటికీ పనుల్లో మాత్రం డొల్లతనం కొట్టొచ్చినట్లుగా



కనబడుతుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా వినుకొండ-నూజెండ్ల రోడ్డుకు ఒక రైల్వే అండర్ బ్రిడ్జి, వినుకొండ-ఏనుగుపాలెం రోడ్డుకి మరొక రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపధ్యంలో నూజెండ్ల రైల్వే గేట్‌ను తొలగించి చాలా కాలం నుంచే నిర్మాణ పనులు చేస్తున్నారు. అయితే మొదటి నుంచే నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ప్రజా సౌకర్యార్థం చేపట్టే ఇటువంటి నిర్మాణాలపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపాలు భవిష్యత్‌లో ప్రమాదాలకు దారితీస్తాయి. ఏది ఏమైనా ప్రారంభానికి ముందే విమర్శలపాలవుతన్న ఈ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనుల్లో ఉన్న లోపాలను గుర్తించి సరి చేసి ప్రజలకు భవిష్యత్‌లో ఏ సమస్యా తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉంది.

# నూజెండ్ల మండల సర్వసభ్య సమావేశం

**నూజెండ్ల,మే30,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మేడం జయరామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం కొనసాగింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, కరెంటు సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజాప్రతినిధులు అధికారులు, సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే గ్రామోదయం కార్యక్రమ నిర్వహణ ముందస్తుగా తెలియజేయాలని



సభ్యులు కోరారు. ఎంపిపి జయరామిడ్డి మాట్లాడుతూ ఈపివోఆర్‌డి ఆధ్వర్యంలో ప్రతే ్యక పారిశుద్ధ్య కార్య్రమకాలు గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు. తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఎంపిడివో జిలానీబాష, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసాయి జూనియర్ కాలేజిని సందర్శించిన ఎమ్మెల్యే కోన రఘుపతి

**వినుకొండ,మే30,ప్రభాతవార్త:** పట్టణంలోని విశ్వసాయి జూనియర్ కళాశాలను బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి సందర్శించారు. ఈ సందర్భంగా కాలేజి డైరెక్టర్ యడవల్లి శ్రీనివాసశర్మ, ప్రిన్సిపల్ శ్రీవల్లి పావనీ, అధ్యాపక బృందం ఆయనకు ఘన



స్వాగతం పలికారు. కాలేజి విద్యార్థులు ఇటీవల సాధించిన విజయాలను గూర్చి తెలుసుకొని వారిని అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. కాలేజి పూర్వ విద్యార్థి, కబడ్డీ క్రీడాకారుడు మంజునాథ్‌ను అభినందించారు.

# ఘనంగా ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ

**నూజెండ్ల,మే30,ప్రభాతవార్త:** మండలంలోని ఐనవోలు గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ ఘనంగా జరిగింది. తిరునాళ్ళ సందర్భంగా వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రసన్నాంజనేయస్వామి వారి



ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట పలు సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆంజనేయవిలాస్ నిర్వాహకులు సూరిబాబుకు డాక్టరేట్

**వినుకొండ,మే30,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన శ్రీ ఆంజనేయవిలాస్ హోటల్ నిర్వాహకులు ఇమ్మిడిశెట్టి సూరిబాబుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటి డాక్టరేట్ (ఎక్స్‌లెన్స్ అచీఫ్‌మెంట్) అవార్డు ప్రధానం చేసి ఘనంగా సత్కరించింది. రుచి, శుచితో కూడిన నాణ్యమైన హోటల్ నిర్వహణతోపాటు



సుదీర్ఘకాలంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తు పేద ప్రజలకు సహాయ, సహకారాలు అందిస్తున్న ఇమ్మిడిశెట్టి సూరిబాబు ఆదర్శనీయ సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. చెన్నె పట్టణంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో సూరిబాబును ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# త్రిపురాపురం గ్రామ సర్పంచ్‌గా గొట్టం బ్రహ్మారెడ్డి నియామకం

**నూజెండ్ల,మే30,ప్రభాతవార్త:** మండలంలోని త్రిపురాపురం గ్రామ సర్పంచ్‌గా గొట్టం బ్రహ్మారెడ్డి నియామకం జరిగింది. ఈ మేరకు ఎంపిడివో షేక్ జిలానీబాష నియామక పత్రాన్ని బ్రహ్మారెడ్డికి అందజేశారు. పంచాయితీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా బ్రహ్మారెడ్డి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా



ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, ములకలూరు సర్పంచ్ కంచర్లబాబు, నాగిరెడ్డిపల్లి సర ్పంచ్ పరమి శేషు, తలార్లపల్లి సర్పంచ్ కొండలు, మండల వైకాపా సీనియర్ నాయకులు జడ్డా రామయ్య, తదితరులు బ్రహ్మారెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# మంత్రి అంబటి పరామర్శ

**సత్తెనపల్లి, మే 30 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణ ఎస్సీ విభాగం నాయకులు కోడిరెక్క దేవదాసును రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు మంగళవారం పరామర్శించారు. దేవదాసు గుంటూరు నగరంలోని కారుమూరి వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న



మ ంత్రి అంబటి రాంబాబు, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణలు దేవదాసును పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# తెలుగు మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబుకు పాలాభిషేకం

**సత్తెనపల్లి, మే 30 ప్రభాతవార్త :** తెలుగు మహిళల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు భీమినేని వందనాదేవి మాట్లాడుతూ నిరంకుశ పాలనకు రాష్ట్రంలో చరమగీతం పాడేందుకు చంద్రబాబు మేనిఫెస్టోను ప్రకటించారని తెలిపారు. చంద్రబాబు మేనిఫెస్టోను రాష్ట్రంలోని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని నాయకులు భీమినేని వందనాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రెపాటి సుశీల, సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, అట్లూరి పుల్లమ్మ, ఎం.సంధ్యారాణి, విజయలక్ష్మి, పూర్ణమ్మ, అనసూయమ్మ, సంధ్య, సీత, భారతీ, వెంకటరత్నం పాల్గొన్నారు.

# సిఎంగా జగనన్న సంతకంతో రాష్ట్రం, ప్రజల రూపురేఖలు మారిపోయాయి

**- నాలుగేళ్ళ సంబరాలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

**నరసరావుపేట, మే 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణం చేసి నాలుగేళ్ళు పూర్తైందని, ఆయన సంతకం రాష్ట్ర భవిష్యత్తును, ప్రజల జీవితాలను, పేదల కుటుంబాల పరిస్థితిని పూర్తిగా మార్చివేసిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాలుగేళ్ళ సంబరాలను నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన వీధుల్లో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రక విజయానికి నాలుగేళ్ళు పూర్తైందన్నారు. చంద్రబాబు కపట నాటకాలు ఆడుతున్నారని, సొంత మామను వెన్నుపోటు పొడిచి మనోవేదనకు గురి చేసి ఆయన చనిపోయేందుకు కారణమయ్యాడని తెలిపారు. మహానాడులో మేనిఫెస్టో ఫేజ్-1 విడుదల చేశారని, ఇంకెన్ని ఫేజ్‌లలో ప్రజలకు మోసపూరిత వాగ్దానాలతో హామీలు ఇస్తారో చూడాలన్నారు. 2014 ఎన్నికల్లో 650 వాగ్ధానాలు చేసి కనీసం పట్టుమని 10 హామీలు కూడా అమలు చేయలేదన్నారు. ఆయన అధికారంలో ఉన్న సమయంలో శంఖుస్థాపనలు మినహాయించి పనులు ఏవీ జరగలేదన్నారు. 40 ఏళ్ళ అనుభవం అంటూ చెప్పుకునే చంద్రబాబు ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదన్నారు. ప్రజలకు మేనిఫెస్టోను చెప్పి దానిని ఇంటర్‌నెట్ నుంచి పది నిమిషాల్లో మాయం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. నిరుద్యోగ భతి, ఇంటికో ఉద్యోగం అప్పుడు ఎందుకు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 98 శాతం హామీలను నెరవేర్చారని, ఈ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, నా వల్ల మీకు మేలు జరిగితేనే ఆశీర్వదించండి అని ధైర్యంగా చెప్పగలిగిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. 26 జిల్లాలను ఏర్పాటు చేసి విప్లవాత్మకమైన మార్పులతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, కొమ్మసాని కమలాకరరెడ్డి, పార్టీలోని వివిధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్పోరేషన్ డైరెక్టర్లతో పాటు రక్తదాన శిబిరంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల మురళి, రాము తదితరులు పాల్గొన్నారు.



## మ్యాక్స్‌కేర్‌లో వృద్ధురాలి ప్రాణాలను నిలిపిన వైద్యులు

**నరసరావుపేట టౌన్, మే 30 ప్రభాతవార్త :** పట్టణంలోని మ్యాక్స్ కేర్ సూపర్ స్పెషాలిటీ (సాయితిరుమల) హాస్పటల్‌లో బాలమ్మ అనే వృద్ధురాలికి సంబంధించి వైద్యసేవలను అందించి ఆమె ప్రాణాలను వైద్యులు, సిబ్బంది కాపాడారు. చెన్నాయపాలెం గ్రామానికి చెందిన బాలమ్మ ఆహారం తీసుకునే క్రమంలో చికెన్ ఎముక గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో ఆమె తీవ్రంగా ఇబ్బంది పడింది. ఆహారం తీసుకోవడం కష్టంగా మారింది. కుటుంబసభ్యులు ఆమెను మ్యాక్స్ కేర్ హాస్పటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు డాక్టర్ మన్నే గౌతమ్, వారి సిబ్బంది విజయవంతంగా ఎముకను తొలగించారు. దీంతో వృద్ధురాలు ప్రాణపాయం నుండి బయట పడింది. వృద్ధురాలు బాలమ్మతో పాటు కుటుంబసభ్యులు డాక్టర్ మన్నే గౌతమ్‌కు, హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకటరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఇస్తిమా కార్యక్రమానికి అన్ని విధాల సహకరిస్తా

**ఎమ్మెల్యే పీఆర్కే**

**మాచర్ల, మే 30 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో తెలుగురాష్ట్రాల పరిధిలో నిర్వహించ తలపెట్టిన ఇస్తిమా కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే అన్నారు. ఇస్తిమా కార్యక్రమం నిర్వహణకు మంగళవారం పట్టణ శివారులోని ఎల్‌సీకే ఫ్యాక్టరీ సమీపంలోని స్థలాన్ని ఎమ్మెల్యే పీఆర్కే ముస్లిం పెద్దలతో కలిసి పరిశీలించారు. ఇస్తిమా కార్యక్రమం కోసం అన్ని వసతులను సమకూరుస్తామన్నారు. అనంతరం ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**మాచర్ల, మే 30 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీపాతపాటమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బొప్పన రామకోటేశ్వరరావు మెమోరియల్ ఆసుపత్రి వైద్యుడు హర్ష చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం, హర్షణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంథం చిన్నాని, గుండా కాశీ విశ్వనాథం, మల్లికార్జున, చింతపల్లి కొండలు, కనకం హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.




## 'సిఎం జగన్ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల అభివృద్ధి'

**గుంటూరు విద్య, మే 30, ప్రభాతవార్త** :గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రమాణ స్వీకారం చేసుకొని నేటితో నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జగన్మోహనరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్టార్ మస్తాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిందన్నారు. మైనార్టీల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి మైనార్టీల అభివృద్ధి కొరకు కృషిచేసిన వ్యక్తి జగన్మోహనరెడ్డి అన్నారు. వక్ఫ్‌బోర్డు జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని, వక్ఫ్‌బోర్డు మెంబర్లు మున్నా, ఉమ్మర్ ఆలీ, మైనార్టీ నాయకులు అబ్దుల్లా, ఇబ్రహీం, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.



## 'సాహిత్య ఉద్యమనాయకుడు,పరిపాలనాదక్షుడు కేతు విశ్వనాథరెడ్డి'

**గుంటూరు కల్చరల్, మే 30, ప్రభాతవార్త :** ఉత్తమ కథారచయితగా,సాహిత్య ఉద్యమ నాయకుడిగా,పరిపాలనా దక్షుడిగా బహుముఖ కృషిని కొనసాగించిన కేతు విశ్వనాథరెడ్డి మృతి ప్రగతిశీల సాహిత్యానికి తీరని నష్టమని అవగాహన సంస్థ సభ్యులు నివాళులరి ్పంచారు.కార్యక్రమంలో తెలుగు పండితులు రాజన్న మాస్టారు మాట్లాడుతూ మంచి అధ్యాపకుడి గా, పరిశోధకుడి గా,పాత్రికేయు డిగా, బహుశాస్త్రవేత్తగా కథకుడిగా, విమర్శకుడిగా,అనేక ప్రక్రియల్లో గణనీయమైన కృషిచేసిన కేతు విశ్వనాథరెడ్డి అకాలమరణాన్ని సాహిత్యలోకం జీర్ణించుకోలేకపోతుందన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కథకునిగా,పరిశోధకునిగా నిరంతర సృజనశీలిగా సుప్రసిద్ధులైన ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి మృతి ప్రగతిశీల సాహిత్యానికి తీరని నష్టమని ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు.తొలుత కేతు విశ్వనాథరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య,సుజాత,తదితరులు నివాళులర్పించారు.



# అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

**-'గడపగడపకు కార్యక్రమం'లో ఎమ్మెల్యే పీఆర్కే**

**కారంపూడి, మే 30 ప్రభాతవార్త:** అమలు కాని హామీలతో ప్రజలను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మోసం చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం 36వ సచివాలయం పరిధిలో 139వ రోజున గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే పీఆర్కేకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలను మోసం చేశారని, ప్రజలు ఆయన్ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మహానాడులో రైతులకు, మహిళలకు, యువతకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుగానే ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారని, ఒక్క హామీని కూడా నెరవేర్చలేరని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే ఘనత వైసీపీ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో 175 నియోజకవర్గాలో వైసీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ నేతలతో కలిసి కేక్‌ను కట్ చేశారు. ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అక్బర్ జానీబాషా, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, కొమెర పిచ్చయ్య, చల్లా ప్రసాద్, కరాలపాటి సుబ్బారావు, చీతిరాల వెంకటకోటేశ్వరరావు, అల్లు వెంకటేశ్వరరెడ్డి, పాతూరి రామిరెడ్డి, మిత్తింటి సాంబశివరావు, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పీఆర్‌ఏఈ శ్రీనివాసరెడ్డి, ఏపీవో ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శులు కసిన్యానాయక్, వీఆర్వో కృష్ణ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వర్షంతో ఊరట!

**కారంపూడి, మే 30 ప్రభాతవార్త:** సూర్య భగవానుని తాపానికి ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు మంగళవారం కురిసిన వర్షానికి ఊరట చెందారు. ఒక్కసారిగా కారుమబ్బులు కమ్మి ఏకధాటిగా వర్షం పడడం, ఎండ వేడి నుంచి ఉపశాంతి పొందినట్లయింది. ప్రతి రోజూ ప్రచండ భానుడు ఉగ్రరూపం దాల్చడం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఎండ వేడి ఉక్కపోతలతో విలవిల్లాడిన ప్రజలు ఒక్కసారిగా కురిసిన వర్షానికి ఊపిరి పీల్చుకున్నట్లయింది. వర్షం కురవడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా రహదారులు జలమయమయ్యాయి. రోహిణి కార్తె మరో పది రోజులపాటు ఉండడం, ఈలోపే వర్షం పడడం వలన ప్రజల్లో ఆనందం వెల్లివెత్తింది.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**- నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి**

**కారంపూడి, మే 30 ప్రభాతవార్త:** టీడీపీ కార్యకర్తలకు ఆపద వస్తే ఎప్పుడూ అండగా ఉంటానని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం కారంపూడిలోని వినుకొండ రోడ్డులో ఉన్న వడ్డెర కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లో ఇల్లు దగ్ధమైన బత్తుల మరియమ్మ గృహాన్ని ఆయన పరిశీలించారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. పట్టణ టీడీపీ నాయకుల సాయంతో రూ. 50 వేలు ఆర్థికసాయం అందించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పక్కా గృహం కేటాయిస్తామని హామీనిచ్చారు. ఒప్పిచర్ల గ్రామానికి వెళ్లి మండల మాజీ అధ్యక్షుడు పంగులూరి వెంకటనరసయ్య మాతృమూర్తి యశోదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆపదలో ఉన్న ప్రతి టీడీపీ కార్యకర్తను ఆదుకుంటామని, 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, ప్రతి పేదవాడు లక్షాధికారి అవుతాడని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో చంద్రన్న వరాలజల్లు కురిపించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, గోళ్ల సురేష్ యాదవ్, బొల్నేడి శ్రీనివాసరావు, రాముడు, బొల్నేడి కోటి, ఎస్‌పీఆర్ కృష్ణ, కాసుల శంకర్, కటికల బాలకృష్ణ, తోట నరసింహారావు, తండా మస్తాన్ జాని, బొల్నేడి హరికృష్ణ, చికెన్ కొట్టు జానీబాషా, షేక్ నన్నేసా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తిరుపతమ్మ సమేత గోపయ్య కల్యాణం

**కారంపూడి, మే 30 ప్రభాతవార్త:** మండలంలోని బ్రహ్మానాయుడు కాలనీలో వేంచేసియున్న తిరుపతమ్మ సమేత గోపయ్య కల్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగవైభవంగా జరిగింది. ఉదయం నుంచే దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. దేవస్థానంలో తిరుపతమ్మ సమేత గోపయ్య కల్యాణాన్ని ఆలయ పూజారి పోతురాజు స్వామి నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మంది పాల్గొన్నారు. కల్యాణం సందర్భంగా మహిళలు కోలాటం నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా తెదేపా

**నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి**


**మాచర్ల, మే 30 ప్రభాతవార్త:** మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా తెదేపా ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని చంద్రబాబునాయుడు మరోసారి నిరూపించారని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం రెంటచింతల మండలం మల్లవరంలో జరిగిన ఓ శుభకార్యానికి బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న బ్రహ్మారెడ్డికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మేనిఫేస్టోలో చంద్రబాబునాయుడు మహిళలు, నిరుద్యోగులకు పెద్దపీట వేయడాన్ని పురస్కరించుకొని చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.18 నుంచి 59 సంవత్సరాలలోపు మహిళలకు నెలకు రూ. 1500 జమ చేస్తారన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నారో అంత మంది పిల్లలకు సంవత్సరానికి రూ. 15 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తారని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి రూ. 20 వేలు, నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ప్రకటించారన్నారు. బ్రహ్మారెడ్డి వెంట టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



## గ్రామీణ రహదారులకు మోక్షమెప్పుడు..?

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి**

**మాచర్ల, మే 30 ప్రభాతవార్త:** హ్యాట్రిక్ ఎమ్మెల్యే గారు.. గ్రామీణ రహదారులకు మోక్షమెప్పుడు అంటూ కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాము కొద్ది రోజులుగా నియోజకవర్గ పరిధిలో పాదయాత్రలు నిర్వహించామని, గ్రామీణ ప్రాంత రహదారుల దుస్థితిని ప్రత్యక్షంగా చూశామని అన్నారు. నియోజకవర్గంలోని మాచర్ల-జమ్మలమడక, మల్లవరం-జెట్టిపాలెం, కంచరగుంట-మంగాపురంతండా రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే రహదారులను పునరుద్ధరించాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట చిమటా వెంకటేశ్వర్లు, షేక్ బాబు, రాగిడి ప్రతాప్‌బాబు తదితరులు ఉన్నారు.



# ప్రజలు నమ్మేది జగనన్ననే రాజకీయాలలో విశ్వసనీయత ముఖ్యం

**: మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త:** ప్రజలు నమ్మేది జగనన్ననే అని రాజకీయాలలో విశ్వనీయత ముఖ్యం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మంగళవారం నరసరావుపేట సెంటర్‌లో గల పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి నాలుగు సంవత్సరాల కాలం పూర్తయిన సందర్భంగా తొలుత వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 98శాతం పూర్తిచేసి ప్రజలలో శభాష్ అనిపించుకున్నామని, మరోవైపు చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల సమయంలో 600కు పైగా హామీలు ఇచ్చి ఒక్క హామీకూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు కనపడనీయకుండా మాయం చేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు మళ్లీ ఆల్‌ఫ్రీ అంటూ ఎన్నికల విన్యాసాలు చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో గతంకంటే మిన్నగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోసారి ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## వైకాపా పేదల పక్షపాతిగా వర్ణించడం మంత్రి అవగాహన రాహిత్యానికి నిదర్శనం

**చిలకలూరిపేట,మే30,ప్రభాతవార్త:** దేశంలోనే అత్యంత ధనిక సిఎంగా గుర్తించబడ్డ జగన్ పేదల పక్షపాతిగా వర్ణించడం మంత్రి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వటాన్ని చంద్రబాబు తప్పు పట్టలేదని, కనీసం 60 గజాలు కూడా ఇంటిస్థలం లేకుంటే నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండదనే ఉద్దేశ్యాన్ని చంద్రబాబు చెపితే దానికి వైసిపివారు తమకు ఇష్టం వచ్చిన రీతిలో దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. రోజుకో అబద్ధాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి బైక్ ర్యాలీలు అని, రోడ్‌షోలు అని, రాస్తారోకోలు అని నానా హంగామా చేసు ్తన్నారని విమర్శించారు. వైసిపి వారికి పేదలమీద ప్రేమ ఉంటే చిలకలూరిపేటలో నాడు పేదలకోసం కట్టిన 5వేల టిడ్కో ఇళ్లను ఇప్పటికి పేదలకు ఇవ్వకుండా శిధిలం చేసేవారా అని ప్రశ్నించారు. నీ నిబద్ధతకు మీరు నాశనం చేసిన టిడ్కో ఇళ్లే సాక్ష్యం అని ప్రత్తిపాటి అన్నారు. నిజంగా సిఎం పేదల పక్షపాతి అయితే ఈ నాలుగేళ్లలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలలో ఎన్ని ఇళ్లు కట్టించారో స్థానిక మంత్రిగారికి తెలిస్తే చెప్పాలని ప్రత్తిపాటి సవాల్ విసిరారు. ఇక్కడ మంత్రికి తెలిసినదల్లా ఇళ్ల స్థలాలకోసం జరిపిన భూముల కొనుగోళ్లలో తన బినామిల ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ఒక ధర, తాను దోచుకోవటానికి మరో రేటు నిర్ణయించి ముందుగానే రైతులవద్ద చెక్కులు తీసుకోవడం వంటి స్కాం గురించి అయితే ఆమెకు బాగా తెలుసునని ప్రత్తిపాటి తెలిపారు. చివరకు వైసిపి ఎంపి మీ చెక్కుల స్కాంపై పిర్యాదు చేస్తే సదరు రైతులవద్ద తీసుకున్న చెక్కులు మరలా వారికి వెనుకకు ఇచ్చిన సంగతి ఇప్పుడే మరచిపోయారా అని ప్రశ్నించారు. ఏటా 5లక్షల ఇళ్లు కడతానని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక 5 ఇళ్లు కూడా కట్టలేదని ఆయన విమర్శించారు.మహానాడులో చంద్రబాబు బాగా నటించారని మంత్రి చేసిన వ్యాఖ్యలపట్ల ప్రత్తిపాటి స్పందిస్తూ ఒకప్పుడు మహనాడులో అద్భుతంగా గొప్పగా నటించింది ఎవరో మంత్రి గుర్తుచేసుకోవాలని ప్రత్తిపాటి తెలిపారు. నాటి రాక్షసుడు నేడు రామచంద్రుడు ఏలా అయ్యాడో ఆమె విజ్ఞతకే వదలివేస్తున్నానని ప్రత్తిపాటి తెలిపారు. పేదలకు 60గజాల స్థలంలో పూర్తిగా ప్రభుత్వ సొమ్ముతో ఇళ్లు కట్టించాలన్నదే తమ నాయకుడి అభిమతం అని, మీరు ఏలాగు ఆ పనిచేయలేరు కాబట్టి 2024 తరువాత మేమే ఆపనిచేసి చూపిస్తామని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరి ంచారు.



## నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట,మే30 ,ప్రభాతవార్త:** నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్వకర్మ పరమేశ్వర వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానమునకు ట్రస్ట్ సిఈఓ గోనుగుంట్ల శివ మంగళవారం రూ1,10,116 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి సభ్యులు తుళ్లూరు సుధాకర్, సిద్దు లక్ష్మణాచార్యులు, వెంకట గోవర్ధన చ ంద్రశేఖర్, తుర్లపాటి వెంకటనగేష్, గజ్జెల బ్రహ్మం పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ట్రస్ ్ట కార్యాలయంలో విద్య, వైద ్య ఖర్చుల నిమిత్తం 27మంది పేదలకు ఒక్కొక్కరికి రూ10వేల వంతున రూ2,70వేలు ఆర్థిక సహాయాన్ని సిఈఓ గోనుగుంట్ల శివ అందించారు. అదేవిధంగా మద్దినగర్‌కు చెందిన షేక్ షఫీ కుమార్తె సల్మా వివాహానికి రూ20వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమాలలో కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాస్, పొన్నం రామాంజనేయులు, డి కోటేశ్వరరావు, పి జాన్, డాక్టర్ కామినేని హరిప్రసాద్, డి వెంకటరత్నం, గంజి మోహన్, గాలం కోటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి, వెంకటసురేష్, శివప్రసాద్, శివశంకర్, సునీల్, అబ్దుల్ మజీద్, షేక్ బాజీ, షేక్ జాన్‌పీరా, ఎం శీతారామయ్య, రాజేష్, లీలా ప్రవీణ్, కోటి, తరుణ్‌సాయి, త్రినాథ్, సుజీత్, శ్రీనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## 5నుంచి గ్రామ గ్రామాన బిజెపి ప్రభుత్వపథకాలు ప్రజలకు వివరణ

**చిలకలూరిపేట,మే30 ,ప్రభాతవార్త:** బిజెపి కార్యాలయంనందు మంగళవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బిజెపి ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 5వతేదినుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పరిపాలన, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓబిసి రాష్ట్ర మోర్చా అధ్యక్షుడు రూపొందించిన నాలుగు కార్యక్రమాలు థ్యాంకూ మోడీజీ, సామాజిక పరిపాలన సంక్షేమం అని వాటిద్వారా ప్రజలకు చేరువయ్యే విధంగా విస్తృతంగా ప్రజలకు తెలియచేయటానికి చేసే కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె కళ్యాణదుర్గారావు, ఎ వెంకటేశ్వరరావు, ఎ లక్ష్మణ్, కె బ్రహ్మానందం, వి వంశీధర్, జి బాలకృష్ణ, రాయుడు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## పిడుగు పాటుకు గొర్రెపొటేళ్లు మృతి

**యడ్లపాడు, మే 30, ప్రభాతవార్త :** పిడుగుపాటుకు గొర్రె పొటేళ్ళు మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం సమయంలో చోటుచేసు కుంది. మండల పరిదిలోని ఉన్నవ గ్రామానికి చెందిన యలగాల నాగరాజు మూడు మేకలు, ఒక పోతు, యలగాల సాయిబాబు ఒకపోతు, గోగుల పున్నారావు మేక ఒకటి, శ్రీను మేక ఒకటి, మెట్టల పరమేశ్వరరావు మేక ఒకటి, తోకల శివకోటేశ్వరరావు పోతు ఒకటి మృతి చెందాయని, వీరందరూ గొర్రెల మందను తొలుకొని ఉన్నవ మరియు కొప్పర్రు గ్రామాల మధ్య పొలాలలో మేపుతున్న సమయంలో మంద నుండి విడిపోయి చెట్టుక్రిందకు చేరుకున్న జీవాల మీద పిడుగు పడటంతో అవి అక్కడి కక్కడే మృతి చెందాయని, పోతుల విలువ ఒకటి వచ్చి 20వేలు, మేక ఒకటి వచ్చి 15వేల రూపాయలవరకు పలుకుతుందని తెలిపారు.

## కరాటేలో మాచర్ల అకాడమీ విద్యార్థికి స్వర్ణం

**మాచర్ల, మే 30 ప్రభాతవార్త:** చిలకలూరిపేటలోని గ్రీన్ వ్యాలీ మోడల్ స్కూల్‌లో గత సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే బ్లాక్ బెల్ట్ పోటీల్లో మాచర్ల పట్టణంలోని శ్రీగురు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి విద్యార్థి డమరుకం కృష్ణ మనోహర్ గోల్డ్ మెడల్ సాధించాడు. 15 సంవత్సరాల బాలుర విభాగం పోటీల్లో ఈ ఘనత సాధించాడు. ఇదే అకాడమికి చెందిన భవజేశ్వర్ రెండో స్థానంలో నిలిచాడు. అలాగే 14 సంవత్సరాల బాలికల విభాగంలో పర్ణిక, రేణుశ్రీలు ద్వితీయం సాధించారు. మంగళవారం వీరిని అకాడమిలో అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజా, బాలు, నాగకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కల్లోలిత మణిపూర్ సందర్శనకు అనుమతివ్వండి
# కేంద్రానికి పశ్చిమబెంగాల్ సిఎం మమతాబెనర్జీ లేఖ

**కోల్‌కతా, మే 30:** ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను సందర్శించేందుకు అనుమతి కోరుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కేంద్రానికి లేఖ రాసినట్లు మంగళవారం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జాతి హింసతో సతమతమవుతున్న ఆ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని వారి పక్షాన నిలబడాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నట్లు ఆయన అన్నారు. హింస, ఆందోళనలతో అట్టుడుకున్న మణిపూర్‌లో పరిస్థితిని టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ నిశితంగా పర్యవేక్షించాలని అనుకుంటున్నారని ఆయన చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో కూడా మణిపూర్ వంటి వివాదాలు సృష్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ గత వారం ఆరోపించారు. పరస్పరం ఘర్షణలకు, హింసకు పాల్పడుతున్న జాతుల మధ్య శాంతిని పునరుద్ధరించడానికి అవసరమైన ఓ పరిష్కారాని కనుగొనేందుకు కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా సోమవారం రాత్రి కల్లోలిత మణిపూర్‌కు చేరుకున్నారు. దాదాపు నెల రోజులపాటు జాతి వైరాలు, ఘర్షణలు, పరస్పర హింసతో అట్టుడికిన మణిపూర్‌లో ఇప్పుడిప్పుడే పరిస్థితులు కుదుటపడుతున్న తరుణంలో గత ఆదివారం ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.



## మణిపూర్ పరిస్థితిపై
# రాష్ట్రపతి జోక్యం కోరిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మే 30:** హింసాత్మక చర్యలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో పరిస్థితిని చక్కబరిచేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే జోక్యంచేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి విజ్ఞప్తిచేసారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం 12 డిమాండ్లతోకూడిన విజ్ఞప్తిపత్రాన్ని రాష్ట్రపతికి అందచేసింది. రాష్ట్రంలో వెంటనే శాంతిసామరస్య వాతావరణం నెలకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గుర్తుచేసింది. పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడంలో అనేక లోపాలున్నాయని, తొలినాళ్లలోనే హింసను కట్టడిచేయాల్సి ఉందని వారు చెప్పారు. ఇపుడు వాటన్నింటినీ లెక్కపెట్టుకోవడం కాదని, తక్షణమే పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, రాష్ట్రంలో శాంతి సామరస్య వాతావరణాన్ని ఏర్పాటుచేయాలని వారు కోరారు. మణిపూర్‌లో చెలరేగిన హింసకు పరిష్కారం చూపించాలన్నారు. ఉన్నతస్థాయి విచారణకమిషన్‌ను వెంటనే ఏర్పాటుచేయాలని, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కోరారు. వెంటనే ఈశాన్యరాష్ట్రంలో సుస్థిర శాంతి వాతావరణం ఏర్పడేటట్లు చర్యలు తీసుకోవాలని ఈమేరకు కేంద్రానికి ఆదేశాలు జారీచేయాలని కాంగ్రెస్ బృందం కోరింది. రాష్ట్రప్రభుత్వం కూడా పునరావాసశిబిరాలు ఏర్పాటుచేసి వారికి ఆరోగ్యవసతి కల్పించాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని పార్టీరహితంగా మణిపూం ̔ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. మణిపూర్ ప్రభుత్వానికి రాజ్యాంగ పరంగా ఉన్న రక్షణను కొనసాగించాలని, వివిధ జాతుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు కృషిచేయాలని, చర్చలద్వారానే సమస్యకు పరిష్కారం చూపించాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు చేపట్టే చర్యలకు కాంగ్రెస్ పార్టీ నిరంతరంమ ద్దతిస్తుందని, మణిపూర్‌లో సాధారణపరిస్థితులు నెలకొనేందుకు ఎలాంటి కార్యాచరణకైనా మద్దతునిస్తుందన్నారు. ఖర్గేతోపాటు మాజీ ముఖ్యమంత్రి ఇబోబిసింగ్, కాంగ్రెస్‌నేత ముకుల్ వాస్నిక్, మాజీ డిప్యూటి సిఎం గైకాన్‌గం, పిసిసి అధ్యక్షుడు కీషమ్ మేఘచంద్రసింగ్‌లతోపాటు ఎఐసిసి మణిపూర్ ఇన్‌ఛార్జి భక్తచరణ్‌దాస్‌లు కూడా పాల్గొన్నారు. తర్వాత మీడియా సమావేశంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ విభజన రాజకీయాలవల్లనే ఈపరిస్థితులు దాపురించాయని విమర్శించారు. బిజెపి ఉద్దేశ్య పూర్వక విధివిధానాలే అశాంతికి కారణమన్నారు. గడచిన 22 ఏళ్లలో రెండోసారి మణిపూర్‌లో అల్లర్లుచోటుచేసుకున్నాయన్నారు. 2001లో వాజ్‌పేయి హాంలో ఒకసారి జరిగితే మళ్లీ 2023లో మోడీ హయాంలో ఉన్నకాలంలోనే ఘర్షణలు చెలరేగాయన్నారు. బిజెపి రాజకీయాలు, సిద్ధాంతాల వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మణిపూర్‌ను విభజించి చిచ్చుపెడుతోందని ఆరోపించారు. అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. వందలాదిఇళ్లు తగులబెట్టారని ఆరోపించారు. వేలాదిగా ప్రజలు శరణార్థులుగా ఇతర రాష్ట్రాలకువెళ్లిపోయారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ బిజె పి డివైడ్ అండ్ రూల్ విధానమే ఈ ముప్పుకు కారణమని ఆయన అన్నారు. మిలిటెంట్‌గ్రూపుల వల్లనే 15 నెలలక్రితం బిజెపి భారీ మెజార్టీతో రాష్ట్రం లో గెలుపును సాధించిందని, ఎన్నికల్లో గెలుపు కోసం మిలిటెంట్లతో రాజీపడిందని రమేష్ ఎద్దేవా చేసారు.




## ఎయిరిండియా విమానంలో క్రూ సిబ్బందిపై ప్యాసింజర్ దాడి

**న్యూఢిల్లీ,మే 30:** గోవానుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండియా విమానంలో ఒకప్రయాణీకుడు క్రూసిబ్బందిపై దాడిచేసాడు. దీనితో సిబ్బంది ఆ వ్యక్తిని విమానం ఢిల్లీఎయిర్‌పోర్టుకు చేరుకోగానే సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. విమానాల్లో ఇటీవలికాలంలోప్రయాణీకుల అసహజవైఖరికి పాల్పడుతున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. ప్రస్తుత సంఘటన గోవా నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్‌ఇండియా 882 విమానంలో జరిగింది. ప్రయాణీకుడు ముందు క్రూసిబ్బందిని దూషించాడు. ఆతర్వాత సిబ్బందిలో ఒకరిని భౌతికంగా హింసించాడని ఆరోపించారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు విమానం ల్యాండ్ అయిన తర్వాతకూడా ఈప్రయాణీకుడు ఇదే తీరుతో వ్యవహరిస్తుండటంతోసెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. అలాగే ఈసంఘటనపై డిజిసిఎకు కూడా వివరించినటున లెయిర్‌ఇండియా ప్రతినిధి ఒకరు వెల్లడించారు. అంతకుముందు ఇదేనెలలో ఎయిర్ ఇండియా రెండేళ్ల పాటు ఒక వ్యక్తికి రాకపోకలపై నిషేధాన్ని విధించింది.

## హిమాచల్ హైకోర్టు సిజెగా ఎంఎస్‌రామచంద్రరావు బాధ్యతల స్వీకరణ

**సిమ్లా, మే 30:** హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ మామిడన్న సత్యరత్న శ్రీరామచంద్రరావు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా 28వ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా ఆయనచేత ప్రమాణంచేయించారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ షుకూ కూడా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ప్రభోద్‌సక్సేనా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పర్య వేక్షించారు. భారత రాష్ట్రపతి చేసిన నోటిఫికేషన్‌ను ఆయన హిందీ ఆంగ్ల భాషల్లో చదివి వినిపించారు. 1966 ఆగస్టు ఏడవ తేదీ హైదరాబాద్‌లోజన్మించిన జస్టిస్ రావ్ బిఎస్‌ఇ గణితంలో భావన్స్ న్యూసైన్స్ కళాశాలలో చదివారు. ఉస్మానియానుంచి ఎల్‌ఎల్‌బిని1989లో చదివారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం జగన్నాథరావు కుమారుడయిన ఎంఎస్‌ఆర్ 1989లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఆ తర్వాత యుకె కేంబ్రిడ్జి వర్సిటీనుంచి 1991లో ఎల్‌ఎల్‌ఎం డిగ్రీని పూర్తిచేసారు. ఆనయ తండ్రి జగన్నాథరావు భారత లాకమిషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ఎల్‌ఎల్‌ఎం కోర్సు చదివేందుకు ఆయన అంతర్జాతీయ ఉపకారవేతనం కూడా పొందారు. పెగాసస్ ఉపకారవేతనాలు కూడా లండన్‌లోని స్కాలర్‌షిప్‌ట్రస్టు ఆయనకు అందించింది. 2912లో జస్టిస్ ఎంఎస్‌రామచంద్రరావు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టుకు కొంతకాలం తాత్కాలిక సిజెగా కూడాపనిచేసారు. పంజాబ్ హర్యానా హైకోర్టుల్లో న్యాయమూర్తిగాపనిచేసారు. ఆయన తాత కూడా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు 1960నుంచి 1961 మధ్యకాలంలో న్యాయమూర్తిగాపనిచేసారు. ప్రమాణస్వీకారం అనంతరం పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో హైకోర్టులోకి ప్రవేశించారు.



## పశ్చిమ దేశాలను కాదని.. పుతిన్‌కు అండగా దక్షిణాఫ్రికా!

**మాస్కో, మే 30:** అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) నుంచి అరెస్టు వారెంట్‌ను ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు పుతిన్ విషయంలో దక్షిణాఫ్రికా కీలక నిర్ణయం తీసుకుంది. తన దేశంలో పుతిన్‌ను అరెస్టు చేయకుండా దౌత్యపరమైన రక్షణ ఇచ్చింది. ఈ యేడాది ఆగస్టులో జరగబోయే బ్రిక్స్ సదస్సుకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ క్రమంలో పుతిన్‌తో పాటు ఆ దేశ ప్రతినిధులకు ఈ రక్షణ కల్పించింది. గత యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను ప్రారంభించింది. ఆ దురాక్రమణపై అంతర్జాతీయంగా వ్యతిరేకత వ్యక్తమవుతూనే ఉంది. ఆ దాడిలో భాగంగా ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై మార్చిలో ఐసిసి అరెస్టు వారెంట్ జారీచేసింది. దీనిని అప్పట్లోనే రష్యా తోసిపుచ్చింది. ఐసిసి సభ్య దేశంగా పుతిన్ తమ దేశం వస్తే, దక్షిణాఫ్రికా అరెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే దీనికి వ్యతిరేకంగా ఆ దేశం తాజా ప్రకటన విడుదల చేసింది. ఇదంతా సాధారణ ప్రక్రియలో భాగమని, తమ దేశంలో జరిగే అంతర్జాతీయ సమావేశాలకు ఈ తరహా నోటీసులు జా రీచేస్తుంటామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా భాగం. ఈ యేడాది బ్రిక్స్ సదస్సులకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇస్తోంది. దీనిలో భాగంగా జూన్1-2 తేదీల్లో కేప్‌టౌన్‌లో బ్రిక్స్ మంత్రిత్వ స్థాయి సమావేశం జరగనుంది. ఆగస్టు 22-24 జోహాన్నెస్‌బర్గ్‌లో 15వ బ్రిక్స్ సదస్సు జరగనుంది. దీనికి పుతిన్ హాజరవుతారనే వార్తలు చర్చకు దారితీశాయి. ఐసిసి ఒప్పందంపై రష్యా సంతకం చేయలేదు. ఐసిసి సభ్య దేశాల్లో పుతిన్ పర్యటించనంతకాలం ఆయన్ను అరెస్టు కుదరదని ఇదివరకే నివేదికలు వెల్లడించాయి.




## మణిపూర్ అల్లర్లలో మృతుల కుటుంబాలకు
# రూ.10 లక్షల సాయం
## హింసాత్మక జిల్లాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి అమిత్‌షా

**ఇంఫాల్, మే 30:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్ అల్లర్లలో మృతిచెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పది లక్షలరూపాయలు ఆర్థికసాయంయప్రకటించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌సా హింసాత్మకంగా ఉన్న జిల్లాల్లో పర్యటించారు. చురచందాపూర్‌జిల్లాలో హోంమంత్రి పర్యటన సందర్భంగా అక్కడి గిరిజన మహిళలు నినాదాలుచేస్తూప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వమే తమ సమస్యకు పరిష్కారంచూపుతుందని పోస్టర్లను పట్టుకుని ప్రదర్శనచేసారు. ఆ తర్వాత ఇంపాల్‌లో పలువురు గిరిజన నేతలనుకూడా కేంద్ర మంత్రి కలుసుకని చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి బీరేంద్రసింగ్ ఇతర సీనియర్ అధికారులతో పరిస్థితిపై సమీక్షచేసారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పి సాధారణపరిస్థితులు ఏర్పడందుకు ప్రభ్తువం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని హోంమంత్రికి హామీ ఇచ్చారని ఆశాఖప్రకటన విడుదలచేసింది. ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌లో అనేక మంది ప్రనముఖులు, గిరిజన తెగలతో హోంమంత్రి చర్చలుజరిపారు. బిఎస్‌ఎన్‌ఎల్ సాయంతో టెలిఫోన్‌లైన్లు కూడా ఏర్పాటుచేసేందుకు కేంద్రం హామీ ఇచ్చింది. అటవీప్రాంతంలోని కుకీ గ్రామస్తులను ఖాళీచేయించడంతో ఈ వివాదం మొదలయింది. చినచిన్న అల్లర్లుగాసాగిన ఈ ఘర్షణలు రానురాను రాజకీయరంగుపులుముకుని మణిపూర్ మొత్తం అట్టుడికిపోయేలాచేసింది. మైతీకులస్తులు తమను ఎస్టీజాబితాలో చేర్చాలని, తమకు ఎస్టీహోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు త్రివిధదళాల అధిపతి జనరల్ అనిల్‌చౌహాన్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. మణిపూర్‌లో అల్లర్లు సద్దుమణిగేందుకు కొంత సమయం పడుతుందని, రెండుతెగలమధ్య గర్షణ అని ఇదేమీ కల్లోలిత ప్రాంత మిలిటెన్సీకి సంబంధం లేదని స్పష్టంచేసారు. ఇది కేవలం శాంతిభద్రతల సమస్య మాత్రమేఅని రాష్ట్రప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు చౌహాన్ తెలిపారు. వందలాది మంది ప్రాణాలు కాపాడేందుకు తమ సిబ్బంది అవిరళ కృషిచేసారని, ఈ సమస్యలన్నీ సద్దుమణిగేందుకు మరికొంత సమయం పడుతుందని చౌహాన్ వెల్లడించారు.

# శ్రీలంకకకు మరో ఏడాది వందకోట్ల డాలర్ల క్రెడిట్‌లైన్!



**కొలంబో, మే 30:** శ్రీలంకకకు మరో ఏడాది కాలానికిగాను వందకోట్ల డాలర్ల క్రెడిట్‌లైన్‌ను భారత్ పొడిగించింది. దేశంలో ఎదురవుతున్న ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేందుకు మందులు ఇతర నిత్యావసరాలను సరిపడేనిల్వచేసేందుకుగానను ఈ క్రెడిట్‌లైన్ ఉపకరిస్తుందని అంచనా. భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎలంక ప్రభుత్వం మధ్యనే గత ఏడాది వందకోట్ల డాలర్ల రుణసౌకర్యాన్ని అందచేసారు. శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభంపరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని ఈ క్రెడిట్‌లైన్ సమకూరుస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. శ్రీలంకప్రజలపట్ల తమకున్న చిత్తశుద్ధిని భారత్‌మరోసారి రుజువుచేసిందని ఈ సవరణ ఒప్పందం ఆదేశ మంత్రి షేహాన్‌సేమా సమక్షంలోనే జరిగిందని శ్రీలంకలోని భారత హైకమిషన్ వెల్లడించింది. 2024 మార్చి వరకూ తొలుత జారీచేసిన క్రెడిట్‌లైన్ ఉన్నప్పటికీ ఈ సౌకర్యాన్ని మరో ఏడాదిపాటు పొడిగిస్తున్నట్లు భారత దౌత్యకార్యాలయం ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రత్యేక విజ్ఞప్తిమేరకు నాలుగు బిలియన్ డాలర్ల పరపతి సౌకర్యాన్ని గత ఏడాది అందించినట్లు భారత రాయభార కార్యాలయం ప్రకటించింది. అప్పటినుంచి కూడా ఈ రుణపరపతిని ఇంధన అత్యవసరకొనుగోళ్లు, మందులు, ఆహార ఉత్పత్తులు, పారిశ్రామిక ముడివనరులు కొనుగోలుకు వెచ్చింది. క్రెడిట్‌లైన్‌పరంగా గత ఏడాది వివిధ పర్యాయాలుగా మొత్తం 400 కోట్ల డాలర్లవరకూ అందించింది. నైబర్‌హుడ్‌ఫస్ట్ విధానంకింద శ్రీలంకను ఆదుకున్నట్లు ఏకటించింది. 2022లతోనే శ్రీలంక అనూహ్యమైన ఆర్థికసంక్షోభం ఎదుర్కొంది. 1948లో బ్రిటన్‌నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఎన్నడూలేనంతగా సంక్షోభం ఎదుర్కొంది. విదేశీ కరెన్సీ రిజర్వులు కిరిగిపోవడం, రాజకీయ తిరుగుబాటు సంభవించడంతో శక్తివంతమైన రాజపక్ష కుటుంబం ఉద్వాసనకు గురయింది. అలాగే గతంలో జపాన్‌నిధులతో తేలికపాటి రైలు రవాణా ప్రాజెక్టును రద్దుచేసింది. ఇపుడు ఆప్రాజెక్టునను పునరుద్ధరిస్తున్నట్లు శ్రీలంక వెల్లడించింది. అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. విక్రమ్‌సింఘే జపాన్‌లో గతవారం పర్యటించారు. ఆనాటి అధ్యక్షుడు గోటబయ రాజపక్ష ఏకపక్షంగా 1.5 బిలియన్ డాలర్ల వ్యయంకాగల ఎల్లార్టీ ప్రాజెక్టును రద్దుచేసారు. అలాగే కొలంబో పోర్టు తూర్పు కంటైనర్ టెర్మినల్‌ప్రాజెక్టులనుకూడా 2021లో రద్దుచేసారు. జపాన్ ఎల్‌ఆర్‌టి ప్రాజెక్టుకు నిధులు అందించేందుకు ముందుకువచ్చింది. భారత్ శ్రీలంకలతోకలిసి ఇసిటి ప్రాజెక్టును కూడా చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే.

## మిస్ ఎల్జీబిటిక్యూ షోలో విజేత కిరీటం ధ్వంసం
### తన భార్యకు ఫస్ట్‌ప్రైజ్‌రాలేదని ఓ భర్త నిర్వాకం

**బ్రాసిలియా,మే30:** ఎల్జీబిటిక్యూల అందగత్తెల పోటీలో తన భార్యకు రెండో బహుమతి అందచేయడంపై ఆగ్రహించిన ఆయువతి భర్త ఏకంగా వేదికపైకి వచ్చి గేబ్యూటీ కిరీటాని లాక్కుని నేలకేసి కొట్టి ధ్వంసంచేసిన సంఘటనతో నిర్వాహకులు ఆశ్చర్యపోయారు. పోటీల్లో తన భార్యకు మొదటి బహుమతి రావాల్సి ఉందని, అయితే రెండో బహుమతి ఇచ్చారని అరుస్తూ వేదికపైకి వచ్చి ఆమె కిరీటాన్ని లాక్కుని నేలకేసికొట్టాడు. బ్రెజిల్‌లోజరిగిన ఎల్జీబిటిక్యూ బ్యూటీ ప్రదర్శనలో ఈ సంఘటన జరిగింది. మిస్‌గేమాటో గ్రాస్సో 2023గా విజేతను ఆతనిభార్యకు కాకుండా మరొకరికి రావడమే ఇందుకుకారణం అయింది.
పోటీల్లో నాథాల్లీ బెకర్, ఇమ్మాన్యుయెల్లీ బెలినిలు మొదటి రెండుస్థానాల్లో నిలిచారు. అయితే ఈ పోటీలో బెలినిని విజేతగా ప్రకటించారు.

## సాక్షి హంతకుడిని పట్టించిన ఫోన్‌కాల్!



**న్యూఢిల్లీ, మే 30:** ఢిల్లీలో స్నేహితురాలిని నడిరోడ్డుపై 20 సార్లు పొడిచి చంపిన కేసులో హంతకుడు సాహిల్‌ను ఓ ఫోన్‌కాల్ పట్టించింది. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. సాక్షిని హత్యచేసిన వెంటనే సాహిల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు అతడు బులంద్‌షహర్‌లోని తన బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇందుకోసం బస్సులో ప్రయాణించాడు. అక్కడి నుంచి తన తండ్రికి ఫోన్ చేశాడు. కానీ, పోలీసులు వెంటనే అతడి కాల్ ఆధారంగా లొకేషన్‌ను గుర్తించారు. ఇక సాక్షి పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం ఆమె పుర్రె భాగం పూర్తిగా పగిలిపోయినట్లు తేలింది. హంతకుడు తొలుత ఆమెపై కత్తితో దాడి చేశాడు. అనంతరం నిర్జీవంగా పడి ఉన్న ఆమె శరీరాన్ని ఒక సిమెంట్ దిమ్మతో పదే పదే కొట్టాడు. మృతురాలికి అతడితో మూడేళ్ల నుంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పోలీసు వర్గాలు వెల్లడించాయి. కానీ, ఆమె అతడి నుంచి విడిపోవాలనుకుంది. ఇదే విషయంలో వీరి మధ్య శనివారం గొడవ చోటు చేసుకొంది. ఈ క్రమంలో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తారని బెదిరించినట్లు సమాచారం. మృతురాలి చేతిపై 'ప్రవీణ్' పేరిట ఓ టాటూ ఎప్పటి నుంచో ఉంది. దానిపై వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు దర్యాప్తులో తేలింది. మృతురాలు సాక్షి కుటుంబం జేజే కాలనీలో నివాసం ఉంటోంది. ఆమెకు ఓ తమ్ముడు కూడా ఉన్నాడు. 15 రోజుల నుంచి సాక్షి తన స్నేహితురాలు నీతు ఇంట్లోనే ఉంటోంది. నీతు భర్త వేరే పనిపై ఢిల్లీ బయటకు వెళ్లడంతో ఆమెకు తోడుగా ఉంటోంది. శనివారం నీతు కుమార్తె బర్త్‌డే పార్టీ ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఈ హత్య చోటు చేసుకొంది. హంతకుడు సాహిల్‌కు మద్యం, హుక్కా అలవాట్లు ఉన్నట్లు అతడి సోషల్ మీడియా ఖాతా ద్వారా గుర్తించారు. మిత్రులతో కలిసి హుక్కా తాగుతూ సిద్ధూమూ సేవాల పంజాబీ పాటలు వింటున్న విడియో ఒకటి అతడి ఇన్‌స్టాగ్రామ్‌లో ఉంది. దీనిని ఆరు వారాల క్రితం పోస్ట్ చేశాడు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 224, మృతులు ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,90,278

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటలో దేశవ్యాప్తంగా 224 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,90,278కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,53,908మంది కోలుకోగా 4503 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,867కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,199కి చేరగా, 80,20,361 మంది వరకు కోలుకున్నారు. 1,48,552 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,029కి చేరింది. అందులో 68,32,214మంది కోలుకున్నారు. 71,927మంది మరణించారు.
కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,309కి చేరింది. అందులో 40,47,837మంది కోలు కున్నారు. 40,355మంది మరణించారు.
తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,491కి చేరింది. అందులో 35,72,332మంది కోలు కున్నారు. 38,080మంది మరణించారు.


## పరిస్థితులు సద్దుమణిగేందుకు కొంత సమయం పడుతుంది: సిడిఎస్




**ఇంఫాల్, మే 30:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ హింసకు రెండు జాతుల మధ్య నెలకొన్న వైరమే కారణమని, దానికి వేర్పాటువాదంతో ఎటువంటి సంబంధం లేదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ, మణిపుర్‌లో పరిస్థితికి వేర్పాటువాదంతో సంబంధం లేదు. అది కేవలం రెండు జాతుల మధ్య ఘర్షణల ఫలితం. అది శాంతిభద్రతల సమస్య. మేము రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తున్నాం. మా విధులను సమర్థంగా నిర్వహించాం. పెద్ద సంఖ్యలో ప్రజల ప్రాణాలను కాపాడాం. మణిపుర్‌లో సమస్యలు తక్షణమే పరిష్కారం కావు. వాటికి కొంత సమయం పడుతుంది. అవి పూర్తిగా సద్దుమణుగుతాయని భావిస్తున్నాను అని పేర్కొన్నారు. మరోవైపు మణిపుర్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే రాష్ట్రానికి చేరుకొన్నారు. సోమవారం రాత్రి ఆయన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, మంత్రి వర్గంతో సమావేశం అయ్యారు. మంగళ, బుధవారాల్లో కూడా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రాష్ట్రంలో హింస చెలరేగిన చురాచాంద్‌పుర్‌లో పర్యటించనున్నారు. దీంతో పాటు కుకీ, మెయితీ వర్గాలతో ఆయన చర్చలు జరపనున్నారు. ఈ జాతుల మధ్య హింసలో మరణించిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కేంద్రం, మణిపుర్ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. దీంతో పాటు బాధిత కుటుంబాల్లో ఒకిరిక ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పరిహారం సొమ్ములో చెరి సగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనున్నాయి.

# షిండే వర్గంనుంచి 22 మంది ఎమ్మెల్యేలు 9 మంది ఎంపిలు బయటకు!

**ముంబయి, మే 30:** మహారాష్ట్రలో మరోసారి రాజకీయ సంక్షోభం తప్పదా? షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? ఇదే అంశంపై గత కొద్ది రోజులుగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గాం నేత కీలక వ్యాఖ్యలు చేశారు. ఏక్‌నాథ్ షిండే వర్గంలోని 22 మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే వారంతా బయటకు వస్తారని శివసేన ఎంపి వినాయక్‌రౌత్ పేర్కొన్నారు. అతాగే 13 మంది ఎంపిల్లో 9 మంది తమతో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన బాంబు పేల్చారు. షిండే సేనలోని ఎంపిలు కూడా తమ పనులు జరగడంలేదని, తమను ధిక్కరిస్తున్నారని కలత చెందారని రౌత్ అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగమైనప్పటికీ తమ పట్ల బిజెపి సవతి తల్లిగా వ్యవహరిస్తోందని షిండే గ్రూప్ ఎంపి గజానన్ కీర్తికర్ అసమ్మతి వ్యక్తం చేసిన కొద్ది రోజులకే రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్ర మంత్రి శంభురాజే దేశాయ్ 15 రోజుల కిందట ఉద్ధవ్ థాకరేకు ఒక సందేశం పంపిరని, వారు ఎలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారనే దాని గురించి మాట్లాడారని రౌత్ చెప్పారు. కేవలం దేశాయ్ మాత్రమే కాదు తానాజీ సావంత్, గజానన్ కీర్తికర్ తమ అసంతృప్తివెళ్లగక్కారని గుర్తుచేశారు. షిండే సేన తన మిత్రపక్షమైన బిజెపి లోక్‌సభ ఎన్నికల ప్రణాళికపై కలవరపడుతోందని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై స్పందించిన దేశాయ్ తాను ఉద్ధవ్‌కు ఎటువంటి మెసేజ్ పెట్టలేదన్నారు. రౌత్ తన ప్రకటనను ఉపసంహరించుకోకుంటే నేను చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. పరువు నష్టం నోటీసులు పంపుతాను అని మంత్రి స్పష్టం చేశారు.



# మాస్కోపై డ్రోన్ల దాడి! - ఉక్రెయిన్‌పనే అంటున్న రష్యా



**న్యూఢిల్లీ, మే 30:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. రష్యా రాజ ధాని మాస్కోపై నేడు డ్రోన్ దాడులు జరి గాయి. ఈ విషయా న్ని రష్యా అధి కారులు ధృవీకరించారు. ఈ దాడుల్లో కొంత మంది స్వల్పంగా గాయపడ్డట్లు పేర్కొన్నారు. తమ గగనతల రక్షణ వ్యవస్థలు చాలా వరకు డ్రోన్లను కూల్చివేశామని తెలిపారు. ఈ దాడుల తర్వాత ఆ నగరంలోని అత్యవసర సేవల వ్యవస్థలు మొత్తాన్ని అప్రమత్తం చేశారు. ఈ దాడులపై మాస్కో ప్రాంత గవర్నర్ ఆండ్రీ మాట్లాడుతూ మాస్కో వైపుగా తరలివస్తున్న పలు డ్రోన్లను కూల్చివేశామని టెలిగ్రామ్ చానెల్‌లో పేర్కొన్నారు. ఈ డ్రోన్లను ఎక్కడి నుంచి ఎవరు ప్రయోగించారనే విషయం స్పష్టంగా తెలియలేదు. మాస్కో శివార్లలో కొన్ని డ్రోన్లను కూల్చేశారు. కొంతమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఉక్రెయిన్ ఈ ఉగ్ర దాడులకు కారణమని రష్యా ఆరోపించింది. దాడి కోసం ప్రయోగించిన 8 డ్రోన్లను కూల్చివేసినట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ దాడికి కారణమైన కుట్రదారులను గుర్తిస్తున్నామని పేర్కొంది. మాస్కోపై డ్రోన్ దాడులతో తమకు సంబంధం లేదని ఉక్రెయిన్ వెల్లడించింది. వాస్తవానికి దాడుల తీవ్రం కావడం చూసి సంతోషిస్తాం. కానీ వాటితోమాకు ఎటువంటి సంబంధం లేదు. ఉక్రెయిన్‌పై చేసిన దాడులకు రష్యా కర్మఫలం అనుభవించడం క్రమంగా పెరుగుతోంది అని ఉక్రెయిన్ అధ్యక్ష సలహాదారు మైఖెలోవ్ పొడల్యాక్ పేర్కొన్నారు. మాస్కో నగర నడిబొడ్డున, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా కీలక పరిపాలనా యంత్రాంగమంతా కార్యకలాపాలు నిర్వహించే క్రెమ్లిన్ భవనాలపై మే తొలివారంలో రెండు డ్రోన్లు దాడి చేవాయి. ఈ భవనాల్లో అధ్యక్ష కార్యాలయం, నివాసం కూడా ఉన్నాయి. అయితే లక్ష్యాలను ఢీకొట్టకముందే ఆ డ్రోన్లను కూల్చేశామని అప్పట్లో రష్యా ప్రకటించింది. పుతిన్‌ను హత్య చేసేందుకే వీటిని ఉక్రెయిన్ పంపిందని, ఇది ఉగ్రవాదచర్య అని పేర్కొంది. దాడి వీడియో దృశ్యాలు స్థానిక మాస్కో న్యూస్‌కు చెందిన టెలిగ్రామ్ ఛానల్‌లో కనిపించాయి.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు - 68.94 కోట్లమందికి వైరస్ 68.84 లక్షలమంది మృతి

**జెనీవా, మే 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నచిన్న దేశాల్లో పలు రకాల ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లు కూడా ఇందుకు తోడవుతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.84 లక్షలమందిచనిపోయారు. మరో 38,112 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.93 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.61 లక్షలమంది చనిపోయారు. మరో 5786 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదు కాగా మరో 24.78 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.74 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షల మంది చనిపోయారు. మరో 15,347 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో ం. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,85 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోప ̔ఁ్రాటం చేస్తున్నారు. ఆఫ్రికాలో 1.28 కోట్లమంది లో బాధితులో 2,58,767 మందిచనపిఓయారు.

# రాష్ట్రంలో తిరిగే పలు వేసవి రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, మే 30 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్ముగింపు దశ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :**

.ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్07061 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్01 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07062 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 02వ తేది వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, డ్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :**

ప్రతి శనివారం కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07417 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 03 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07418 వీక్లీప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 04 వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



## జూన్2 నుంచి సైబర్ నెట్ ద్వారా ఫస్డ్‌డే, ఫస్ట్ షో కాన్సెప్ట్‌తో సినిమా ప్రదర్శన

### - సైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి

**విజయవాడ, మే30, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒక సినిమా రిలీజ్ అయిన రోజునే ఫైబర్‌నెట్‌లో తిలకించే అవకాశముంటుందని ఆ సంస్థ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి తెలిపారు. ఫస్డ్‌డే, ఫస్ట్‌డే షో కాన్సెప్ట్‌తో సినిమా ప్రదర్శన సదుపాయాన్ని తీసుకుని ఆనున్నట్లు గౌతమ్ రెడ్డి తెలిపారు.ఒక సారి సబ్ స్ర్కైబ్ చేసుకుంటే 24 గంటలు పాటు సినిమా చూసే అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నదే తమ సంస్థ లక్ష్యమన్నారు.ఇందుకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారన్నారు.జూన్2న విశాఖలో ఫస్ట్‌డే,ఫస్ట్ షో కాన్సెప్ట్ లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. నిర్మాతల మండలి, నటీనటుల సమక్షంలో కాన్సెప్ట్‌ను ప్రారంభిస్తామన్నారు. 55వేల కిలో మీటర్లు మేర ఓఎఫ్‌సీ కేబుల్ వేయాలన్నదు తమ లక్ష్యంగా చెప్పారు.37వల కిలో మీటర్లు ఓఫ్‌సి కేబుల్ వేసామన్నారు.7600పైగా గ్రామ పంచాయ తీలకు చేరువయ్యామన్నారు. పాఠశాలలకు నెట్ అందించడంలో ప్రథమ భాగంలో ఉన్నామ న్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలకు కనెక్టివిటీ కలిగి ఉన్నామన్నారు.5 కంపెనీలతో సెటాఫ్ బాక్స్‌లు తయారు చేయిస్తున్నా మన్నారు. సెటాఫ్ బాక్స్‌ల కొరతను అధిగమిస్తా మన్నారు.

## ప్రాణాలు హరిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలను తరలించాలి

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కెమికల్ కర్మాగారాలను తరలించి ప్రజల జీవనప్రమాణాలను కాపాడాలని జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ డిమాండ్‌చేశారు. మంగళవారం జగ్గయ్యపేటలో ప్రజా సంఘాలు, విద్యార్థులు, సిపిఎం కార్యకర్తలతో కాలుష్య నివారణ కోరుతూ ర్యాలీ నిర్వహించి రెవిన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. మండల, పట్టణ సిపిఎం కార్యదర్శి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు సోమోజు నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాలకు ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజావాణిని ఎలుగెత్తి చాటారు. మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ సమీపంలోగల గ్రీన్‌టెక్ ఫ్యాక ్టరీని, ఆటోనగర్‌లో కాలుష్యాన్ని భూగర్భంలోకి, ఆకాశంలోకి చిమ్ముతున్న ఫార్మా ఫ్యాక్టరీలను ఇక్కడి నుండి తరలింపజేయాలని కృష్ణ డిమాండ్‌చేవారు. ఇప్పటికే సిమెంట్ పరిశ్రమల కారణంగా వ్యాపిస్తున్న ధూళి కాలుష్యంతో ఈప్రాంతవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే ఇప్పుడు అనుమతులు కూడా లేని కెమికల్ ఫ్యాక్టరీలు యధేచ్ఛగా ఉత్పత్తులు చేయటం దుస్సాహసమని ధ్వజమెత్తారు. ప్రజాభిప్రాయ సేకరణ కూడా లేకుండా ఫ్యాక్టరీలు ఎలా పెడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారావు, కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కోట రవికుమార్, షేక్ గౌస్‌మియా, ఎస్ రామనాథం, రావెళ్ళ శేషు, దంతాల రాజేశ్వరి, కె వెంకటేశ్వర్లు, షేక్ బడేమియా, ఎలకమ్మ, చల్లా శ్రీను, కోలాట శిక్షకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలుష్య సమస్యలపై రెవిన్యూ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ, నాగమణ, నేతలు, విద్యార్థులు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం




**మార్కాపురం, మే 30, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటనలో పెద్దారవీడు సమీపంలోని అంకాలమ్మ దేవాలయం మూల మలుపు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. విద్యార్థులు ఇద్దరూ మోటారు సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామానికి చెందిన లక్కాకుల రజనీకాంత్ (14), కాయకాకుల అనేష్(14) ఇద్దరూ స్నేహివుతులు లక్కాకుల రజనీకాంత్ మార్కాపురం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నారు. కాయకాకుల అనేష్ పెద్దారవీడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరి నివాసాలు పెద్దారవీడులో ఒకే వీధిలో ఉన్నందున చిన్ననాటి నుంచి మంచి స్నేహంగా మెలిగేవారు. లక్కాకుల రజనీకాంత్ అవ్వ, తాతల స్వగ్రామం ఇదే మండలంలోని రామాయపాలెం కాగా.. అక్కడ నుంచి బియ్యం తీసుకువచ్చేందుకు పెద్దారవీడు నుంచి మోటారు సైకిల్‌పై కాయకాకుల అనేష్‌తో ఉదయం వెళ్లడంజరిగింది. రామాయపాలెం నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. పెద్దారవీడు సమీపంలోని అంకాలమ్మ దేవస్థానం సమీపంలో గల మూల మలుపు వద్దకు రాగానే లారీ ఎదురు పడింది. మలుపు కావడంతో మోటారు సైకిల్‌ను కంట్రోల్ చేసుకోలేకపోయారు.

## పిడుగు పడి ఒకరు మృతి

**బల్లికురవ, మే 30, ప్రభాతవార్త** బల్లికురవ-మార్టూరు రహదారిలో మంగళవారం సాయంత్రం పిడుగు పడి ఒకరు మృతి చెందగా, మరోకరు గాయాల పాల య్యారు. మార్టూరు జనార్దన్ కాలనీకి చెందిన అక్కయ్యస్వామి (55) ఈ ప్రమాదంలో మరణించాడు. అక్కయ్య స్వామి అమ్మవారి గుడుల్లో పూజాది కార్య క్రమాలు నిర్వహించడంలో పేరొందాడు. బల్లి కురవ, మార్టూరు మండలాల్లో పూజా కార్య క్రమాలు నిర్వహిస్తుంటారని తెలుస్తోంది. ఈ క్రమంలో భాగంగానే బల్లికురవ నుండి మార్టూరు వెళ్తున్న క్రమంలో నక్కబొక్కలపాడు సమీపంలో ఈదురు గాయాలు, ఉరుములతో కూడిన వర్షం కారణంగా పిడుగు పడటంతో తన ద్విచక్రవాహనంపై నుండి కిందపడి మృతి చెందాడు. అతనికి సహాయకుడిగా ఉన్న మరో వ్యక్తి గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్సై వేమన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# హిందూపురం ఎమ్మెల్యే టికెట్ ఇక్బాల్‌కే ఇవ్వాలి

### - జగన్‌ను కోరిన ముతావలీలు - రసకందాయంలో హిందూపురం రాజకీయం

**హిందూపురం, మే 30 ప్రభాతవార్త** హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయం రసకందాయంగా మారింది. ఎమ్మెల్యే టికెట్ కోసం నాలుగు స్తంభాల ఆట తరహాలో రాజకీయం నడుస్తుండగా కొద్దిరోజుల క్రితం ఇద్దరు నాయకులను సిఎం పిలిచి ఎమ్మెల్యే టికెట్ అవకాశం వుండదని వేరే రూపంలో న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో టికెట్ ముస్లింమైనార్టీలకు కేటాయించాలన్న డిమాండ్‌తో ఆ సామాజికవర్గం వారు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి డిమాండ్ చేయడంతో వైసిపి రాజకీయం ఆసక్తికరంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే టికెట్‌ను ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్‌కే కేటాయించాలని స్థానిక జామియా మసీదు ముతవల్లిలు, ముస్లింమత పెద్దలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఆల్‌హిలాల్ మైదానంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జామియామసీదు కమిటీ ముతవల్లి నూరుల్లాఖాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలీముల్లా, తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే టికెట్ ఇక్బాల్‌కు కాకుండా వేరే వారికి ఇస్తారని వినిపిసో ్తందని అందుకే తాము ఈ ప్రెస్‌మీట్ పెట్టి సిఎంను కోరుతున్నామన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్‌కు 20 రోజుల ముందు హడావుడిగా మహమ్మద్‌ఇక్బాల్‌కు జగన్ టికెట్ ఇచ్చారని అంత తక్కువ సమయంలో హిందూపురంలోని ముస్లింలు, ఇతరులతో సత్‌సంబంధాల ఏర్పాటు చేసుకునేందుకు సమయం సరిపోనందున ఆ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఇక్బాల్ ఓటమి చెందారన్నారు. అయితే ఆ తరువాత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఆయన కష్టపడి పనిచేస్తున్నారన్నారు. హిందూపురం టికెట్ ముస్లింలకేనని గతంలో జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఈసారి కూడా ఇక్బాల్‌కు టికెట్ ఇస్తారన్న నమ్మకం వుందన్నారు. ఒకవేళ అభ్యర్థిని మార్చి ఇతరులకు ఇస్తే ముస్లింలంతా సమావేశమై తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మన్సూర్‌ఖాన్ తదితరులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఇక్బాల్‌కు టికెట్ ఇస్తే మంచి మెజార్టీతో గెలిపించు కుంటామని ఐక్యంగా గెలుపుకు ముస్లింలు, వైసిపి కార్యకర్తలు పనిచేస్తారన్నారు. గ్రూపు రాజకీయాలు హిందూపురంలో ఎక్కువగా వున్నది తెలిసిందేనని అయితే ఎమ్మెల్యే టికెట్ విషయంలో మరోమారు ఇక్బాల్‌కు ఇవ్వడం వల్ల వైసిపి గెలిచి తీరుతుందన్నారు.

ఈ సమావేశంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషన్‌అలి, అయూబ్, నాయకులు ఆర్‌కె ఖలీల్, బాబా, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ముతవల్లిలు

## దిగ్విజయంగా జగన్మోహనరెడ్డి నాలుగేళ్ల సుపరిపాలన

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** ప్రజల కష్టనష్టాల గురించి అధ్యయనంచేసి, కష్టకాలంలో కూడా ప్రజల సంక్షేమానికి పెద్దపీటవేసి సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలన జనరంజకంగా నాలుగేండ్లు పూర్తిచేసుకుందని పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సూచనలతో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాలర్పించారు. యువజన నేత సామినేని వెంకటదుర్గాప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. 175 అసెంబ్లీ సీట్లకు ఏకంగా 151 సీట్లు సాధించి 2019 మే 30వ తేదీన సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన జగన్మోహనరెడ్డి లోక్‌సభ స్థానాల్లో కూడా 25కు 22 కైవశంచేసుకుని చరిత్ర సృష్టించారని నాయకులు అభినందించారు. రాష్ట్ర ఆదాయం పడిపోయినా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికే 90 శాతం పూర్తిచేశారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో 600లకు పైగా హామీలు ఇచ్చి ఏఒక్కటీ చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే ఇచ్చిన హామీల్లో 98.4 శాతం నెరవేర్చారన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని తిరిగి ఎన్నుకోవాలని, నియోజకవర్గంలో సామినేని ఉదయభానును, రాష్ట్రంలో వైఎస్ జగన్మోహనరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి నాగబ్రహ్మం, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, విజయవాడ శ్రీదుర్గమ్మ ఆలయ ట్రస్టీ నంబూరి రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు నేతలు శంకుస్థాపనలుచేశారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద వేడుకగా కేక్‌కట్‌చేస్తున్న పార్టీ యువజన నేత సామినేని వెంకటదుర్గాప్రసాద్, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయికి ట్రిబుల్ ఆర్ భూబాధితుల బ్రేక్

- భూబాధితులు, పోలీసులకు మధ్య తోపులాట.. ఉద్రిక్తత
- ఆందోళనకారుల్ని అరెస్టుచేసి తుర్కపల్లి పోలీసుస్టేషన్‌కు తరలింపు
- కలెక్టరేట్ ముందు గడ్డి దగ్ధం.. రాస్తారోకో చేసిన రైతులు

**భువనగిరి, ప్రభాతవార్త:** ట్రిబుల్ ఆర్ రోడ్డు బాధిత రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి కాన్వాయిని అడ్డుకొని తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఊహించని విధంగా పోలీసుల కళ్లు కప్పి మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకోవడంతో మంత్రితో సహా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కంగుతిన్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర అసహనానికి గురైన మంత్రి పోలీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు తేరుకొని ఆందోళన కారులను చెదరగొట్టి భూ బాధితుల సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకుడు తంగేళ్లపల్లి రవికుమార్ బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, రైతు సంఘాల నాయకులు, ఇతర ఆందోళన కారులను అరెస్ట్ చేసి, డిసిఎం వ్యాన్‌లో తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులకు నిరసనగా రైతులు కలెక్టరేట్ కార్యాలయం ముందు గడ్డిని దగ్ధం చేసి హైదారాబద్ వరంగల్ హైవేపై ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు 21 రోజులపాటు జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలపై మంగళవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేల కలెక్టర్ల, అధికారుల సన్నాహ సమావేశానికి ముఖ్యఅతిధిగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి విచ్చేశారు. సుదీర్ఘంగా ఐదు గంటలపాటు ఉత్సవాలు నిర్వహణపై ప్రజాప్రతినిధులతో, అధికారులతో చర్చించారు. సాయంత్రం తిరిగి మంత్రి ఎమ్మెల్యేలతో కలిసి తన కాన్వాయ్‌లో బయలుదేరారుతుండగా అప్పటికే గత రెండు రోజుల నుండి ట్రిబుల్ రోడ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో రైతులు 48 గంటల రిలే నిరాహార దీక్షలు కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రిని కలిసి తమ సమస్యలు విన్నవించుకోవాలని బాధితుల సంఘం పోలీసులను త్వరగా వారందుకు నిరాకరించారు. ఏ విధంగానైనా మంత్రిని అడ్డుకోవాలని, సమస్యను ఆయన దృష్టికి తీసుకురావాలని, 200 మంది రైతులు నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ ప్రధాన గేటు వద్దకు చేరుకున్నారు. పోలీసులు ముందస్తుగా గేటు మూసి వేయడంతో రైతులంతా అక్కడనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉధృత వాతావరణం నెలకొంది. జరుగుతుండగానే పోలీసులు మంత్రి కాన్వాయ్‌ని ఎమ్మెల్యేల కారులను, కలెక్టర్ బంగ్లాకు వెళ్లే రెండవ గేటు ద్వారా దారి మళ్లించారు. ఈ విషయాన్ని ముందే పసిగట్టి ఆందోళన కారులు అటువైపు పరిగెత్తి మంత్రి కాన్వాయి మీద పడి ఆడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేల, అధికారుల కార్లు ఎక్కడెక్కడ ఆగిపోయాయి. పోలీసులు ఆందోళనకారులను చదరగొట్టి మంత్రి కాన్వాయిని ఎమ్మెల్యేల కార్లను పంపించారు. రోడ్డు మీద దొరికిన వారిని దొరికినట్లుగా అరెస్టు ు చేశారు.



మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయికి అడ్డంగా రోడ్డుపై బైఠాయించిన భూబాధితులు

## దోచుకోవడానికి దొంగల్లా వస్తున్న విపక్ష నేతలు

### కాంగ్రెస్, బిజెపి వస్తే సంక్షేమ పథకాలు అంతే

### షాద్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**షాద్‌నగర్, మే 30, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయిలో అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే... అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ ప్రతిపక్షా నాయకులు దొంగల్లా రాష్ట్రంపై పడి దోచుకెళ్లాడానికి వస్తున్నారని, వారిని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో 1.70 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురాభివాణిదేవి హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు, ఎంతో మంది ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం అభివృద్ధివైపు దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు దేశాన్ని, రాష్ట్రాన్ని దివాలా తీసేలా పాలనలు చేసిన పార్టీలు ఈ రెండే అని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరును దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గా లను కేంద్ర ప్రభుత్వం నిలువున ముంచిందని, సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం వాటి లెక్క చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**షాద్‌నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి ఆమోఘం**

షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి మీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కృషి ఎలకట్టలేమని, సిఎం కేసీఆర్‌తో నియోజకవర్గ అభివృద్ధి కోసం కొట్లాడి మరీ నిధులు తెచ్చుకుంటారని ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అంజన్న అంటే ఎంతో ఇష్టమని, ఆయన ఏదీ అడిగిన ముఖ్య మంత్రి కాదన్నారు. షాద్‌నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు. మొదటగా రూ.15 కోట్ల నిధులతో కేశంపేట రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పాత జాతీయ రహదారి విస్తరణ రెండో భాగానికి రూ.45కోట్లతో శంకుస్థాపన, నూతనంగా ముస్తాబైన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.95కోట్లతో చటాన్‌పల్లి రోడ్డులోని రైల్వే ఫ్లైఓవర్ పనులకు శంకుస్థాపనలు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన ప్రయా ణికుల విడిది భవనం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాను ప్రారంభించారు.


## ఢిల్లీకి చేరిన ఎమ్మెల్యే దుర్గం చెన్నయ్య వివాదం

### జంతర్ మంతర్ వద్ద శేజల్ నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,అరిజిన్ డెయిరీ నిర్వాహకుల మధ్య తలెత్తిన వివాదం దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. లైంగిక వేధింపులకు పాల్పడిన దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ డెయిరీ సీఈవో ఆదినారాయణ, సీఏవో శేజల్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు దిగారు. దీనిలో భాగంగా ఫ్లెక్సీని ప్రదర్శించారు. తనపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై జాతీయ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసి పిర్యాదు చేసినట్లు శేజల్ తెలిపారు. దుర్గం చిన్నయ్య వల్ల తమ కంపెనీలో ఉన్న వాళ్లంతా రోడ్డున పడ్డారని బాధితురాలు శేజల్ ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే తమను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని అంబేద్కర్ విగ్రహాన్ని వినతి పత్రం అందజేశారు. తాము బెయిల్‌పై బయటకు వచ్చినా బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని శేజల్ పేర్కొన్నారు. దీనిపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. తొలుత ఆయనను తమ కంపెనీ బ్రాంచ్ ఓపెనింగ్‌కు పిలిచామన్నారు.అయితే తమ కంపెనీలో షేర్ అడిగారని,అలా అయితేనే ఇక్కడ బ్రాంచ్ పెట్టేందుకు చాన్స్ ఇస్తానని అన్నారని శేజల్ ఆరోపించారు.

# సికిందరాబాద్ నగల దుకాణం లూటీపై వీడిన మిస్టరీ

- ఐటి అధికారుల ముసుగులో వచ్చి దోపిడీదారుల్లో నలుగురి అరెస్టు.. 573 గ్రాముల బంగారం జప్తు



సికిందరదాబాద్ నగల దుకాణంలో లూటీలో పట్టుబడిన నగలను మీడియాకు చూపుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు, మహంకాళి ఎసిపి రమేష్ తదితరులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని పాట్ మార్కెట్‌లో ఐటి అధికారుల ముసుగులో సిద్ధి వినాయక అనే నగల దుకాణంలో లూటీకి పాల్పడ్డ నేరగా ళ్లలో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం పది మంది నేరగాళ్లు ఈ లూటీలో పాల్గొనగా ఇందులో నలుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 573 గ్రా ముల నగలను జప్తు చేశారు. అక్షయ్ కుమార్ నటించిన హిందీ సినిమా స్పెషల్ 26, తమిళ నటుడు సూర్య నటించిన సినిమా గ్యాంగ్‌లను అనుసరిం చిన నేరగాళ్లు ఈ లూటీకి పాల్ప డినట్లు పోలీసులు తేల్చారు. దీనికి సంబంధించిన వివ రాలను సిటీ కొత్వాల్ ఆనంద్ మంగళ ్వారం మీడియాకు వెల్లడిం చారు. సికింద్రాబాద్ లోని పాట్ మార్కెట్‌లో గల సిద్ధి వినాయక నగల దుకాణంలో ఈ నెల 27వ తేదీన ఉదయం 11.30 గంటలకు ఐదుగురు వ్యక్తులు ఉన్నపళంగా వచ్చి తాము ఐటి అధికారులమ ని చెబుతూ తమ వద్ద వున్న నకిలీ గుర్తింపు కార్డులు చూపి, సిబ్బందిని బెదరగొట్టి వారి సెల్‌ఫోన్లను లాక్కుని, అందరిని ఒక గదితో బంధించి, నగల కొనుగోలులో గో ల్‌మాల్ జరిగిందని చెబుతూ 1700 గ్రాముల బరువున్న 17 బంగారు బిస్కట్లను దోచుకోవడం తెలిసిందే. దీనిపై దుకాణం మేనేజర్ ఫిర్యాదు చేయగా మార్కెట్ పో లీసులు కేసు నమోదు చేసు కుని విచారణ చేబ ట్టగా సంచలన నిజాలు వెలుగు చూశాయి. ఐటి అధికారుల ముసుగులో వచ్చిన వారు బందిపోటు దొంగలుగా తేలింది. వీ రంతా మహారాష్ట్ర, కర్నాటక, గోవాకు చెందిన వారుగా తేలింది. పక్కా పథకం ప్రకారం పది మంది సభ్యులు గల ముఠా కొన్ని రోజుల ముందే హైదరాబాద్‌కు వచ్చి లాడ్జిలో బసచేసి వ్యూహాత్మకంగా నగల దుకాణంలో లూటీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ నేరానికి పాల్పడ్డ నేరగాళ్లు లాడ్జిలో తమ వివరాలు తెలియకుండా ఆధార్ కార్డులను లాడ్జి నిర్వాహకులకు వాట్సాప్ ద్వారా పంపి వెంటనే వాటిని డిలీట్ చేశారు. దీంతో పాటు తప్పుడు వివరాలు ఇచ్చారు. అయితే దీనిపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులు భిన్న కోణాల్లో విచారించారు. సిసి కెమెరాలలోని ఫుటేజిలను పరిశీలించి సాంకేతికంగా వున్న ఆధారాలను పరిగణలోకి తీసు కుని ముందుకు సాగగా ముఠా గుట్టు రట్టయ్యింది. ఈ ముఠాలో పది మంది నేరగాళ్లు వుండగా ఇందులో జకీర్ ఘనీ అతర్ (35) (ఇతను మహారాష్ట్రకు చెందిన వా డు. చిక్కడపల్లిలో వుం టూ నేరం జరిగిన దుకా ణంలో పనిచేస్తు న్నాడు) లూటీలో కీలక పాత్ర వహించాడు. ఈ ముఠాకు మహారాష్ట్రలోని సంగ్లీకి చెందిన రహమాన్ గ ఫూర్ అతర్ (30), నాయ కుడు కాగా అతని బంధువైన జకీర్ ఘని, మహారాష్ట్ర సంగ్లికి చెందిన ప్రవీణ్ యాదవ్ (32), సంగ్లి నివాసి ఆకాష్ అరుణ్ (31)లు కీలకంగా వ్యవహరించారు.

## కేంద్రం రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటే

# అమలును అడ్డుకుంటున్న కెసిఆర్ సర్కారు



మంగళవారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

### ● బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటే వాటిని తెలంగాణలో అమలు కాకుండా కెసిఆర్ ప్రభుత్వం సైంధవుడి పాత్ర పోషిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ రైతుల ఉసురు తీస్తుందన్నారు. భౌగోళిక విస్తీర్ణం కోణంలో దేశంలోనే అత్యధికంగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రంగా తెలంగాణ ఉండటం దురదృష్టకరమన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం అతివృష్టిలో అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులను ఆదుకునే అవకాశాన్ని కోల్పోయారన్నారు. రెవెన్యూ సంస్కరణల పేరుతో ధరణి పోర్టల్‌ని ప్రవేశపెట్టి రైతులకు మానసిక వేదన మిగిల్చారన్నారు. ధరణి పోర్టల్‌లో లోపాలను సరిదిద్దకపోతే కిసాన్ మోర్చా రైతుల పక్షాన ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీ సూచనల మేరకు మే 30వ తేది నుంచి జూన్ 30వ తేది వరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న వాటిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి సీనియర్ నేతలు గోలి మధుసూధన్‌రెడ్డి, పాపయ్యగౌడ్, జన్‌మోహన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, కిరణ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, నిరంజన్, గోవర్ధన్‌గౌడ్, అలేందర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## దోస్త్‌కు 55 వేలు దాటిన దరఖాస్తులు

### 25వేల మంది వెబ్ ఆప్షన్లు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023కు ఇప్పటి వరకు 55వేలకు పైగా దరఖాస్తు వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. మొదటి విడతలో జూన్ 10 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు ఈ నెల 20 నుంచే వెబ్ ఆప్షన్లను ఇవ్వడం ప్రారంభించారు. ఇప్పటి వరకు 25 వేల మందికిపైగా వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. జూన్ 11 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 1054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టనున్నారు. జూన్ 16 నుంచి 25 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 16 నుంచి 26 వరకు చేపట్టనున్నారు.

## నియామక పత్రం అందజేత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే30, ప్రభాతవార్త:** వర్సిటీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి బాలా నాయక్ అనారోగ్య కారణాలతో



విఆర్ఎస్ తీసుకున్నారు. నిబంధనల ప్రకారం ఆయన స్థానంలో అతని కుమారునికి విధుల్లో అవకాశం కల్పించేందుకు పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం వీసి ఆచార్య రాజశేఖర్ బాలానాయక్ కుమారునికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, వికాస అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం

### సిఫార్సులు చెల్లవు - నేరస్తుల కదలికలపై నిఘా

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, మే 30, ప్రభాతవార్త :** అసాంఘీక చర్యలకు పాల్పడే రౌడీమూకపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తపేట సీఐ అన్వర్ భాషా హెచ్చరించారు.మంగళవారం గుంటూరు నగరంలోని కొత్తపేట పోలీస్టేషన్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాటా ్లడుతూ కొత్తపేట పోలీస్టేషన్ పరిధిలో జరిగే పలు రకాల నేరాలను అదుపు చేసేందుకు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై తమ సిబ్బంది సహకారం తీసుకొని ముందుకు పోతామని చెప్పారు.ప్రజలు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చునా ్నరు.స్థానిక ప్రజలు ఈ ప్రాంతంలో ఎవరైనా అసాంఘిక శక్తుల వివరాలు తెలిస్తే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సమాచారం చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.పాఠశాలలో,కళాశాల వద్ద విద్యార్థినులను వేదించే వారిపై గట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఆయా ప్రాంతాల్లో పోలీసులు ఉండేలా చూస్తామని చెప్పారు.ప్రస్తుతం



సమాజంలో జరుగుతునన కొత్తనేరాలను వాటి వల్ల ఉండాల్సిన అప్రమత్తత ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు.పాఠశాలకు,కళాశాలకు వెళ్ళే విద్యార్థులకు ఎప్పుడూ పోలీసులు అండగా ఉంటారని స్పష్టంచేశారు.విద్యార్థులు యాప్ ఇతర రకాలైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు.విద్యాసంస్థలో ప్రత్యేకమైన కార్యక్రమాలు ఏర్పాటుచేసి జరుగుతున ్న నేరాలు వాటి వివరణ అవగాహన కల్పించేందుకు పలు చర్యలు చేపడతామన్నారు.గుంటూరు నగరంలోని అన్ని ప్రాంతాల కన్నా కొత్తపేట పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువ నేరాలు జరిగే అవకాశం ఉంది కనుక రాత్రిపూట కూడా గస్తీ నిర వ్హిస్తామని వెల్లడించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారు ఉండడం వల్ల వారికి ప్రత్యేకమైన రక్షణ కల్పిస్తామన్నారు.ఎవరైనా గంజాయి,గుట్కా,వ్యాపారాలు చేస్తూ యువతను తప్పుదారి పట్టించినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దొంగతనాలు హత్యలకు పాల్పడుతున్న పాత నేరస్తులను గుర్తించి వారిపై అవసరమైతే రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని సీఐ చెప్పారు.కొత్తపేట పోలీస్టేషన్ ప్రాంతంలో నేరాలు ఎక్కువగా ఉన ్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో పోలీసు నిఘా ఉంచుతామని తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

## హాజరుకానున్న మీరాకుమారి

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను టిపిసిసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఘనంగా నిర్వహించనున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన అప్పటి లోకసభ స్పీకర్ మీరాకుమారి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొనునున్నట్లు తెలిపారు. గాంధీభవన్‌లో నిర్వహించే సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం ఆమెకు పెద్దఎత్తున సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ప్రగతిని చాటేలా దశాబ్ది ఉత్సవాలు

### అందరినీ భాగస్వాములను చేస్తూ విజయవంతం చేద్దాం

### విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి




**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు నిండి 10వ వసంతంలోని అడుగుపెడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు సూచనలు, ఆదేశాల మేరకు జూన్ 2 నుండి 22 వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను జిల్లాల్లో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని విద్యుత్ శాఖ మంత్రి జీ.జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను తీసుకురావడం జరిగిందని, అప్పటి నుంచి ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా వినూత్న పథకాలు అమలుచేస్తూ అన్ని రంగాల్లో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని, అగ్ర భాగాన నిలిచిందన్నారు. తెలంగాణ తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను, ప్రగతిని ప్రతి ఒక్కరికి తెలియ జేసేలా ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరి సహకారంతో భాగస్వాములను చేస్తూ గ్రామ, పట్టణ స్థాయిలో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ విషయమై నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజాప్రతినిదులు, అధికారులతో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత జిల్లా అధికారుల భజన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. 2001లో అందరి భాగస్వామ్యంతో అహింస, ప్రజాస్వామ్య పద్ధతిలో కే.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అనుగుణంగా పార్లమెంట్ ద్వారా రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. ఈ 9 సంవత్సరాల కాలంలో కేసిఆర్ అద్భుత పరిపాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో విజయాలు సాధించి మంచి పరిపాలనాదక్షుడని విమర్శకుల ప్రశంసలు పొందారని అన్నారు. వ్యవసాయ రంగంలో రైతాంగానికి విశ్వాసం కలిగించారని, టీఎస్ఐ పాస్ ద్వారా పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించామని, తలసరి ఆదాయంలో దేశంలో రాష్ట్రం నెంబర్ 1గా ఉందని తెలిపారు. అన్ని రంగాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంతో ప్రగతిని సాధించడం జరిగిందని, ఉపాధితో పాటు, ఉద్యోగం, వ్యవసాయం, వైద్యంలో, శాంత్రిభద్రతలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయం ఇలా ఒకటేమిటి అన్ని రంగాలు అభివృద్ధిలో ముందున్నాయన్నారు. 9 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో తయారు చేయాలని, ఈ సమాచారం మొత్తం జూన్ 2 లోపు ప్రజాప్రతినిధు లందరికి సమర్పించాలని ఆదేశించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌క్రిష్ణారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సూర్యాపటే కలెక్టర్ వెంకటరావులు, ఎస్పీలు,అ పూర్వ రావు, రాజేష్‌చంద్ర, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ .. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ఉత్సవాల నిర్వహణపై తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత, కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర గీత కార్మికుల సహకార సంఘం చైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర గొర్రెల పెంపకం సహకార సంస్థ చైర్మన్ మేకల బాలరాజుయాదవ్, ట్రైకార్ చైర్మన్ రాంచంద్రనాయక్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతాంధ్ర భాషల్లో దిట్ట దివాకర్ల

### ఆ మహనీయుని స్మరించిన వక్తలు




ప్రసంగిస్తున్న తెలంగాణ సమాచార హక్కు చట్టం విశ్రాంత చీఫ్ కమిషనర్ బుద్దా మురళి, పొత్తూరి సుబ్బారావు, కళా జనార్ధనమూర్తి, గీతాదేవి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 30, ప్రభాతవార్త:** భువనవిజయం వంటి సాహితీరూపకర్తగా,సంస్కృత ఆంధ్ర భాషలపై సాధికారత కల మహాపండితులు దివాకర్ల వెంకటావధాని అని తెలంగాణ సమాచార హక్కు చట్టం విశ్రాంత చీఫ్ కమిషనర్ బుద్దా మురళీ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావవిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన 'శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో' కార్యక్రమంలో భాగంగా ఆచార్య దివాకర్ల వెంకటావధాని జయంతి సభ జరిగింది. బుద్దా మురళీ మాట్లాడుతూ దివాకర్ల వేంకటావధాని విద్యాపారంగతులు అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతిగా ఉన్న సమయంలో ప్రముఖులు సినారె, జీవీ.సుబ్రహ్మణ్యం వంటి వారు ఆయన శిష్యులే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, జీవిఆర్ ఆరాధన ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, గుండవరపు గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అవకాశవాద రాజకీయ పార్టీ

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అవకాశవాద రాజకీయ పార్టీ అని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అవకాశవాద ప్రభుత్వం అన్నారు. ధరణి పోర్టల్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక వచ్చిందన్నారు. ప్రభుత్వం ధరణిని అడ్డుపెట్టుకుని చేస్తున్న అక్రమాలపై కమిటీ వేశామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ఉన్న రైతులను మభ్యపెట్టడానికి బిఆర్ఎస్ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. తమకు అనుకూలంగా ఉన్న మనుషులతో ధరణి, భూములపై ప్రభుత్వం తమకు అనుకూలంగా ప్రచారం చేయించుకుంటుందన్నారు.

వర్షాల వల్ల తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఇప్పటి వరకు రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. క్రాస్ ఇన్సురెన్సు అమలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ధరణి దందాలు నడుస్తున్నాయన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా 52 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇప్పటి వరకు 15 లక్షల మంది రైతుల భూములు ఆన్‌లైన్‌కు ఎక్కలేదన్నారు. ధరణి దేశంలో ఒక పెద్ద కుంభకోణంగా మారిందన్నారు. ధరణి పోర్టల్ రావడానికి ప్రధాన కారణం మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వానిక పార్టీకి ఆదాయం సమకూర్చు కునేందుకు సోమేశ్ కుమార్‌ను కెసిఆర్ పెట్టుకున్నా రన్నారు. సోమేష్‌కుమార్ ఆంధ్రా కేడర్‌కు వెళ్లలేదని, ఒక్క రోజు పనిచేయలేదన్నారు. జరిగిన తప్పిదాలకు సిఎం కెసిఆర్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనమైన స్థితిలో రైతాంగం ఉంటే కెసిఆర్ రాష్ట్రంలో సంబురాలు చేస్తున్నారన్నారు. సమీక్షలో సోమేష్‌కుమార్ సిఎం తన పక్కనే కూర్చోబెట్టుకున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం లేదన్నారు.

### ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీ..

## తుదిరాత పరీక్షలో 84 శాతం ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించి గత మార్చి, ఏప్రిల్ నెలల్లో పలు దఫాలుగా జరిగిన తుది రాత పరీక్షలకు సంబంధించిన ఫలితాలను పోలీసు నియామక మండలి విడుదల చేసింది. 16 వేల పైచిలుకు పోస్టుల భర్తీకిగానూ లక్షా 79 వేల 459 మంది అ భ్యర్థులు తుది రాత పరీక్ష రాయగా ఇందులో లక్షా 50 వేల 852 మంది ఉత్తీర్ణులైనట్లు మండలి చైర్మన్ శ్రీనివాసరావు మంగళవారం నాడు మీడియాకు విడుదల చేసి న ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీన జరిగిన కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల రాత పరీక్షకు అత్యధికంగా లక్షా ఎనిమిది వేల 55 మంది హాజరవగా ఇందులో 98,218 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏప్రిల్ ఎనిమిది, తొమ్మిదవ తేదీల్లో జరిగిన ఎస్ఐ తత్సమాన పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 57 వేల 848 మంది హాజరు కాగా ఇందులో 43,708 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏప్రిల్ 30వ తేదీన జరిగిన ఐటి, కమ్యూనికేషన్స్ విభాగం కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 6098 మంది హాజరుకాగా ఇందులో 4564 మంది ఉత్తీర్ణులయ్యారు. మార్చి 11, ఏప్రిల్ ఎనిమిదవ తేదీన జరిగిన ఐటి, కమ్యూనికేషన్స్‌లోని ఎస్ఐ పోస్టులకు జరిగిన రా త పరీక్షలో 3115 మంది హాజరుకాగా ఇందులో 729 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏప్రిల్ రెండవ తేదీన జరిగిన డ్రైవర్, మెకానిక్ విభాగాల్లోని కానిస్టేబుల్ పోస్టుల రాత పరీక్షలో 1987 మంది హాజరుకాగా ఇందులో 1779 మంది ఉత్తీర్ణులయ్యారు. మార్చి 11, ఏప్రిల్ ఎనిమిదవ తేదీల్లో జరిగిన ఫింగర్ ప్రింట్ బ్యూరోలోని ఏఎస్ఐ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 1487 మంది హాజరుకాగా ఇందులో 1153 మంది ఉత్తీర్ణులయ్యారు. మార్చి 26, ఏప్రిల్ ఎనిమిదవ తేదీల్లో పోలీసు రవాణా విభా గంలోని ఎస్ఐ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 579 మంది హాజరుకాగా ఇందులో 463 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏప్రిల్ రెండవ తేదీన జరిగిన మెకానిక్ కానిస్టేబు ల్ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 290 మంది హాజరు కాగా ఇందులో 238 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మీద అన్ని పోస్టులకు లక్షా 79 వేల 459 మంది తుది రాత పరీక్ష రాయగా లక్షా 50 వేల 852 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మీద ఉత్తీర్ణత శాతం 84.06గా వుంది. కాగా ఉత్తీర్ణులైన అభ్యర్థుల మార్కుల వివ రాలు, తుది కీ మంగళవారం రాత్రి నుంచి పోలీసు వెబ్‌సైట్‌లో వుంచారు. కాగా ఇందులో ఎవరికైనా అభ్యంరాలు వుంటే ప్రతీ పేపర్‌కు ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు రెం డు వేల రూపాయలు, ఇతరులు మూడు వేల రూపాయలు రుసుము చెల్లించి రీ కౌంటింగ్ లేదా, రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చని మండలి తెలిపింది. జూన్ ఒకటవ తేదీ ఎనిమిది గంటల నుంచి జూన్ మూడవ తేదీ రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ వెసులుబాటు వుంటుంది.

## మా బతుకులకు రక్షణ కల్పించండి

### --పోలీస్టేషన్ ను ఆశ్రయించిన బుడంపాడు గ్రామస్తులు

**మేడికొండూరు, మే 30, ప్రభాతవార్త :** కాలాలు మారుతున ్న బానిసత్వ బతుకులు మారటం లేదని గిరజన యానాదుల సంక్షేమ సంఘం నాయకులు,కొమిరగిరి సూర్యబాబు,తుపాకుల ఉమామహేశ్వరరావు,మేకల శ్రీనివాసరావు,మేడికొండూరు పోలీస్టేషన్



సిఐ వాసు ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు.మేడికొండూరు మండలం విసదల గ్రామానికి చెందిన గంజి బుచ్చయ్య అనే వ్యక్తి గ్రామంలోని యానాదుల్లోని నిరుపేదలను ఆసరాగా తీసుకొని వారికి మందు,డబ్బు,ఆశ చూపించి వారిని కూలి పనులకు తీసుకెళ్ళి వెట్టిచాకిరి చేయిస్తున్నాడన్నారు.మంగళవారి తిరుపతమ్మ,సువార్త, ఆదిలక్ష్మి మరియు కొందరు మహిళలను బుచ్చియ్య చిత్రహింసలు పెడుతుండగా అతని ప్రవర్తనకు భయపడి,అతని నుండి తపి ్పంచుకొని తమకాలనీకి వచ్చి,గ్రామంలోని కొందరు వ్యక్తులకు జరిగిన విషయం తెలియపర్చగా వారి సహకారంతో పోలీస్టేషన్ వరకు రాగలిగామని పోలీసులకు తెలిపారు.ముఖ్యంగా చదువురాని వారికి ప్రామిసరీ నోటుపై తక్కువ డబ్బులు ఇచ్చి ఎక్కువ డబ్బులు రాసుకుంటూ,ఏమిటని ఎవరైనా ప్రశ్నిస్తే ఆ రోజు అతను మందుతాగి ఉన్నాడని అతను తీసుకున ్న ఆ ప్రామిసరీ టును కోర్టులో వేసి మీ కుటుంబాన్ని మొత్తాని జైల్లో పెట్టిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని మహిళలు,సిఐ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు.తాను చెప్పిన మాట వినకపోతే ఆడవాళ్ళను సైతం పలు చిత్రహింసలకు గురిచేస్తున్నాడని మహిళలు పెద్దఎత్తున సిఐ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు.సిఐ వాసు వారికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో వారు వెనుతిరిగారు.

## ఉత్సాహంగా ఎన్టీఆర్ స్మారక పురస్కారాల ప్రదానం

**గుంటూరు కల చ్చరల్, మే 30, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై సాంస్కృతిక బందు సారిపల్లి కొండలరావు సౌజన్యంతో యువ కళావాహిని ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్టీ రామారావు శతజయంతి సందర్భంగా ఎన్టీఆర్ స్మారక పురస్కారాల ప్రధానోత్సవ సభ జరిగింది.సభాధ్యక్షులుగా యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ,ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు,సభా ప్రారంభకులుగా మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్,విశిష ్ట అతిధిగా ఆంధ్రాచార్యులు,పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్,ఆత్మీయ అతిధులుగా శారదా కళాసమితి అధ్యక్షులు డోగిపర్తి శంకరరావు,రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సహకార్యదర్శి పాల్గొన్నారు.పురస్కార గ్రహీతల కమిటి సభ్యులు డాక్టర్ డిఎస్ఎన్ మూర్తి,కావూరి సత్యనారాయణ,భాగీ శివశంకరశాస్త్రి ల ఆధ్వర్యంలో ఎంపికైన కె.వేంకటేశ్వరరావు,వల్లూరి శివప్రసాద్,ఆలపాటి లక్ష్మి,గోపరాజు రమణ,డాక్టర్ పివిఎస్ కృష్ణలను అతిధులు ఎన్ ్టఆర్ సా ్మరక పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. తొలుత కార్యక్రమాలను పాలకమండలి సహ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,అతిధులు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు.సభానంతరం సాంస్కృతిక కార్యక్రమాలో ్ల భాగంగా అమృత లహరి,గుంటూరు వారి ద్వారా నాన్న నేనొచ్చేస్తా సాంఘీక నాటిక సందేశాత్మకంగా సాగింది.కార్యక్రమాలను సంస్థ ప్రధాన కార్యదర్శి జి.మల్లికార్జునరావు,భాగి శివశంకరశాస్త్రి బొప్పన నరసింహారావు,డి.తిరుమలేశ్వరరావు నిర్వహించారు.

## ఫొటోగ్రాఫర్ సునీల్‌కు ఘన సన్మానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే30, ప్రభాతవార్త:** వర్సిటీలో ఫ్రెండ్స్ సర్కిల్ ఫోటోగ్రాఫర్ సునీల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ గుర్తింపు పొంది ఇటీవల కాలంలో అనేక



అవార్డులు పొందిన సందర్భంగా సన్మానం జరిగింది. ఈసందర్భంగా నూతక్కి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సునీల్ గత దశాబ్ద కాలంగా ఫోటోగ్రాఫర్‌గా ఉంటూ విద్యార్థులు, ఉద్యోగులకు, యూనివర్సిటీకి విలువైన సేవలు అందించారన్నారు. ఈ సందర్భంలో ఎల్.రామ్మోహనరావు, ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ మండూరి వెంకటరమణ, డాక్టర్ రమణమూర్తి, బి.వెంకటేశ్వర్లు, బి.సురేష్, బి.పూర్ణ, వి.విష్ణుప్రసాద్, ఎ.రాము, ఆనంద్, శ్రీనివాసరావు తదితరులు సునీల్‌ను సన్మాంచించారు.

## 'చిత్తూరి' సేవలు అభినందనీయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే30, ప్రభాతవార్త:** వర్సిటీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీలో సుధీర్ఘకారం లైబ్రరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి స్వచ్ఛంద ఉద్యోగ



విరమణ చేసిన చిత్తూరి శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని వీసి ఆచార్య పి.రాజశేఖర్ కొనియాడారు. ఎన్నో ఏళ్ళుగా లైబ్రరీ సేవల్లో విద్యార్థులకు, అధ్యాపకులకు విలువైన సేవలును అందించారన్నారు. ప్రతీ ఒక్కరిని బందుత్వంతో పిలిచి తనకంటూ యూనివర్సిటీలో ఒక ప్రత్యేక కుటుంబ బంధాన్ని ఏర్పాటుచేసుకున్న అతి తక్కువ మందిలో శ్రీనివాసరావు ముందు వరుసలో ఉన్నారని అభినందించారు. రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, సిఇ నర్సారెడ్డి, ఏసిఇ ప్రకాశరావు, వికా స అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, ఫైనాన్స్ అధికారి చంద్రేశఖర రెడ్డి, లైబ్రేరియన్ విజయ్‌కుమార్, లైబ్రరీ సిబ ్బంది శ్రీనివాసరావుకు సన్మానించారు.

## కర్ణాటక డిప్యూటీసిఎం డికె శివకుమార్‌ను కలిసి విహెచ్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న డికె శివకుమార్‌ను ఆ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు కలిసారు. మంగళవారం బెంగుళూరులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు రాజకీయాల అంశాలపై చర్చించారు.

# పెర్ఫార్మెన్స్ ఎక్కువ.. పేమెంట్ తక్కువ!

## సిఎస్కేటీమ్‌లో చెలరేగిన యువ క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ గత సీజన్‌లో పాయింట్ల పట్టికలో చివరినుంచి రెండోస్థానంలో ఉన్న చెన్నై ఈసారి ఏకంగా ఛాంపియన్‌గా వచ్చి ఆశ్చర్యం కలిగించింది. టోర్నీ ఆసాంతం ఆల్ రౌండ్‌ప్రదర్శన చూపించి ఐదో టైటిల్‌ను ఖాతాలో వేసుకుంది. సిఎస్కే సక్సెస్‌క్రెడిట్‌కు కెప్టెన్‌ధోనీ పాత్రకీలకమే. అంతగా సీనియర్లుకాని యువకులను ప్రోత్సహించి జాతిరత్నాల్లా వారిని మలిచాడు. ఈసీజన్‌లో చెన్నై ఛాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించిన క్రికెటర్లలో కొంతమందికి తక్కువ పారితోషికాలే ఉన్నాయి.

కానీ తమ పేమెంట్‌కు మించిన ఆటతీరుతో వారంతా ఔరా అనిపించుకున్నారు. ఫైనల్‌మ్యాచ్‌లో చివరి రెండు బంతులకు జడేజా కొట్టిన ఆరు, నాలుగు ఎంత విలువైనవో ఇన్నింగ్స్ ఆరంభంలో ఓపెనర్ దేవాన్‌కాన్వేచేసిన 47 పరుగులుకూడా అంతేకీలకం. 25 బంతుల్లో నాలుగుఫోర్లు రెండుసిక్సులసాయంతో 47 పరుగులుచేసాడు. సీజన్‌లో కాన్వే 16 మ్యాచ్‌ల్లో 48.63 సగటుతో 672 పరుగులుచేసాడు. అయితే ఆతడి పారితోషికం కోటిరూపాయలు. పారితోషికం సీనియారిటీకి తక్కువే అయినా పెర్ఫార్మెన్స్ ఎక్కువేనని తెలుస్తోంది. అలాగే అజింక్యా రహానెను రూ.50 లక్షలకే సొంతంచేసుకున్న సిఎస్కేకు చివరిమ్యాచ్‌లో చెలరేగిపోయాడు.

దూకుడుచూపించాడు. ముంబయిపై 61, రాజస్థాన్‌పై 31, బెంగళూరుపై 37, కోల్‌కత్తాపై 71 పరుగులు మేటి ఇన్నింగ్స్ ఆడి సెలక్టర్ల దృష్టిలోపడి డబ్ల్యుటిసి ఫైనల్‌కు వచ్చాడు. ఈసీజన్‌లో 14 మ్యాచ్‌ల ఆడిన రహానె 326 పరుగులుచేసాడు. అలాగే శ్రీలంక యువపేసర్ మతిసా పతిరణకూడా చెలరేగిపోయాడు. ఆతడిని జూనియర్ మలింగా అంటారు. 20 లక్షలకే సొంతంచేసుకన్న సీఎస్కే పేమెంట్‌కు మించి ఆటను చూపించాడు. 19 వికెట్లుతీసాడు.

అలాగే తుషార్‌దేశ్‌పాండేను 20 లక్షలకే కొనుగోలుచేసింది. ఈసీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడి 9.92 ఎకానమితో 21 వికెట్లుతీసాడు. పవర్‌ప్లేలో వికెట్లు తీయడం దేశ్‌పాండే ప్రత్యేకత. ఆతడికి చెల్లించిన మొత్తంకంటే ఆటతీరు అదిరిపోయింది. ఇక రవీంద్రజడేజా తర్వాత ప్రధాన స్పిన్నర్ మహీశ్‌తీక్షణ ఒక్కడే. 22 ఏళ్ల స్పిన్నర్‌కు గత ఏడాదికూడా సిఎస్కేతో పరిచయం ఉంది. ఈసీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో ఎనిమిది ఎకానమీతో 11 వికెట్లుతీసాడు. గుజరాత్‌తో క్వాలిఫయర్‌వన్‌లో హార్దిక్ పాండ్య, విజయ్‌శంకర్‌లను పెవిలియన్‌కు పంపించాడు. చెన్నై సూపర్‌కింగ్స్ ఆతడికి రూ.70 లక్షలుచెల్లించింది.

# జైషాపై చెన్నై ఫ్యాన్స్ ఆగ్రహం

**అహ్మదాబాద్:** బిసిసిఐ సెక్రటరీ జైషాపై సిఎస్కే ఫ్యాన్స్‌తోపాటు దక్షిణభారత నెటిజన్లు సైతం ఆగ్రహంతో ఉన్నారు. సోషల్‌మీడియాలో జైషాను ఏకిపారేస్తున్నారు. ఐపిఎల్ 2023 సీజన్‌ఫైనల్ సందర్భంగా జైషాచేసిన సంజ్ఞలు వారి అగ్రహానికి కారణం అయ్యాయి. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. ఈమ్యాచ్‌లో జైషా తన సొంత రాష్ట్ర ఫ్రాంచైజీ అయిన గుజరాత్‌టైటాన్స్‌కు మద్దతు తెలిసారు. గుజరాతీగా ఆరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌తో ఉన్న అనుబంధం నేపథ్యంలో జైషా మద్దతు ఇవ్వడంలో తప్పులేదు. కానీ బిసిసిఐ కార్యదర్శిగా ఆసియా క్రికెట్‌కౌన్సిల్ అధ్యక్షుడుగా కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా తనయుడిగా చాలాబాధ్యతాయుతంగా ఉండాలి. ఒకదశలో గుజరాత్ టైటాన్స్ విజయం ఖాయమని అంతా అనుకున్నారు. చెన్నై అభిమానులు ఓటమి తప్పదనే బాధను దిగమింగుకోలేక కన్నీటిపర్యంతం అయ్యారు. టైటాన్స్ యువ ఆటగాళ్లు శుభ్‌మన్‌గిల్ విజయం తమదేనన్నట్లు వేడుకలుచేసాడు. డగౌట్‌లో ఉన్న జౌషా తన చేతితో అసభ్యకరమైన సంజ్ఞచేసారు. అంటే మంచిగా అయిందని తన చేతిని ఊపుతూ సంతోషం వ్యక్తంచేసారు. అయితే జైషా ఉపయోగించిన ఆసంజ్ఞ బూతు సంజ్ఞకు ఎక్కువ వినియోగిస్తారు. దీనిపై నెటిజన్లు మండిపడుతున్నారు. దక్షిణాది జట్లన్నా, ప్రజలన్నా జైషాకు ఎంత వివక్ష ఈ విడియో అర్థంచేస్తోందని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేసారు.



# ఐపిఎల్ విక్టరీతో ధోనీ భావోద్వేగం

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ చాంపియన్‌గా అవతరించేందుకు రవీంద్రజడేజా కీలక ఇన్నింగ్స్ దోహదంచేసింది. చివరి బంతికి బౌదరీ బాది డక్‌వర్త్‌లూయిస్‌ప్రకారం ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. రవీంద్రజడేజా తన అసాధారణ బ్యాటింగ్‌తో చెన్నై తన చరిత్రాత్మక విజయం సాధించింది. 16 ఏళ్ల లీగ్ చరిత్రలో ఐదో టైటిల్‌ను సొంతంచేసుకున్న చెన్నై ముంబయి ఇండియన్స్ తోపాటే నిలతిచింది. ఎప్పుడూ మిస్టర్‌కూల్‌గా కనిపించే కెప్టెన్ మహేంద్రసింగ్ దోనీ ఈసారి భావోద్వేగానికి లోనయ్యాడు. ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకోలేకపోయాడు. మ్యాచ్‌ను గెలిపించిన రవీంద్రజడేజాను ఎత్తుకుని మరీ మనసారా ఏడ్చేసాడు. అభిమానులు తనపై చూపించిన ప్రేమకే భావోద్వేగానికి లోనయ్యానని మ్యాచ్ తర్వాత ధోనీ చెప్పాడు. నా కెరీర్‌కు చివరిదశకావడంతో కాస్త భావోద్వేగానికి లోనయ్యా. ఇక్కడే తొలిమ్యాచ్‌కోసం బరిలోకి దిగినపుడు అభిమానులు నాపేరును పలుకుతుంటే ఎమోషనల్ అయ్యా. డగౌట్‌లో ఉన్న నాకళ్లల్లో నీళ్లు తిరిగాయి. అప్పుడే ఈ సీజన్‌ను ఆస్వాదిస్తూ ఆడాలనిభావించే అలాగే చెన్నై జట్టుకూడా ఇదేపరిస్థితి. నాగేమ్‌చూసేందుకు వచ్చిన అభిమానులకు రుణపడి ఉంటా. నావ్యక్తిత్వం ఎప్పటికీ మాచర్చుకోను. ప్రతి ట్రోఫీ ప్రత్యేకమే. ప్రతిమ్యాచ్‌లోనూ ఉత్కంఠ ఉండటమే ఐపిఎల్ స్పెషల్ అందుకోసం ఎప్పుడూ సిద్ధంగా ఉండాలనిధోనీ చెప్పుకొచ్చాడు.

# గుజరాత్ కోచ్ అత్యుత్సాహం వల్లే ఓటమి

## ఫైర్ అవుతున్న జీటీ ఫ్యాన్స్




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ టైటిల్ డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ చేజేతులా వదులుకుంది. చెన్నై సూపర్‌కింగ్స్‌తో చివరిబంతివరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. మ్యాచ్ ఆసాంతం పూర్తి ఆధిపత్యం చెలాయించిన గుజరాత్ టైటాన్స్ చివరి రెండుబంతుల్లో తడబడి రన్నరప్‌గా నిలిచింది. గుజరాత్ టైటాన్స్ హెడ్‌కోచ్ ఆశిష్‌నెహ్రా అత్యుత్సాహమే ఆజట్టు కొంపముంచింది. తనదైన కోచింగ్‌తోజట్టుకు విజయాలు అందించి అరంగేట్రసీజన్‌లోనే ఛాంపియన్‌గా నిలబెట్టిన నెహ్రా ఈసీజన్‌లోనూ అదేజోరు చూపించాడు. ఫుట్‌బాల్‌కోచ్‌మాదిరి బౌండరీ లైన్‌వద్ద నిలబడి పదేపదే ఆటగాళ్లతో మాట్లాడుతూ కీలకసూచనలు ఇస్తూ జట్టు విజయాల్లో కీలకపాత్రపోషించాడు. తన కోచింగ్‌ను వీరేంద్రసెహ్వాగ్ వంటి మాజీ క్రికెటర్లువిమర్శించినా పట్టించుకోలేదు. టేటుబల్‌టాపర్గఆ గుజరాత్ నిలవాలన్న లక్ష్యంతోపనిచేసాడు. సిఎస్కేతోజరిగిన ఫైనల్‌లోనూ నెహ్రా తన మార్కుకోచింగ్‌ను చూపించాడు. శుభమన్‌గిల్‌ఔట్ అయినా సాయిసుదర్శన్‌తో చెన్నై బౌలర్లకు చెక్‌పెట్టాడు. ఆతని బ్యాటింగ్‌లో భారీ లక్ష్యం అందుకున్నా వర్షం వారిప్రణాళికలు తల్లకిందులుచేసింది. అయితే చిట్టచివరి బంతుల్లోనే కోచ్‌గా ఆశిష్‌నెహ్రా ఘోర తప్పిదంచేసాడు. మంచి మూవ్‌మెంట్‌లో బౌలింగ్‌చేస్తున్న మోహిత్‌శర్మకు అనవసర సలహాలిచ్చాడు. వాటర్‌బాయ్‌తో ఆతనికి ప్రత్యేకసందేశం పంపించాడు. బౌలింగ్‌ప్రణాళికలో మార్పులుచేయాలనిసూచించినట్లు తేలింది.

చివరి రెండు బంతులువేసేందుకు టైమ్ తీసుకోవడంతో జడేజా ఊపిరి తీసుకున్నాడు. ఒత్తిడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా భారీ షాట్లుఆడాడు. నాలుగు బంతులను కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసిన మోహిత్‌శర్మ నెహ్రా అనవసర ఉత్సాహంతోపాటు పాండ్యా చిట్‌చాట్‌తో ఒత్తిడికి గురయ్యాడు. యార్కర్‌వేసే ప్రయత్నంలో ఐదో బంతిస్లాట్‌లోపడగా జడేజా లాంగాన్‌దిశగాసిక్స్ బాదాడు. చివరి బంతిని లైన్‌మిస్ అయి లెగ్‌స్టంప్‌దిశగా ఫుల్‌టాస్ వేస్తే జడేజా షార్ట్‌ఫైన్‌లెగ్‌దిశగా బౌండరీ రాబట్టి విజయాన్ని తీసుకొచ్చాడు.

# జడేజాకు భార్య పాదాభివందనం

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023ఫైనల్‌మ్యాచ్ అభిమానులకు అసలైన క్రికెట్‌మజా అందించింది. చివరి రెండు బంతుల్లో పదిపరుగులుచేయాల్సి ఉండగా జడేజా ఒక సిక్స్, ఒక ఫోర్ బాదిసిఎస్కేను ఐదోసారి చాంపియన్‌గా నిలిపాడు. ఈ ఫైనల్‌మ్యాచ్‌కోసం జట్టు ఆటగాళ్ల కుటుంబసభ్యులుకూడా స్టేడియానికివచ్చారు. వీరిలో జడేజా భార్య జామ్‌నగర్ నార్త్ ఎమ్మెల్యే రివాబా జడేజాకూడా ఉంది. చివరి బంతికి ఫోర్‌బాది జట్టును గెలిపించగానే అభిమానులతో పాటు ఆటగాళ్ల కుటుంబసభ్యులుకూడా ఆనందంలో మునిగితేలిపోయారు. ఈ క్రమంలో స్టాండ్స్‌నుంచి మ్యాచ్‌ను వీక్షిస్తున్న రివాబా భావోద్వేగానికి లోనయింది. క్రీడామైదానంలోకి వెళ్లి జడేజాపాదాలకు నమస్కరించింది. తర్వాత జడేజాను కౌగలించుకుంది. తర్వాత ట్రోఫీతో కెప్టెన్‌దోనీతో కలిసి వీరు ఫోటోలు దిగారు.

# ఆటకు అంబటి అల్విదా!

## ఐపిఎల్ టోర్నీ విక్టరీతో మహదానందం



**చెన్నై:** తెలుగు క్రికెటర్ అంబటి రాయుడు ఆటకు పూర్తిగా గుడ్‌బై చెప్పాడు. అంతకుముందే అంతర్జాతీయ క్రికెట్‌నుంచి వైదొలిగిన రాయుడు ఐపిఎల్‌ఫైనల్‌ముగిసాక లీగ్‌క్రికెట్‌కు కూడా రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన ఆనందంలో సగర్వంగా ఆటనుంచి తప్పుకున్నాడు. చెన్నై ఆటగాడిగా రాయుడి ఖాతాలో ఆరుటైటిళ్లు చేరాయి. ఐపిఎల్ చరిత్రలో ఇప్పటివరకూ రోహిత్‌శర్మ మాత్రమే ఆరుఐపిఎల్ టైటిళ్లు గెలుపొందగా తాజాగా రాయుడు కూడా రోహిత్‌కు జతకలిసాడు. 2010లో ఐపిఎల్‌లోకివచ్చిన రాయుడు రెండు దిగ్గజ ఫ్రాంచైజీలు ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తరపున ఆడాడు. అంబటి రాయుడు ఎనిమిదిసార్లు ఐపిఎల్ ఫైనల్‌చేరగా ఆరుసార్లు టైటిల్ గెలిచాడు. కేవలం రెండుసార్లుమాత్రమే ఆతడిజట్టుఫైనల్‌లో ఓడింది. ధోనీ అత్యధికంగా 28 సార్లు ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కి చేరితే రాయుడు 23సార్లు ప్లేఆఫ్స్ ఆడాడు. అంబటిరాయుడు ముంబయి ఇండియన్స్, చెన్నై జట్లతరపున ఐపిఎల్ టైటిల్లు గెలిచారు. 2013, 2015,2017ల్లో ముంబయి తరరపున ఆడినరాయుడు టైటిల్ గెలిచాడు. 2013లో చెన్నైతో జరిగిన ఫైనల్‌లో రాయుడు కీలక ఇన్నింగ్స్‌లో 37 పరుగులుచేసాడు. 2015లో అదేజట్టుపై 36 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 2018లో చెన్నై జట్టుతరపున ఆడిన రాయుడు బ్యాటింగ్‌తో చెలరేగాడు. 43 సగటున 149.75 స్ట్రైకరేట్‌తో 602 పరుగులుచేసాడు. ఆసీజన్‌లో సన్‌రైజర్స్ ఆతడు సెంచరీనమోదు చేసాడు. రాయుడు సిఎస్కేకు ఆడిన ఈ ఆరేళ్లలో 2018, 2921, 2023ల్లో జట్టు ఫైనల్ గెలిచింది.

# భారత్ ఆర్థికవృద్ధి భేష్: ఆర్‌బిఐ

**ముంబై, మే 30:** మునుపటి ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన పనితీరును ప్రదర్శించిందని ఆర్‌బిఐ విడుదల చేసిన వార్షిక నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా అవతరించిందని పేర్కొంది. ద్వితీయార్థంలో గ్రామీణ డిమాండ్ తగ్గడం, వినియోగం బలహీనపడడం కనిపించాయని నివేదించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒత్తిళ్ల కారణంగా వృద్ధి మందగించడం, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మార్కెట్లలో అస్థిరతలను పెంచాయి. వీటి మధ్య భారత ఆర్థిక వ్యవస్థ ప్రతికూల నష్టాలను ఎదుర్కొంటుందని ఆర్‌బిఐ తెలిపింది. ఈ అనిశ్చితి వాతావరణంలో భారతదేశంలో ప్రైవేట్ పెట్టు బడులు తగ్గుముఖం పట్టాయని ఆర్‌బిఐ హైలైట్ చేసింది. అలాగే ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల వినియోగదారుల నుంచి డిమాండ్ తగ్గించి వృద్ధి నెమ్మదించేలా చేయవచ్చని హెచ్చరించింది. ప్యాసింజర్ కార్లలో రికవరీతో పోలిస్తే ధర సెన్సిటివ్-ఎంట్రీ-లెవల్ కార్లలో వృద్ధి నెమ్మదిగా ఉండవచ్చని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. దేశంలోని గ్రామీణ డిమాండ్ అణచివేయబడి నందున ద్విచక్రవాహనాల అమ్మకాల్లో తగ్గింది. 2023లో వ్యవసాయ, వ్యవసాయేతర కార్మికుల వేతన వృద్ధి వరుసగా 5.8శాతం, 4.9శాతం తగ్గాయి. కరోనా సమయంలో గ్రామీణ డిమాండ్, పట్టణ ఆర్థిక వ్యవస్థతో పోలిస్తే నెమ్మదిగా ఉన్నప్పటికీ కోలుకుందని రిజర్వ్ బ్యాంకు గుర్తించింది. అయితే ఆర్థిక కార్యకలాపాల్లో పెరుగుదల కనిపించినప్పటికీ, వాస్తవ గ్రామీణ వేతన వృద్ధి నిలిచిపోయిందని పేర్కొంది. అంతర్జాతీయ ప్రతికూలతల మధ్య భారత ఆర్థిక వ్యవస్థ క్రితం యేడాదిలో వాస్తవ జిడిపిలో 7శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆర్‌బిఐ అంచనా వేసింది. గత ఐదేళ్లలో సగటున 12శాతం ప్రపంచవృద్ధికి భారత్ దోహదపడినట్లు ఆర్‌బిఐ పేర్కొంది.



# రెండు మారిషస్ కంపెనీలపై ఐటి నజర్

**ముంబై, మే 30:** అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి హిండెన్‌బర్గ్ నివేదికలో పేర్కొన్న రెండు మారిషస్ కంపెనీలు పదేళ్లకు పైగా భారతీయ పన్ను అధికారుల విచారణలో ఉన్నాయంటూ ఒక నివేదిక వెల్లడించింది. 2017 ప్యారడైజ్ పేపర్స్ దర్యాప్తులో పొందిన రికార్డులు మావి ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ లిమిటెడ్ సెప్టెంబరు 2012లో మారిషస్ రెవెన్యూ అథారిటీ నుంచి నోటీసును అందు కుంది. ఈ నోటీసు సమాచారాన్ని పంచుకోవడానికి, ప్రత్యక్ష పన్ను ఎగవేత ఒప్పందం కింద భారతీయ పన్ను అధికారులకు ఫార్వర్డ్ చేయడానికి ఉద్దేశించబడింది. అలాగే 2005లో అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించిన లోటస్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ జులై 2014లో ఇదే తరహా నోటీసులను అందుకుంది. అయితే అమెరికాకు చెందిన రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ తన నివేదికలో మొత్తంగా మారిషస్‌కు చెందిన ఐదు కంపెనీల గురించి ప్రస్తావించింది. అవన్నీ దాదాపు ఒకటిన్నర దశాబ్దంగా అదానీ గ్రూప్ కంపెనీ ల్లో గణనీయమైన వాటాలను కలిగి ఉన్నాయి. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన



నిపుణుల కమిటీ ప్రకారం మార్కెట్ రెగ్యులేటరీ సెబి అక్టోబరు 2020 నుంచి పరిశీలిస్తున్న 13 విదేశీ సంస్థలలో నాలుగు అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినవి ఉన్నాయి. క్రెస్టా, లోటస్, మావి, ఇతర కంపెనీల కోసం ఫండ్ డాక్యుమెంట్ లను సవరించడం, రికార్డింగ్ చేయడం కోసం ఆపిల్‌బై ఆగస్టు 2010లో మోంటెరోసాపై ఛార్జీ విధించిం దని రికార్డులు చూపిస్తున్నాయి. సెబి నిబంధనలను ఉల్లంఘించినందుకు సెటిల్‌మెంట్ ఫీజు కోసం మావి రూ.10 లక్షల చెల్లింపును మే 2010లో సెబి ఆమోదించింది. అప్పట్లో మావికి అదానీ ట్రాన్స్‌మిషన్‌లో 1.86 శాతం, అదానీ టోటల్ గ్యాస్ కంపెనీలో 2.72శాతం వాటాలున్నాయి. అలాగే అదానీ గ్రూప్ ఎనర్జీలో 2021 వరకు 1.19శాతం వాటాలను కలిగి ఉంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు లోనయ్యాయి. ఎట్టకేలకు చివరి గంటన్నరలో కొనుగోళ్ల మద్దతులో లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి సూచీలు. చివరికి సెన్సెక్స్ 122.75 పాయింట్లు లాభపడి 62,969.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.20 పాయింట్లు పెరిగి 18,633.85 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా స్టీల, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్, టిసిఎస్ వంటి షేర్లు నష్టపోయాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో వీగార్డ్ ఇండస్ట్రీస్ నికర లాభంలో 48.9శాతం తగ్గింది. ఆదాయం మాత్రం 2.7శాతం వృద్ధి చెందింది. దీంతో కంపెనీ షేరు విలువ 0.64 శాతం క్షీణించి రూ.248.25 వద్ద నిలిచింది.



# క్షీణించిన పసిడి ధరలు

**ముంబై, మే 30:** రెండు నెలల క్రితం బంగారం ధరలతో పోలిస్తే ప్రస్తుతం బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఓ దశలో బంగారం ధరలు రూ.62వేలకు చేరుకోగా, ప్రస్తుతం రూ.61వేల దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా తగ్గాయి. తాజాగా ఔన్స్ బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో 1941 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దేశీయంగా బంగారం ధర విషయానికి వస్తే మంగళవారం 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.100, 24 క్యారెట్లకు రూ.110 చొప్పునతగ్గాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,450, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,490గా నమోదైంది. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,600, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,630గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,450 కాగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,490గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,500, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.60,530గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాములు 22 క్యారెట్లు రూ.55,450, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.60,490గా నమోదయ్యాయి.



# చైనాలో రికార్డ్ స్థాయికి యువత నిరుద్యోగం

**చైనా, మే 30:** చైనాలో నిరుద్యోగిత రేటు భారీగా పెరిగింది. ఏప్రిల్ నెలలో దేశంలో 16-24 యేళ్ల మధ్య వయస్సు వారి నిరుద్యోగిత రేటు రికార్డుస్థాయిలో 20.4శాతానికి చేరుకుందని చైనా అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నట్లు తెలిపింది. మరో 11.6 మిలియన్ల మంది విద్యార్థులు కాలేజీ, వృత్తి విద్యా పాఠశాలల నుంచి గ్రాడ్యుయేట్ కానున్నారు. అంటే వీరు జాబ్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారు. వీరు జాబ్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి ఒక నెల ముందు గణాంకాలు విడుదలయ్యాయి. చైనా ప్రభుత్వం జీరో-కొవిడ్ విధానంతో లాక్‌డౌన్ విధించింది. దీంతో ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు నార్త్‌వెస్ట్రన్ విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్ ప్రొఫెసర్ నాన్సీ కియాన్ తెలిపారు. ఈ నివేదికల ప్రకారం చైనా ఆర్థిక పునరుద్ధరణలో ఇతరుల కంటే వెనుకబడి ఉంది. అమెరికాలో 2020లో మహమ్మారి సమయంలో నిరుద్యోగిత రేటు గరిష్టంగా 14.85 శాతానికి చేరుకుంది. 2021లో 9.57శాతానికి తగ్గినట్లు నివేదిక వెల్లడించింది. చైనాలో కరోనా పరిస్థితులు తగ్గాయి. కానీ యువత ఉపాధి రేటును తగ్గించడానికి ప్రాథమిక పరిస్థితులు మాత్రం మెరుగుపడడం లేదు.

# వాణిజ్యం

# నోట్ల రద్దుపై ఆర్‌బిఐ ద్వంద్వ వైఖరి: చిదంబరం

**న్యూఢిల్లీ, మే 30:** రూ.2వేల నోట్ల ఉపసంహరణపై ఆర్‌బిఐ చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థికశాఖ మంత్రి పి.చిదంబరం విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత రూ.2వేల నోట్లను తీసుకురావడం వెర్రి ఆలోచనగా ఎద్దేవా చేసిన ఆయన, ఇప్పుడు దాన్ని ఉపసంహరణకు మూర్ఖపు కారణాలను ఆర్‌బిఐ చెబుతోందన్నారు. రూ.2వేల నోట్ల ఉపసంహరణపై ఆర్‌బిఐ ఇచ్చిన వివరణతో పూర్తిగా విభేదిస్తున్నట్లు ముంబైలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడేందుకు ముంబైలో ఈ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టేందుకు, ఉపసంహరించుకోవడానికి ఆర్‌బిఐ చెప్పిన రెండు కారణాలు సంతృప్తి కలిగించడం లేదన్నారు. తక్షణ అవసరాల కోసమంటూ రూ.2వేల నోట్లను ఆర్‌బిఐ ప్రవేశపెట్టిందని, అయితే 15-20 రోజుల్లోనే ఈ నోటును వినియోగించేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదన్నారు. దుకాణదారులు ఈ నోట్లను తీసుకునేందుకు నిరాకరించారని అన్నారు. బ్యాంకులో క్యాషియర్లు రూ.2వేల నోట్లు ఇస్తే, చాలా మంది కస్టమర్లు వాటిని తీసుకునేందుకు నిరాకరించి, రూ.100 నోట్లు ఇవ్వాలని కోరారని గుర్తు చేశారు. చాలా చోట్ల రూ.2వేల నోట్లు చెల్లుబాటు కాని పరిస్థితి నెలకొందని చిదంబరం అన్నారు. ఆర్‌బిఐ ముద్రించిన రూ.2వేల నోట్లలో 50శాతం మేరకు ప్రజా వినియోగానికి రాలేదని, అవి బ్యాంకుల వద్దే ఉండిపోయాయని చిదంబరం అన్నారు. రూ.2వేల నోట్ల జీవన ప్రయాణం నాలుగైదు యేళ్లే ఉంటుందని ఆర్‌బిఐ చెబు తోందని, అయితే రూ.2వేల నోట్లు పెద్దగా



చేతులు మారిన దాఖలాలు లేవన్నారు. అయితే 100 రూపాయలు, రూ.50 నోట్లు నిత్యం వందలాది మంది చేతులు మారుతున్నాయని, మరి వాటిని ఎందుకు ఉపసంహరించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని, మూర్ఖపు నిర్ణయమని ఎద్దేవా చేశారు. తన నిర్ణయానికి ఆర్‌బిఐ వెర్రి కారణాలు చెబుతోందని విమర్శించారు.

# హెచ్‌యుఎల్ సిఇఒకు రూ.22 కోట్లు పరిహారం

**ముంబై, మే 30:** త్వరగా అమ్ముడయ్యే వినియోగ వస్తువుల (ఎఫ్‌ఎంసిజి) వ్యాపార దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సిఇఒ, ఎండి భారీ పరిహారాన్ని అందుకున్నారు. వచ్చే నెలలో దిగిపోతున్న సంజీవ్ మెహతా 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.22 కోట్లకుపైగా పరిహారాన్ని అందుకున్నారు. ఇందులో రూ.6.3 కోట్ల బోనస్ కూడా ఉంది. బోనస్ దాదాపు 50శాతం పెరగడంతో సరాసరిగా మొత్తం పరిహారం గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే భారీగా పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 5శాతం అంతర్గత వ్యాల్యూమ్ వృద్ధిని సాధించిన హెచ్‌యుఎల్ 16శాతం వృద్ధితో రూ.58,154 కోట్ల టర్నోవర్ సాధించింది. దాదాపు దశాబ్దం పాటు కొనసాగిన సంజీవ్ మెహతా పదవీ కాలం జూన్ నెలలో ముగియనుంది. ఇన్‌పుట్ కాస్ట్ ద్రవ్యోల్బణం కారణంగా తలెత్తిన కఠినమైన పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని కంపెనీ పోర్ట్‌ఫోలియో అత్యధిక మార్కెట్ వాటా పొందేలా చేసిన ఘనత సంజీవ్ మెహతాకు దక్కుతుంది. జూన్ 27న పదవి నుంచి దిగిపోతున్న సంజీవ్ మెహతా కొత్త సిఇఒ రోహిత్ జావాకు బాధ్యతలు అప్పగించనున్నారు. సింగపూర్ పౌరుడైన రోహిత్ జావా కూడా రూ.21 కోట్లకుపైగా రెమ్యునరేషన్ అందుకుంటారు. ఇందులో రూ.7 కోట్ల టార్గెట్ బోనస్ కూడా ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14